



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 304 | శుక్రవారం 31 -10 -2025 | పేజీలు : 12 | వెల-3




## ప్రతి రైతునూ ఆదుకుంటాం

ముందస్తు సన్నద్ధతతో 'మొంథా' నష్టాన్ని తగ్గించాం: డిప్యూటీ సీఎం

అవనిగడ్డ నియోజకవర్గంలో నష్టం పరిశీలన

ముందుచూపుతో చంద్రబాబు జాగ్రత్త చర్యలు

ఆర్‌టీజీఎస్ నుంచి 24 గంటలూ పర్యవేక్షించాం

గ్రామస్థాయి వరకూ యంత్రాంగం అప్రమత్తం

పునరావాస కేంద్రాలకు 1.16 లక్షల మంది

కౌలు రైతులకు ప్రత్యేక సాయంపై ముఖ్యమంత్రి

దృష్టికి తీసుకెళ్లాం: పవన్ కల్యాణ్

51 లక్షల టన్నుల ధాన్యం కొంటాం

క్వింటాకు 2,369 మద్దతు ధర ఇస్తాం: మనోహర్

వివరాలు 2లో



2లో

## రియల్ టైమ్ మానిటరింగ్, రియల్ టైమ్ సొల్యూషన్:

వివిధ మార్గాల నుంచి వచ్చిన

డేటాతో సమగ్ర విశ్లేషణ

ప్రాణ, ఆస్తి నష్టాన్ని వీలైనంత మేర

తగ్గించిన టెక్నాలజీ

602 డ్రోన్లు, 14,770 సీసీటీవీలతో

తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పర్యవేక్షణ

1.1 కోట్ల మెసేజీలతో ప్రభావిత

ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేసిన

ఆర్టీజీఎస్ కేంద్రం

ముఖ్యమంత్రి దిశా నిర్దేశంతో

టెక్నోక్రాట్లుగా మారి తుఫాన్ సహాయక

చర్యలను పర్యవేక్షించిన ఐఏఎస్‌లు

సాంకేతికతతో మొంథా తుఫాన్

పర్యవేక్షణ చేసిన విధానాన్ని వివరించిన

ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్

## జగన్ పరువు తీసేసిన సొంత మీడియా



సీఎంగా లేకపోయినా తుఫాన్‌లో

ఆదుకున్న ఏకైక మగాడట 2లో

రోత మీడియాలో వింత కామెంట్..

విపత్తుల్లో ఏనాడూ గడపదాటని జగన్

జగన్ గ్రాఫ్‌ను అమాంతం ఆకాశానికి ఎత్తేయాలన్న తొందరలో సొంత మీడియా చేస్తున్న వ్యాఖ్యానాలు ఆయన పరువును పాతరేసేలా ఉన్నాయి. 'సీఎంగా లేకపోయినా తుఫాన్ నుంచి ప్రజలను కాపాడిన ఏకైక మగాడు' అంటూ గురువారం మధ్యాహ్నం 12 గంటలకు జగన్ చానల్‌లో ఒక వాక్యం కనిపించింది. దీనిపై కూటమి పక్షాల నేతలు



## టెక్‌తో చెక్



మొంథాను ఎదుర్కొన్న

సాంకేతిక పంథా

రియల్‌టైమ్‌లో సేకరించిన

సమాచారంతో ముప్పుపై

సమగ్ర విశ్లేషణ

దీంతో తీరం వెంబడి

ప్రాంతాల్లో బాగా తగ్గిన

ప్రాణ, ఆస్తి నష్టం 2లో

## ఘనంగా నారా రోహిత్ వివాహం....
## హాజరైన చంద్రబాబు, లోకేశ్...

నారా వారింట పెళ్లి సందడి

ఒక ఇంటివారైన నటుడు నారా

రోహిత్, శిరీష

హైదరాబాద్‌లో ఘనంగా జరిగిన

వివాహ వేడుక 2లో

దివంగత సోదరుడిని

గుర్తుచేసుకున్న సీఎం చంద్రబాబు

కుటుంబంతో కలిసి హాజరైన

మంత్రి నారా లోకేశ్



డ్రైనేజీ పాలైన ఓ మహిళా

రైతు 150 క్వింటాళ్ల వడ్లు

లోపలికి దిగి గంపతో వడ్లు

ఎత్తిపోసిన రైతు తారవ్వ 2లో

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్

మార్కెట్ యార్డులో ఘటన

తనను ఆదుకోవాలని కలెక్టర్

కాళ్లమీద పడి విజ్ఞప్తి

రాష్ట్రవ్యాప్తంగా రైతులది

తారవ్వలాంటి పరిస్థితే

# కన్నీటి ధారలు

ఎక్కడెక్కడ ఎన్నెన్ని అప్పులు చేసిందో.. ఎంత పెట్టుబడి పెట్టిందో పాపం.. ఆ మహిళా రైతు ఆరుగాలం పడిన కష్టమంతా వరదపాలైంది. కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యమంతా వర్షపు నీటి వరదలో కొట్టుకుపోయి డ్రైనేజీ పాలైంది. దిక్కుతోచని స్థితిలో తానే ఆ మోరీలోకి దిగి బిగ్గరగా రోదిస్తూ నీళ్లలో ముంచి గంపలతో ధాన్యాన్ని పైకెత్తి పోసింది! అర క్వింటానా.. క్వింటానా? కొట్టుకుపోయింది దాదాపు 150 క్వింటాళ్ల ధాన్యం! తాను ఆ మోరీలోంచి ఎంత ధాన్యమని ఎత్తిపోయగలదు? అయినా.. ఆగని తన కన్నీటి ధార తరహాలోనే మోరీ నీళ్లలోకి గంప ముంచడం.. వడ్లను ఆమె ఎత్తిపోయడం ఆగడం లేదు!! సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని వ్యవసాయ మార్కెట్‌లో కేడిన తారవ్వ అనే రైతును ఇలా చూసిన వారి గుండెలు ద్రవించాయి. రెక్కలు ముక్కలు చేసుకొని పండించిన వడ్లన్నీ

## పంట నష్టం.. రైతుకు కష్టం



3 లక్షలకుపైగా ఎకరాల్లో

దెబ్బతిన్న పంటలు

ఇందులో 70 శాతం వరే..

నీటమునిగిన చేలు

మొక్కజొన్న, పత్తి, ఉద్యాన

పంటలకూ దెబ్బ

ఉమ్మడి తూర్పు, కృష్ణా

జిల్లాల్లో భారీ నష్టం

ప్రభావిత జిల్లాల్లో

అధికారుల పరిశీలన

కొన్ని ప్రాంతాల్లో

గురువారమూ కుండపోత

## ఇది బాబు సృష్టించిన విపత్తు

గత 16 నెలల్లో రాష్ట్రానికి

16 తుఫాన్లు

ఒక్క రైతుకూ నష్టపరిహారం ఇవ్వలేదు

పార్టీ నేతలతో వీడియో కాన్ఫరెన్స్‌లో

జగన్ వింత వ్యాఖ్యలు 2లో



## మంత్రిగా అజారుద్దీన్..ప్రమాణం నేడే

మధ్యాహ్నం 12.15

గంటలకు ప్రమాణం

చేయించనున్న గవర్నర్

వివిధ కేసుల్లో

నిందితుడైన అజర్‌కు

మంత్రి పదవా?

కోడ్ అమల్లో ఉండగా

ఇవ్వడం చట్ట విరుద్ధం:

కిషన్‌రెడ్డి

సీఈవోకు బీజేపీ నేతల

ఫిర్యాదు 2లో



తెలంగాణ రాష్ట్ర మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైంది. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాలులో శుక్రవారం మధ్యాహ్నం 12.15 గంటలకు గవర్నర్ జిష్ణు?దేవ్ వర్మ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ముఖ్య నాయకులు పాల్గొననున్నారు. అజారుద్దీన్‌ను మంత్రి వర్గంలోకి తీసుకోవాలని నిర్ణయించిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఈ మేరకు గవర్నర్ జిష్ణు?దేవ్ వర్మకు సమాచారం అందజేశారు.

## యాదాద్రిలో లంచం బాగోతం..
## ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఈఈ

యాదగిరిగుట్ట ఆలయ ఈఈ

వెంకట రామారావు అరెస్ట్

రూ.1.90 లక్షలు లంచం

తీసుకుంటూ ఏసీబీకి పట్టివేత 2లో

ఫుడ్ మెషీన్ల బిల్లుల కోసం

కాంట్రాక్టర్ నుంచి డిమాండ్

తెలంగాణ దేవాదాయ శాఖ ఇన్‌చార్జ్

ఎస్ఈగా కూడా బాధ్యతలు

లంచం అడిగితే 1064కు కాల్

చేయాలని ఏసీబీ సూచన



## ఆఫ్ఘాన్ పాకిస్థాన్ మధ్య ఘర్షణ..

ఆఫ్ఘాన్ సార్వభౌమత్వం, ప్రాదేశిక

సమగ్రత, స్వాతంత్ర్యానికి భారత్

కట్టుబడి ఉందన్న భారత్

సీమాంతర ఉగ్రవాదం

కొనసాగింపును పాకిస్థాన్

హక్కుగా భావిస్తున్నట్లు

కనిపిస్తోందని విమర్శ



# ప్రతి రైతునూ ఆదుకుంటాం

మొంథా తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన ప్రతి రైతునూ రాష్ట్రప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆదుకుంటుందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ముందస్తు సన్నద్ధతతో నష్టాల తీవ్రతను గణనీయంగా తగ్గించామని తెలిపారు. క ృషా? జిల్లా అవనిగడ్డ నియోజకవర్గంలోని కోడూరు, అవనిగడ్డ, చల్లపల్లి మండలాల్లో జరిగిన పంట నష్టాన్ని.. జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, కలెక్టర్ డీకే బాలాజీతో కలిసి గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా తుఫాన్ కారణంగా 1.38 లక్షల హెక్టార్లలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, ఇందులో ఒక్క క ృషా? జిల్లాలోనే 46 వేల హెక్టార్లలో పంట నష్టం జరిగిందని, దాదాపు 56 వేల మంది రైతులు నష్టపోయారని డిప్యూటీ సీఎం చెప్పారు. 'సముద్రానికి అతి చేరువలో ఉండే దివి ప్రాంతంలో వరి పైరు పాలు పోసుకునే దశ, ఈనిన దశల్లో ఉంది. పలు చోట్ల వరి పైరు నేలకొరడంతో రైతులు గణనీయంగా నష్టపోయారు. సుదీర్ఘ పాలనానుభవం ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపుతో తీసుకున్న ముందు జాగ్రత్త చర్యల కారణంగా నష్ట తీవ్రతను గణనీయంగా తగ్గించగలిగాం. ఆర్‌టీజీఎస్ ద్వారా 24 గంటలూ పర్యవేక్షిస్తూ అధికార యంత్రాంగాన్ని గ్రామస్థాయి వరకు అప్రమత్తం చేశాం. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా 1.16 లక్షల మందిని పునరావాస కేంద్రాలకు తరలించాం. అక్కడ ఆశ్రయం పొందిన ప్రతి ఒక్కరికీ.. ఇళ్లకు వెళ్లడానికి ముందే ఒక్కొక్కరికీ రూ.1,000 చొప్పున, కుటుంబానికైతే గరిష'ంగా రూ.3 వేలు, 25 కిలోల బియ్యం, ఉపాధి కోల్పోయిన మత్స్యకారులు, చేనేత కార్మికులకు 50 కిలోల బియ్యం, కందిపప్పు, లీటర్ వంట నూనె, కిలో వంతున బంగాళదుంపలు, పంచదార, ఉల్లిపాయలు అందిస్తున్నాం. విపత్తు కారణంగా నష్టపోయిన కౌలు రైతులను ప్రత్యేకంగా ఆదుకునే అంశాన్ని సీఎం ద ృష్టికి తీసుకెళ్లాం' అని తెలిపారు. తుఫాన్ అనంతరం ప్రభావిత గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా సూపర్ శానిటేషన్, సూపర్ క్లోరినేషన్ పద్ధతుల ద్వారా ఉపశమన చర్యలను ప్రారంభించామని చెప్పారు. గ్రామాల్లోని పల్లపు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడంతోపాటు ఆ ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలను చేపడతామని, జిల్లాల వారీగా సిబ్బందిని బ ృందాలుగా విభజించి పారిశుధ్యాన్ని మెరుగుపరిచే చర్యలు మొదలుపెట్టామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1,583 గ్రామాలు తుఫానుకు తీవ్రంగా ప్రభావితం కాగా.. ఆయా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ కోసం 21,055మంది సిబ్బందిని రంగంలోకిదించామని.. ఎక్కడైనా తాగునీటిసరఫరావ్యవస్థకు ఇబ్బంది ఎ దురైతే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**తీర ప్రాంత రక్షణకు చర్యలు** ప్రక ృతి వైపరీత్యాల కారణంగా తీర ప్రాంత గ్రామాల్లో నష్టం వాటిల్లకుండా చర్యలు చేపడతామని పవన్ కల్యాణ్ 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు. సముద్రపు కరకట్టలు, క ృషా? కరకట్టలు అధ్వాన స్థితికి చేరిన విషయాన్ని ఆయన ద ృష్టికి తీసుకురాగా.. కలెక్టర్‌ను వివరణ కోరారు. అనంతరం సమస్యను ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకెళ్లి తీర ప్రాంతాల పరిరక్షణకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కోడూరు మండలంలో అవుట్ స్లూయిస్ దురవస్థ కారణంగా పంట పొలాల్లోకి సముద్రపు నీరు వచ్చి చేరుతోందని, కొత్త స్లూయిస్ నిర్మాణానికి నాబార్డు సాయం తీసుకుంటామని తెలిపారు. సముద్రపు కోతకు గురై దెబ్బతిన్న ఎదురుమొండి-గొల్లమంద రహదారి నిర్మాణానికి రూ.13.08 కోట్లు కేటాయించామని, టెండర్ల ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని చెప్పారు. కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జిల్లా ప్రత్యేకాధికారి ఆమ్రపాలి, ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, టీడీపీ నేత కనపర్తి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# రియల్ టైమ్ మానిటరింగ్, రియల్ టైమ్ సొల్యూషన్:

ప్రక ృతి విపత్తులను ఎదుర్కోవడంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అపార అనుభవం ఉంది. తుఫాను హెచ్చరికలు జారీ అయినప్పటి నుంచి తుఫాను కదలికలను గమనించడం, ఆ మేరకు ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం, ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడటం వంటి అంశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తుంటారు. అయితే, మొంథా తుఫాను విషయంలో ఆయన కొంత విభిన్నంగా వ్యవహరించారు. రాత్రింబవళ్లు పర్యవేక్షిస్తూనే సాంకేతికతను పూర్తి స్థాయిలో వినియోగించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి రియల్ టైమ్ డేటాను అప్డేట్ చేసుకుంటూ, వచ్చిన సమాచారాన్ని విశ్లేషించుకుంటూ, రియల్ టైంలోనే సమస్యలను పరిష్కరించేలా పని చేశారు. డేటా ఆధారిత విపత్తు నిర్వహణ నమూనాను ఆవిష్కరించారు. ఇంటిగ్రేటెడ్ ప్లానింగ్, టెక్నాలజీని అనుసంధానించి రియల్ టైమ్‌లో సమన్వయం చేసుకోవడం, నిర?యాలు తీసుకోవడం, అవి అమలు అయ్యేలా చూడటంలో ఈ నమూనా విజయం సాధించింది. సాంప్రదాయ పద్ధతులను అనుసరించడంతోపాటు వివిధ శాఖల నుంచి ఆర్టీజీఎస్ సెంటర్‌కు వచ్చిన సమాచారాన్ని అనుసంధానించి %ూజౌూ=జు% 2.0 వ్యవస్థ ద్వారా తుఫాన్ ప్రభావిత జిల్లాల్లో సహాయక చర్యలు చేపట్టడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించగలిగింది ప్రభుత్వం. సాంకేతికత ద్వారా మొంథా తుఫాను సహాయక చర్యలను ఏ విధంగా పర్యవేక్షించారనే వివరాలను ఐటీ సెక్రటరీ కాటంనేని భాస్కర్ మీడియాకు వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తుఫాన్ హెచ్చరికలు జారీ అయినప్పటి నుంచి తొమ్మిదిసార్లు టెలీ కానారేన్సులు, ఆర్టీజీ సెంటర్ నుంచి నిరంతరం సమీక్షా సమావేశాలు నిర్వహించారు. అలాగే వివిధ విభాగాలు, క్షేత్ర స్థాయి అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరిపారు. ఆర్టీజీఎస్ కంట్రోల్ రూమ్ నుంచి వచ్చిన సమాచారంతో, అవసరమైన ప్రాంతాలకు సహాయక చర్యలు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేసేలా ప్రభుత్వం సాంకేతికతను పూర్తి స్థాయిలో వినియోగించింది. అవసరమైన చోట యంత్ర పరికరాలను, మానవ వనరులను సమర్థంగా కేటాయించడంలోనూ సాంకేతికత సహాయపడింది.

టెక్నాలజీ వనరుగా %-- ూజౌూ=జు 2.0 2.0 వ్యవస్థకు స్టేట్ డేటాలేక్ ద్వారా అన్ని విభాగాలను అనుసంధానం చేశారు. దీని ద్వారా రియల్ టైములో నిర?యాలు తీసుకోవడానికి వీలు ఉంటుంది. వర్షపాతం, గాలి, పిడుగుల వంటి వాటిపై హెచ్చరికలు జారీ చేసేలా అవేర్-2.0 వ్యవస్థ పని చేస్తుంది. ఈ వ్యవస్థ ద్వారా విపత్తు నిర్వహణను సమర్థవంతంగా చేపట్టవచ్చు. అలాగే రిజర్వాయర్ స్థాయిలు, ఇన్‌ఫ్లోలు, భూగర్భ జలాలు చెరువులకు సంబంధించిన రియల్ టైమ్ డేటా అందుబాటులో ఉంటుంది. దీంతో శాటిలైట్ ద్వారా వివిధ ప్రమాదాలకు సంబంధించిన హెచ్చరికలు జారీ చేసే అవకాశముంది. అవేర్-2.0 వ్యవస్థ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరించుకుని క ృత్రిమ మేధస్సు (ఏఐ) ద్వారా విశ్లేషించి మొంథా తుఫాన్ కదలికలను కచ్చితంగా తెలుసుకోగలిగింది రాష్ట్ర ప్రభుత్వం. తద్వారా సహాయక చర్యలనూ వేగంగా చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న వ్యవస్థ ద్వారా 72 గంటల ముందే తుఫాన్ కదలికల్లో వచ్చిన మార్పులను గుర్తించగలిగారు. దీనికి అనుగుణంగా చర్యలు తీసుకోగలిగారు, అలాగే ఆయా ప్రాంతాల్లోని ప్రజలనూ అప్రమత్తం చేయగలిగారు. గాలుల వేగాన్ని అంచనా వేయడంలో కచ్చితమైన సమాచారం రావడంతో ఆయా ప్రాంతాల్లో ముందస్తుగానే చర్యలు తీసుకోవడానికి అవకాశం లభించింది. దీని ద్వారా ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని తగ్గించగలిగింది ప్రభుత్వం.

**అలారంలా పని చేసిన అలెర్ట్ మెకానిజం** ఇక వివిధ వ్యవస్థల ద్వారా రియల్ టైములో సేకరించిన సమాచారాన్ని విశ్లేషించడం, ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడంతో పాటు ప్రజలకు కచ్చితమైన సమాచారాన్ని అందించాలి. విపత్తులకు సంబంధించిన సమాచారం ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి. ఈ విషయంలో ప్రభుత్వం సాంకేతికతను పూర్తిగా వినియోగించుకుంది. వాస్తవాలను ప్రజలకు నేరుగా చేరవేయగలిగింది. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు, అధికారులకు 1.1 కోట్లకు పైగా సందేశాలను ప్రభుత్వం పంపింది. ఫిర్యాదులు స్వీకరించడం, అభిప్రాయాలు తీసుకోవడానికి కూడా ప్రత్యేక వ్యవస్థలు పని చేశాయి. మనమిత్ర ద్వారా సుమారు 12,000కు పైగా ఫిర్యాదులు అందాయి. వీటిని క్షేత్రస్థాయిలో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం పరిష్కరించింది. ఐవీఆర్ఎస్ సర్వేలు, మీడియా, సామాజిక మాధ్యమ సమీక్షల ద్వారా అధికారుల నుంచి సమాచారం తీసుకున్నారు. ఇదే సమయంలో తప్పుడు సమాచారం వ్యాప్తిని నివారించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.డ్రోన్‌లు, సీసీటీవీ, వాహనాల లైవ్ ట్రాకింగ్ ఏరియల్ సర్వేలు, వరద మ్యాపింగ్, రియల్ టైమ్ డేటా సేకరణ కోసం 602 డ్రోన్‌లను అందుబాటులో ఉంచారు. 14,770 సీసీటీవీ కెమెరాలను ఆర్టీజీఎస్ నెట్‌వర్క్‌కు అనుసంధానించారు. 24 గంటల పాటు క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులను అంచనా వేయగలిగారు. అలాగే ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వాటిని త్వరగా గుర్తించగలిగారు. ఇక మెషినరీ ట్రాకింగ్ యాప్ ద్వారా జేసీబీలు, క్రేన్‌లను లైవ్ ట్రాక్ చేయడానికి వీలు కలిగింది. అలాగే రోడ్‌బ్లాక్‌లు, వరద ప్రభావిత ప్రాంతాల్లో సమస్యలు ఉన్న చోట జేసీబీలు, క్రేన్లను తరలించేలా చర్యలు తీసుకోగలిగారు. ఇక అన్ని విభాగాల నుంచి వచ్చిన లైవ్ డేటాను అనుసంధానిస్తూ... తుఫాను పర్యవేక్షణ డాష్‌బోర్డు ఏర్పాటు చేశారు. ఇంటిగ్రేటెడ్ జీఐఎస్ మ్యాపింగ్ ద్వారా రోడ్లు, ఆసుపత్రులు, సహాయక కేంద్రాలు, కీలకమైన మౌలిక సదుపాయాలు ఎక్కడున్నాయనే సమాచారాన్ని సేకరించగలిగారు.

**గ్రౌండ్ నెట్ వర్క్... గ్రౌండ్ రియాల్టీ...** 5,803 గ్రామ, వార్డు స్థాయిలో కూడా కమాండ్ సెంటర్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసుకోగలిగింది. క్షేత్ర స్థాయి సిబ్బంది ద్వారా 2 కోట్లకు పైగా ప్రజలకు సేవలందించే ఏర్పాట్లను ముందుగానే చేసుకోగలిగింది.

ఈ క్షేత్ర స్థాయి వ్యవస్థ ద్వారా బ్యాకప్ పవర్, సహాయక సామాగ్రిని ఆయా కేంద్రాల్లో ముందుగానే ఉంచారు. ముఖ్యంగా 1,742 మంది గర్భిణీలను సురక్షితంగా ఆసుపత్రులకు తరలించడంలో గ్రౌండ్ లెవల్ నెట్ వర్క్ బాగా ఉపయోగపడింది. తుఫాను సమయంలో అన్ని సంస్థల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేస్తూ, ఒక బలమైన సమాచార వ్యవస్థ కొనసాగింది. 2,973 పోర్టబుల్ వైర్‌లెస్ సెట్‌లు, డీజీ సెట్‌లు, వాహనాలకు అమర్చిన రేడియోలతో ఆర్టీజీ సెంటర్ నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఉంది.

# ఇది బాబు సృష్టించిన విపత్తు

మొంథా తుఫాన్ ముఖ్యమంత్రి చంద్రబాబు స ృష్టించిన విపత్తు అంటూ వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ వింత వ్యాఖ్యానం చేశారు. ఉచిత పంటల బీమాను తన ప్రభుత్వం గొప్పగా అమలుచేయగా, చంద్రబాబు దానిని నిర్వీర్యం చేశారన్నారు. గడచిన 16నెలల్లో 16సార్లు తుఫాన్లు వస్తే రైతులకు ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదని పేర్కొన్నారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆపార్టీ జిల్లాల అధ్యక్షులు, సమన్వయకర్తలతో ఆయన వీడియోకానారేన్స్ నిర్వహించారు. అరకొర లెక్కల ప్రకారమే గడచిన విపత్తులకు చెల్లించాల్సి పంటనష్ట పరిహారం రూ.600కోట్లను ప్రభుత్వం ఎగ్గొట్టిందని విమర్శించారు. "మిర్చిక్వింటాలు రూ.11,781కు కొంటామని, మామిడి కిలో రూ.12 చొప్పున తీసుకుంటామని, ఉల్లి క్వింటాలు రూ.1900కు కొనుగోలుచేస్తామని చెప్పి చంద్రబాబు మాట తప్పారు" అని ఆరోపించారు. కాగా, మెడికల్ కాలేజీల అంశంలో తలపెట్టిన నిరసనను వచ్చే నెల 4నుంచి 11వతేదీకి వాయిదా వేసినట్టు తెలిపారు. జిల్లాల్లో ఎప్పుడు పర్యటిస్తారని కొందరు ప్రశ్నించగా, ప్రభుత్వం పంటనష్టం లెక్కలువేసి రైతులకు చెల్లింపులు జరిపాక, పరిస్థితినిబట్టి పర్యటనకు వస్తానని జగన్ తెలిపారు.

# పంట నష్టం.. రైతుకు కష్టం

మొంథా తుఫాను అన్నదాతకు అపార నష్టం కలిగించింది. తుఫాను ప్రభావిత జిల్లాలో బలమైన ఈదురుగాలులు, భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. దాదాపు 3 లక్షల ఎకరాలకు పైగా వివిధ పంటలు దెబ్బతిన్నాయి. ఇందులో సుమారు 70 శాతం వరి పంటలు ఉన్నట్టు సమాచారం. కొన్ని చోట్ల పంట నేలకొరిగిపోయి నీటిలో నానడంతో వరికంకులన్నీ కుళ్లిపోయాయి. ఇక వేలాది ఎకరాల్లో మొక్కజొన్న, మినుము, పత్తి, కూరగాయలు, ఉద్యాన పంటలకు నష్టం జరిగింది. ప్రాథమిక అంచనా మేరకు ఉమ్మడి తూర్పుగోదావరి, క ృషా? జిల్లాలో భారీ నష్టం సంభవించింది. ముఖ్యంగా వరిపంటను తుఫాను తీవ్రంగా దెబ్బతీసింది. గురువారం వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ఆయా జిల్లాలలో పంట నష్టంపై పరిశీలన చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పంట నష్టం వివరాలు నమోదు చేస్తున్నారు. గురువారం కూడా కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు పడటంతో పంటలు దెబ్బతిన్నాయి.

**ఉమ్మడి 'తూర్పు'లో అపారనష్టం** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మరికొద్దిరోజుల్లో చేతికి వస్తుందనుకున్న వరిపంటను తుఫాను తీవ్రంగా దెబ్బతీసింది. కాకినాడ జిల్లాలో 14 మండలాల్లోని 216 గ్రామాల్లో, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 22 మండలాల్లో, తూర్పుగోదావరి జిల్లాలోని కొన్నిచోట్ల వరిపంట తీవ్రంగా దెబ్బతింది. పంట నేలకొరిగిపోయి నీటిలో నానడంతో ధాన్యం మొలకెత్తింది. వరికంకులన్నీ కుళ్లిపోయాయి. దీంతో పంట ఎందుకూ పనికిరాని పరిస్థితి. కాకినాడ జిల్లాలో గురువారం ప్రాథమిక అంచనాల మేరకు.. పంటనష్టం 50,700 ఎకరాల్లో జరగ్గా రూ.98 కోట్ల వరకు నష్టం వాటిల్లిందని అంచనా వేశారు. కోనసీమ జిల్లాలో 78 వేల ఎకరాల్లో పంట దెబ్బతినగా.. రూ.148 కోట్ల వరకు నష్టం వాటిల్లినట్టు అంచనా. తూర్పుగోదావరిలో 10 వేలకుపైగా ఎకరాల్లో నష్టం జరిగినట్టు అంచనా వేస్తున్నారు. పెదపూడి మండలంలో 16 వేల ఎకరాల్లో వరిపంట తీవ్రంగా దెబ్బతింది. ఈ మండలంలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామక ృషా?రెడ్డి నష్ట తీవ్రతను పరిశీలించి వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు.

# యాదాద్రిలో లంచం బాగోతం.. ఏసీబీకి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఈఈ

తెలంగాణలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఓ ఉన్నతాధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఈఈ)గా పనిచేస్తున్న వూదెపు వెంకట రామారావు, ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.1,90,000 లంచం స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. ఆయన తెలంగాణ దేవాదాయ శాఖ ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా కూడా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వివరాల్లోకి వెళితే, యాదగిరిగుట్ట ఆలయంలో ఫుడ్ మెషీన్లను ఏర్పాటు చేసిన పనులకు సంబంధించి రూ.11,50,445 బిల్లును ప్రాసెస్ చేసేందుకు, కాంట్రాక్టర్‌ను ఈఈ వెంకట రామారావు రూ.1.90 లక్షలు లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు, వెంకట రామారావు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. తెలంగాణలో ఈ ఏడాది (2025) జనవరి నుంచి జులై వరకు రాష్ట్రవ్యాప్తంగా 93 ట్రాప్ కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో మొత్తం 145 మందిని అరెస్ట్ చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో, ఏ ప్రభుత్వ అధికారి అయినా లంచం డిమాండ్ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఏసీబీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1064, వాట్సాప్ నంబర్ 9440446106, ఫేస్‌బుక్ లేదా అధికారిక వెబ్‌సైట్ (%ఖఎ్‌వశ్రీఖఅస్త్రఖఋ.స్త్రశీఙ.అఅ%) ద్వారా సంప్రదించవచ్చని సూచించింది. ఫిర్యాదు చేసిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఏసీబీ అధికారులు భరోసా ఇచ్చారు.

# మంత్రిగా అజారుద్దీన్..ప్రమాణం నేడే

అజారుద్దీన్‌తో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రమాణ స్వీకారానికి సంబంధించిన ఏర్పాట్లు చేయాలంటూ గవర్నర్ కార్యాలయం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి గురువారం లేఖ రాసింది. దీంతో అజారుద్దీన్ ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైంది. కాగా, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో అజర్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కోడ్ ఏమైనా అడ్డు వస్తుందా? అని ప్రభుత్వ వర్గాలు ఈసీ అధికారులను ఆరా తీసినట్లు తెలిసింది. మంత్రివర్గ విస్తరణకు ఉప ఎన్నికల కోడ్ అడ్డురాదని వారు వివరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ప్రమాణ స్వీకారానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. మరోవైపు ఉప ఎన్నిక నేపథ్యంలో మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం నిబంధనలకు విరుద్ధమంటూ బీజేపీ నేతలు పాయల శంకర్, మర్రి శశిధర్‌రెడ్డి, కె.ఆంథోనిరెడ్డిలు గురువారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈవో) సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అజారుద్దీన్ గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారని.. ఇప్పుడు ఆయనకు మంత్రి పదవి ఇవ్వడమంటే ఒక వర్గం ఓటర్లను ప్రభావితం చేయడమేనని తెలిపారు. ఇది ఎన్నికల కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందన్నారు. ఈ ఫిర్యాదును సుదర్శన్‌రెడ్డి ఈసీ పరిశీలన కోసం పంపారు. అయితే, ఈ ఫిర్యాదును ఈసీ డిస్మిస్ చేయడం లాంఛనమేనని, అజర్ ప్రమాణ స్వీకారం యథాతథంగా జరుగుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# జగన్ పరువు తీసేసిన సొంత మీడియా

వెంటనే స్పందిస్తూ.. తామెవరమూ జగన్ మగాడు కాదనలేదంటూ వ్యంగ్యధోరణిలో ట్వీట్‌లు చేయడం మొదలుపెట్టారు. నిజానికి, సీఎంగా ఉండగా జగన్ ప్రక ృతి వైపరీత్యాల సమయంలో ఏనాడూ గడప దాటలేదు. అంతకుముందు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా చాలావరకు హైదరాబాద్ నివాసానికే ఆయన పరిమితమయ్యారు. పంట నష్టపోయిన రైతుల వద్దకు వెళ్లింది లేదు. జగన్ సీఎంగా ఉండగా రాష్ట్రాన్ని ఒకసారి ప్రక ృతి విపత్తు ముంచెత్తింది. దానివల్ల దెబ్బతిన్న వరిచేలలోని పనలను చూసేందుకు ఆయన ప్రత్యేకంగా స్టేజీ సెటప్ వేయించుకున్నారు. ఆయన తీరు అప్పట్లో తీవ్ర విమర్శలకు దారితీసింది. పైగా మొంథా తుఫాను సమయంలో ఆయన రాష్ట్రంలో లేరు. ఎప్పటిలాగే బెంగళూరు వెళ్లిపోయారు.

# కన్నీటి ధారలు

నీటిపాలయ్యాయంటూ నష్ట పరిశీలనకు వచ్చిన సిద్దిపేట కలెక్టర్ హైమావతి కాళ్లపై పడి తారవ్వ బోరున విలపించింది. 150 క్వింటాళ్ల ధాన్యం మొత్తం కొట్టుకుపోయిందని.. రూ. 2.50 లక్షల పెట్టుబడి మట్టిపాలైందని రోదించింది.. 15 రోజుల క్రితం అల్లుడు చనిపోయాడని, ఇప్పుడు పండించిన పంట కూడా వరదపాలైందని.. తనను సర్కారు ఆదుకోవాలంటూ ఆమె వేడకుంది. మార్కెట్‌యార్డుకు వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్, తారవ్వను ఓదార్చారు. తక్షణసాయం కింద ఆమెకు రూ.10వేలు అందజేశారు. జిల్లెలగడ్డకు చెందిన లావుడ్య నీలా అనే మహిళా రైతు.. తాను ఆరు ఎకరాల్లో పండించిన పంటంతా వరదలో కొట్టుకపోయిందని కన్నీరుమున్నీరైంది. కొందరు రైతులు డ్రైనేజీలో కొట్టుకపోయిన ధాన్యాన్ని జేసీబీతో ఎత్తుకున్నారు. మార్కెట్ యార్డులో ఏ రైతును కదిలించినా ఇలా హ ృదయవిదారక ద ృశ్యాలే కనిపించాయి. రాష్ట్రవ్యాప్తంగా రైతుల పరిస్థితి దాదాపు తారవ్వ మాదిరిగానే ఉంది. కొనుగోలు కేంద్రాల్లో, రోడ్లపైన ఆరబెట్టిన ధాన్యం వరదపాలవ్వడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం శ్రీశైలం డ్యాం వెనుక వైపున మత్స్యకారుల కాలనీ దారిపై కొండచరియలు విరిగిపడ్డాయి. శ్రీశైలం-హైదరాబాద్ హైవేలో నాగర్‌కర్నూల్ జిల్లా డిండి ప్రాజెక్టు వద్ద బ్రిడ్జి 500 అడుగుల మేర కోతకు గురైంది.

**ముంపులో వరంగల్, హనుమకొండ** ఉమ్మడి వరంగల్ జిల్లాను మరోసారి వరద ఉక్కిరిబిక్కిరిచేసింది. ప్రధానంగా వరంగల్, హనుమకొండ, కాజీపేటలో ఇళ్లు ఇంకా వరద ముంపులోనే ఉన్నాయి. హనుమకొండ ఇందిరాగనర్‌లోని 500 ఇళ్లను చుట్టుముట్టిన వరద అలాగే ఉంది. కొందరు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లగా.. ఇంకొందరు ఇంటి డాబాలమీదే ఉండిపోయారు. తిండి, తాగడానికి కనీసం మంచినీళ్లయినా దొరక్క ఇబ్బంది పడ్డారు. వరంగల్ ఎస్‌ఆర్ నగర్, సాయినగర్, మధురానగర్, వీవర్స్ కాలనీ, ఎంహెచ్‌నగర్ తదితర కాలనీల్లో వరద నీరు తగ్గలేదు. ఖమ్మం జిల్లా మున్నేరు వాగు పరీవాహక ప్రాంతంలోని గ్రామాలు, కాలనీల్లోకి వరద నీరు చేరడంతో అక్కడి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించారు. మున్నేరు ఉధ ృతికి ఆటోనగర్ పరిధిలోని 200 వాహనాల రిపేరు షాపుల్లోంని కార్లు నీట మునిగాయి. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో భారీ వర్షానికి రోడ్లు వాగులను తలపించాయి. ప్రధాన రహదారికి రెండువైపుల ఉన్న దుకాణాల్లోకి వరద నీరు చేరింది. కిరాణాషాపుల్లోని సరుకులు అక్కరకు రాకుండాపోయాయి. వస్త్రదుకాణాల్లోని బట్టలు పాడయ్యాయి. ఓరుగంటి వెంకటరెడ్డి అనే ఎరువుల వ్యాపారికి చెందిన 400 యూరియా బస్తాలు వరదనీటితో తడిసిపోయాయి. పట్టణంలోని రోడ్లు కోతకు గురై ఇసుకమేటలు పెట్టాయి. నెహ్రూ రోడ్డు పక్క కాలనీల్లో ఇళ్ళలోకి నీరు చేరింది. సెల్లార్లలో నీటిని మోటార్లతో ఎత్తిపోశారు. **విషాదాలు** సిద్దిపేట జిల్లాలోని అక్కన్నపేట మండలం మోత్కులపల్లె వాగు దాటుతూ బైక్‌పై వెళుతున్న భార్యాభర్తలు ప్రవాహంలో కొట్టుకుపోయారు. దంపతులను ఇసంపల్లి ప్రణయ్, కల్పనగా గుర్తించారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వరంగల్ ఎస్‌ఆర్ నగర్‌లో ఇంట్లోకి వరద నీరు చేరడంతో అనారోగ్యంతో కదల్లేని స్థితిలో ఉన్న ఆడెపు క ృష?మూర్తి (75) అనే వ ృద్ధుడు పడుకున్న మంచం నీళ్లలో మునిగింది. ఆ నీటిలోనే మునిగి క ృష?మూర్తి మ ృతిచెందారు. ఇంట్లో ఆయన ఒక్కరే ఉంటున్నారు. మహబూబాబాద్ జిల్లా కంబాలపల్లి సమీపంలోని మెట్లతండా వద్ద జంపన్నవాగులో రెడ్యాలకు చెందిన పులిగుజ్జు సంపత్ (30) అనే వ్యక్తి గల్లంతై మృతిచెందాడు. జనగామ జిల్లా జఫర్‌గఢ్ మండలం కోనాయిచలం వద్ద బోళ్ల మత్తడి వాగు ఉధ ృతికి బైక్‌పై వెళుతున్న బక్క శ్రావ్య (18), శివకుమార్ అనే ప్రేమజంట కొట్టుకుపోయింది. శ్రావ్య గల్లంతైంది. శివకుమార్ ఈదుకుంటూ బయటకొచ్చాడు. వరంగల్ జిల్లా గీసుకొండ సమీపంలోని ఓ మోరీలో అనిల్ కుమార్ (30) అనే వ్యక్తి మ ృతదేహం లభ్యమైంది. వరంగల్ జిల్లా గూడూరు మండలం గాజులగుట్టలో గోడ కూలి కోల రామక్క (65) అనే మహిళ మ ృతిచెందింది. రంగారెడ్డి జిల్లా బాటసింగారం వద్ద వాగులో బైక్‌పై వెళుతూ క ృష?వేణి (44) అనే అంగన్‌వాడీ టీచర్ కొట్టుకుపోయి మ ృతిచెందింది. వరంగల్ జిల్లా ధర్మాసాగర్ మండలం ముప్పారంలో రెండు ఆవులు, ఒక గేదె మ ృతిచెందాయి. జనగామ జిల్లా వెల్దండలో మేతకు వెళ్లిన 110 గొర్రెలు వరదలో కొట్టుకుపోయాయి. జిల్లాలోని రఘునాథపాలెంలో ఓ ఎద్దు మ ృతిచెందింది. మహబూబాద్ జిల్లా గూడురులో 58 గొర్రెలు మ ృతిచెందాయి.

# ఘనంగా నారా రోహిత్ వివాహం....

నారా కుటుంబంలో వివాహ సందడి నెలకొంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుని కుమారుడు, నటుడు నారా రోహిత్, శిరీషల వివాహం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ శుభ సందరాన్నే పురస్కరించుకుని చంద్రబాబు, లోకేశ్ సోషల్ మీడియా వేదికగా తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందరరేగా ముఖ్యమంత్రి చంద్రబాబు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. "మా ఇంటి పెళ్లి సందడి. నా సోదరుడు దివంగత నారా రామ్మూర్తి నాయుడు దివ్య ఆశీస్సులతో తనయుడు నారా రోహిత్, శిరీషల వివాహ వేడుకను అంగరంగ వైభవంగా చేశాం. నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశాం. మా రోహిత్ ఒక ఇంటివాడు అవుతున్న శుభ సందరరే మా కుటుంబానికి ఒక పండుగ. మా నారావారి ఆహ్వానం మన్నించి పెళ్లికి విచ్చేసి కొత్త జంటకు శుభాకాంక్షలు తెలియజేసిన అందరికీ ధన్యవాదాలు" అని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ కూడా ఈ వేడుకలో పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. "కుటుంబంతో కలిసి సోదరుడు నారా రోహిత్ వివాహ వేడుకకు హాజరయ్యాను. హైదరాబాద్ అజీజ్ నగర్‌లోని ద వెన్యూ కన్వెన్షన్‌లో జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు నారా రోహిత్, శిరీషలను ఆశీర్వదించాను. వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతున్న నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపాను," అని లోకేశ్ తన పోస్టులో వివరించారు. ఈ వివాహ వేడుకకు పలువురు కుటుంబ సభ్యులు, సన్నిహితులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు.

# టెక్‌తో చెక్

మొంథా సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం ముమ్మందు తుఫాన్లను ఎదుర్కోవడంలో ఓ కేస్ స్టడీగా నిలిచిపోనుంది. తుఫాను సమయంలో రియల్ టైం గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) చురుగ్గా వ్యవహరించడం వల్లే దాని గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేయడంతోపాటు .. ఎంత మేర నష్టాన్ని కలిగించే అవకాశం ఉందన్న అంచనాలను ఎప్పటికప్పుడు అటు ప్రజలకు.. ఇటు అధికారులకు అందించి నష్టాన్ని వీలైనంత వరకు తగ్గించగలిగామని ఐటీ శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ తెలిపారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మొంథా తుఫాను సమయంలో ఆర్టీజీఎస్ పనిచేసిన తీరును ఆయన వివరించారు. ఆర్టీజీఎస్‌కు 2017లో నాటి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారు. పాలనలో సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగించే లక్ష్యంతో దీనికి రూపకల్పన చేశారు. దాని ఫలితాలు మొంథా తుఫాను సమయంలో స్పష్టంగా కనిపించాయి. తుఫాను సమయంలో తాము ఏం చేశామనే అంశాన్ని భాస్కర్ పీపీటీ ప్రజంటేషన్ రూపంలో వివరించారు. దానిలోని ముఖ్యాంశాలు..

**గతంలో అలా.. ప్రస్తుతం ఇలా..** గతంలో తుఫాన్ల సమయంలో సమాచారం కోసం భారత వాతావరణ శాఖ (ఐఎండీ)పైనే ఆధారపడాల్సి వచ్చేది. ప్రజలకు కచ్చితమైన సమాచారం అందించడంలో దీనివల్ల ఆలస్యం జరిగేది. తుఫాను ముందస్తు జాగ్రత్త చర్యల్లోగానీ, తుఫాను అనంతర సహాయక చర్యల్లోగానీ శాఖల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపించేది. ఈసారి ఐఎండీ సమాచారంతోపాటు ఇతరత్రా మార్గాల్లోనూ తుఫాను గమనానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించారు. ప్రత్యేకంగా ప్రజలను అప్రమత్తం చేయడానికి అవేర్ 2.0 (ఏపీ వెదర్ ఫోర్‌క్యాస్టింగ్ అండ్ ఎర్లీ వార్నింగ్ రీసెర్చి సెంటర్) వ్యవస్థను పూర్తిస్థాయిలో వినియోగించారు. ఫలితంగా ఏ ప్రాంతంలో తుఫాను తీరాన్ని దాటనుంది.. ఎక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందో ఈ వ్యవస్థ అంచనా వేసింది. సమాచారాన్ని సేకరించడం ఒక ఎత్తు. దాన్ని బాధిత ప్రాంత ప్రజలకు చేరవేయడం మరో ఎత్తు. దీనికి వాట్సాప్ గవర్నెన్స్‌ను పూర్తిస్థాయిలో వాడుకున్నారు. ఫలితంగా ప్రాణనష్టాన్ని పూర్తిస్థాయిలో నివారించగలిగారు. మన మిత్ర ద్వారా.. తమ ప్రాంతంలో చెట్లు పడిపోయాయని, విద్యుత్తు సరఫరా లేదని.. నీటి సరఫరా లేదని తదితర ఫిర్యాదులు 1200 వరకు వచ్చాయి.

# 3వ డివిజన్ లో ముమ్మరంగా కోటిసంతకాల నమోదు కార్యక్రమం



జనసంద్రగా మారిన కోటిసంతకాల సేకరణ ముఖ్యఅతిధిగా పాల్గొన్న నెల్లూరు సిటీ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్- ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

నెల్లూరు అక్టోబర్ 30నంది పత్రిక : మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నెల్లూరు సిటీ పరిధిలోని 3వ డివిజన్ కిసాన్ నగర్ నందు గురువారం నాడు నెల్లూరు సిటీ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు నెల్లూరు సిటీ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ మరియు ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాలతో 3వ డివిజన్ వైసీపీ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 3వ డివిజన్ ఇంచార్జ్ అక్కలరెడ్డి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు సంతకాల సేకరణ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో 5 డివిజన్ వైసీపీ ఇంచార్జ్ సానా సుబ్బారెడ్డి, 4డివిజన్ వైసీపీ కోర్డినేటర్ యల్లాల మధుసూదన్ రెడ్డి,ధనుంజయ, ఈటే మల్లికార్జున, 4డివిజన్ ఉపాధ్యక్షులు తిప్పిరెడ్డి ప్రసాద్ రెడ్డి, కార్పొరేషన్ సభ్యురాలు నాగేశ్వరి, 5డివిజన్ కోఆర్డినేటర్ ఇబ్రహీం, 3డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుజాత, అభిషేక్ రెడ్డి, రామచంద్ర రెడ్డి,అన్నపురెడ్డి నారాయణ రెడ్డి,కోటేశ్వరరెడ్డి, 11వ డివిజన్ ఇంచార్జ్ మహేష్ యాదవ్,కామాక్షి, జ్యోతి, చిగిలి కళ్యాణ్ రెడ్డి,శ్రీనివాసులు రెడ్డి, హరిబాబు,కిరణ్,శాఖర్, పెంచలబాబు, చంద్ర, దశరధరామిరెడ్డి,ప్రకాష్, శ్రీను, రమేష్, నాగరాజు, సుబ్బయ్య,గుంజి రమణయ్య వైసీపీ నాయకులు, ప్రజలు



మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తుఫాను కారణంగా జరిగిన ప్రతి నష్టాన్ని అంచనా వేయాలి

**తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్యం మెరుగుదలకు పత్యేక శ్రద్ధ పెట్టాలి.**

**ముంపు ప్రాంతాలలో ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించాలి.**

**తుఫాను ప్రభావిత ప్రాంతాలలోని ప్రతి బాధితునకు బియ్యం, నిత్యవసర సరుకులు తక్షణమే అందించాలి.**

**" మొంథా తుపాను" ను పూర్తి సన్నద్ధతతో 24 గంటల విధులలో నిమగ్నమై అహర్నిశలు పనిచేసిన జిల్లా, డివిజనల్, మండల, సచివాలయ అధికారులకు సిబ్బందికి నా కృతజ్ఞతలు**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 30 నంది పత్రిక తుఫాను అనంతరం పరిస్థితులపై తీసుకోవలసిన చర్యలు, జాగ్రత్తలపై గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జూమ్ కానారేన్స్ ద్వారా జిల్లా రెవెన్యూ అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, అన్ని శాఖల జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ "మొంథా తుపాను" వల్ల జిల్లాలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తుగా పూర్తి సన్నదతతో 24 గంటలు అహర్నిశలు పనిచేసిన జిల్లా, డివిజన్, మండల, గ్రామ సచివాలయ అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కృతజ్ఞతలు తెలియజేశారు. పశ్చిమ జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ఎటువంటి విపత్కర పరిస్థితుల్లోనైనా ఎదుర్కొంటారన్న గుర్తింపు ఉందని,. " మొంథా తుపాను"ను ఎదుర్కొనేందుకు తీసుకున్న ముందస్తు చర్యల ద్వారా జిల్లాలో ఎటువంటి నష్టము జరగకుండా బయటపడి మనం నిరూపించుకున్నామన్నారు. ఇదే లక్ష్యంతో తుఫాను అనంతరం పరిస్థితులు యధాస్థితికి వచ్చేంతవరకు అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండి సేవలు అందించాలన్నారు. ఈరోజు సాయంత్రానికి తుఫాను ప్రభావిత గ్రామాలలో విద్యుత్ సరఫరా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. రోడ్లపై, ఇళ్లపై నేలకొరిగిన చెట్లను ఇంకనూ తొలగించకపోతే తక్షణమే తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు ప్రత్యేక ద ృష్టి పెట్టాలన్నారు. ముంపు ప్రాంతాలలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు నిత్యవసర సరుకులైన 25 కేజీల బియ్యం, కందిపప్పు, పంచదార, బంగాళదుంపలు, నూనె, ఉల్లిపాయలు కిట్ల ద్వారా తక్షణమే పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే మత్స్యకార, చేనేత కార్మికుల కుటుంబాలకు 50 కేజీల చొప్పున బియ్యాన్ని, నిత్యవసర వస్తువుల కిట్లను అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పునరావాస కేంద్రాల్లోని ప్రతి కుటుంబానికి రూ.3 వేలు, కుటుంబంలో ఒక్కరే ఉంటే రూ.1,000 చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలలో తుఫాను నష్ట వివరాలను వెంటనే సేకరించి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాబోయే రెండు, మూడు రోజులలో జిల్లాలో తుఫాను ప్రభావిత ప్రాంతాలు యధాస్థితికి వచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు. వీడియో కానారేన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, రెవిన్యూ డివిజనల్ అధికారులు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, ఖతిబ్ కౌసర్ భానో, డిపిఓ ఎం.రామనాథరెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యపు ప్రజాప్రతినిధులు, అధికారులు

**కుందూ నదిపై దశాబ్దాలు గడిచిన నూతన బ్రిడ్జిని పూర్తి చేయని అధికారులు.- తుఫాను వల్ల శిధిలావస్థకు చేరిన పాత వంతెన- అటువైపు పోవు వాహనాల రాకపోకలు బంద్. - కె.ప్రసాద్ సిపిఐ పట్టణ కార్యదర్శి**



నంద్యాల బ్యూరో, అక్టోబర్ 30, నంది పత్రిక :- నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్లక్ష్య పాలకులు, అధికారులు ఉండడం వలనే కుందునది నూతన బ్రిడ్జి పనులు నత్తనడకగా సాగుతున్నాయని సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్ అన్నారు. గురువారం పట్టణ సిపిఐ పార్టీ నాయకులతో కలిసి ఆయన నిలిచిపోయిన కుందునది నూతన బ్రిడ్జిని పర్యవేక్షించారు ఈ సందరరేగా కె ప్రసాద్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా అనేక సంవత్సరాలుగా దశాబ్దాల నాటి వంతెన ఎప్పుడు కూలుతుందో ఎప్పుడు శిధిలావస్థకు చేరుతుందో ఏదైనా ప్రాణ నష్టం జరిగితే ప్రభుత్వానిది అధికారులదే బాధ్యత అని ఎన్నోసార్లు కలెక్టర్, ప్రజా ప్రతినిధులకు తెలియజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం తుఫాను వల్ల వంతెన శిథిలావస్థకు చేరింది వరద తగ్గింది గాని పాత వంతెన పై వాహనాల రాకపోకలు బంద్ చేసినారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు ప్రజాప్రతినిధులు 90 శాతం పూర్తి అయిన కొత్త వంతెనను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాలనీవాసులు జాన్ అబ్దుల్లా రాంబాబు ఫక్రుద్దీన్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

## తుఫాన్ ప్రభావం వలన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలి.

**ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు. కడప జిల్లా కన్వీనర్ డాక్టర్ బి సుజిత్ కుమార్**



పోరుమామిళ్ల, అక్టోబర్ 30 (నంది పత్రిక) పోరుమామిళ్ల మండలం తుఫాను ప్రభావం రైతులు తీవ్రంగా నష్టపోయారు వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి. మండలంలోని రాజాసాయపేట. చిన్న యరసాల. తోకలపల్లి తిమ్మారెడ్డిపల్లి. సూరి సిద్దు పల్లి. టేకూరు దమ్మనపల్లి పులివీడు. ఎక్కువగా మొక్కజొన్న పంటలు . వరి పంటలు కూడా బాగా దెబ్బ తినడం జరిగినది. ప్రభుత్వం వీరికి వెంటనే నష్టపరిహారం అంచనా వేసి రైతులను ఆదుకోవాలి అని. ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వం రైతులకు ప్రతి మండలంలో కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేయాలి కోల్డ్ స్టోరేజ్ లేకపోవడం వలన రైతులు రోడ్ల పైన ధాన్యం ఆరబోసుకుంటున్నారు. పండిన పంటలు నిల్వ ఉంచుటకు వీల లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. రైతు భరోసా కేంద్రంలోని వ్యవసాయ అధికారులు కానీ మండల వ్యవసాయ అధికారులు కానీ ఎక్కడ కూడా పంటలను పరిశీలించిన రాకలలో లేవు అసలు వీరు ఉన్నట్ట లేనట్ల ప్రజలు అనుకుంటున్నారు జిల్లా కలెక్టర్ గారు పోరుమామిళ్ల మండలం పైన ప్రత్యేక ద ృష్టిసారించి రైతులకు న్యాయం చేయవలసిందిగా మనవి. ప్రభుత్వం కూడా వెంటనే రైతుల ఆదుకొని ప్రతి రైతుకు నష్ట పరిహారం కింద 50 వేల రూపాయలు ఇవ్వాలి ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు. జిల్లా కన్వీనర్ డాక్టర్ బి. సుజిత్ కుమార్. హ్యూమన్ రైట్స్ సభ్యులు జి శ్రీనివాసులు

## గరుడ వారధి పై వేగ నియంత్రణ చర్యలు చేపట్టండి.

**స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. మౌర్య.**



తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 30 నంది పత్రిక నగరంలోని గరుడవారధి పై వేగ నియంత్రణకు మరిన్ని అదనపు చర్యలు చేపట్టాలని స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. గరుడవారధి పై వాహనాల వేగ నియంత్రణ కొరకు స్మార్ట్ సిటీ, పోలీస్, ఇంజనీరింగ్ అధికారులతో గురువారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ గరుడవారధి పై ప్రమాదాలు జరగకుండా ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. వాహన చోదకుల్లో మరింత అవగాహన కలిగించేలా ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా వేగాన్ని నియంత్రించే రబ్బర్ స్ట్రిప్స్, మలుపు తెలుపుతూ సూచిక బోర్డులు, బ్లింకర్స్, స్పీడ్ లిమిట్ బోర్డులు మరిన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే గరుడవారధి పైన, కింద ట్రాఫిక్ నియంత్రణ కొరకు చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశంలో ఏఎస్పీ రవిమనోహర్ ఆచారి, డి.ఎస్.పి. లు రామక ృష? ఆచారి, భక్తవత్సలం, స్మార్ట్ సిటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, ఈ.ఈ. రవి, ఆఫ్కాన్స్ ప్రతినిధి రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పునరావాస కేంద్రాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 30నంది పత్రిక కంచికచర్ల మండలం : ఎగువ ప్రాంతాల నుంచి మున్నేరు వరద కొనసాగుతున్న ప్రవాహ నేపథ్యంలో, కీసర గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం సందర్శించారు. తంగిరాల సౌమ్య తో పాటు ఉమ్మడి క ృషా?జిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. ఈ పునరావాస కేంద్రంలో గత మూడు రోజులుగా 87 మంది బాధితులు తలదాచుకుంటున్నట్లు అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. కేంద్రంలో ఉన్న బాధితులతో ప్రత్యక్షంగా మాట్లాడిన తంగిరాల సౌమ్య గారు, వారికి అందుతున్న వసతి, ఆహారం, వైద్య సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశాన్ని ద ృష్టిలో ఉంచుకుని, పునరావాస కేంద్రంలో బాధితుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అందువల్ల బాధితులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజల భద్రత, ఆరోగ్యం, ఆహార అవసరాలపై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, కూటమి నేతలు, పునరావాస కేంద్ర బాధితులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సి పి బ్రౌన్ గ్రంథాలయానికి రానున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు



**ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాటు పూర్తి చేయండి**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**నవంబర్ 2 తేదీ ఉదయం 9-30 గం. బ్రౌన్ శాస్త్రి శతజయంతోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొననున్నారు**

వైయస్సార్ కడప జిల్లాచీఫ్ బ్యూరో అక్టోబర్ 30 నంది పత్రిక: నవంబర్ 2 తేదీ జరిగే బ్రౌన్ శాస్త్రి శతజయంతోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సి పి బ్రౌన్ గ్రంథాలయానికి రానున్న నేపథ్యంలో ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు గురువారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్రౌన్ శాస్త్రి శతజయంతోత్సవ వేడుకలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో అధికారిక ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేసీ అదితి సింగ్,ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ లు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేరుకొని మాట్లాడుతూ.. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు జిల్లాకు రానున్న నేపథ్యంలో ఆయన పర్యటనకు సంబంధించి అధికారిక ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని అధికారులను. ఆదేశించారు. జానమద్ది సాహితీ పీఠం ఆధ్వర్యంలో సి పి బ్రౌన్ ప్రాంగణం నందు నిర్వహించనున్న గ్రంథాలయ సాహిత్య సేవా పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన నవంబర్ రెండో తేదీన పాల్గొంటారని తెలిపారు. ప్రధానంగా స్వాగత ఏర్పాట్లు, కాన్వాయ్, బస ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. అలాగే కాన్వాయ్ లో కచ్చితంగా 108 వాహనం,మెడికల్ సిబ్బంది ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఆయన బసచేస్తున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మెడికల్ టీం ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. శానిటేషన్ సంబంధిత అంశాలను పర్యవేక్షించాలని కడప మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అలాగే ప్రోటోకాల్ ప్రకారం వెహికల్స్ ఏర్పాటు చేయాలని ఆర్టీవోను ఆదేశించారు. సాధారణ లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి అంశాల పై ప్రత్యేక ద ృష్టి పెట్టాలని పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే అధికారులందరూ జానమద్ది సాహితీ పీఠం వారితో సమన్వయం చేసుకుంటూ, ప్రోటోకాల్ ప్రకారం అవసరమైన అన్ని ఏర్పాట్లను ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఆర్డీవో జాన్ ఐర్విన్,కడప కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి,డీఎస్పీ వెంకటేశ్వర్లు,జిల్లా సమాచార శాఖ అధికారి పద్మజ,ఇతర శాఖల అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.





## నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు.

**మొంథా తుఫాను వల్ల జరిగిన పంట నష్టం అంచనా వేయండి.**

**అధికారులతో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ సమీక్ష.**

ఎన్టీఆర్ జిల్లా, (మైలవరం),చీఫ్ బ్యూరో అక్టోబర్ 30:నంది పత్రిక రైతులెవరూ అధైర్య పడవద్దని, నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట క ృష?ప్రసాద్ పేర్కొన్నారు. మొంథా తుఫాను వల్ల జరిగిన పంట నష్టాన్ని ఖచ్చితంగా అంచనా వేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. మైలవరం నియోజకవర్గంలో తుఫాను కారణంగా సంభవించిన వరదల వల్ల జరిగిన నష్టంపై వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులతో ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాద్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే వసంత క ృష?ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యంగా వరిపైరు చేతికి వచ్చే దశలో ఈ విధంగా నీటమునగటం చాలా బాధాకరం అన్నారు. అలాగే పత్తి కూడా వరుసగా వర్షాల నేపథ్యంలో రైతులకు చేతికి అందకుండా పోతోందన్నారు. వ్యవసాయ, ఉద్యానవన, వాణిజ్య పంటలు చాలా చోట్ల దెబ్బతిన్నాయన్నారు. దీనిపై ఖచ్చితంగా ఎన్యుమరేట్ చేసి నష్టం జాబితాలను ప్రభుత్వానికి నివేదించాలన్నారు. సీఎం చంద్రబాబు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, రైతులకు నష్ట పరిహారం చెల్లిస్తామని ఇప్పటికే హామీ ఇచ్చారని అన్నారు. కౌలు రైతులకు కూడా వారికే నష్టపరిహారం ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అలానే వరి, పత్తి పైర్లలో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. రైతులకు క్షేత్రస్థాయిలో అందు బాటులో ఉండి పంట నష్టం తీవ్రత తగ్గించాలని ఆదేశించారు.



# కీసర బ్రిడ్జి వద్ద మున్నేరు వరద ఉధృతి పరిశీలన





## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 30 నంది పత్రిక** ఎగువ ప్రాంతాల నుంచి ప్రవహించిన భారీ వర్షపు నీటి ప్రభావంతో మున్నేరు నది వరద ప్రవాహం 1,17,399 క్యూసెక్కులకు చేరింది. ఈ నేపథ్యంలో కంచికచర్ల మండలం కీసర బ్రిడ్జి వద్ద వరద ఉధృతిని జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీ శా, పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, ఉమ్మడి క ృష? జిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం తో కలిసి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యక్షంగా పరిశీలించారు.

ఈ సందరరేగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ %--% "మున్నేరు నది పరివాహక ప్రాంత ప్రజలు ఈ రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలి. ఎగువ ప్రాంతాల నుంచి మరిన్ని నీటివిడుదలలు రావచ్చని అంచనా ఉన్నందున వరద ఉధృతి పెరిగే అవకాశం ఉంది. ప్రజలు తమ ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలి" అని సూచించారు. గత రాత్రి నుంచే అధికారులు మరియు సిబ్బంది వరద ప్రభావిత గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నారని పేర్కొన్నారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు అన్ని రకాల సదుపాయాలు %--% ఆహారం, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్, పరిశుభ్రత %--% ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉంచాలని ఆమె అధికారులకు ఆదేశించారు.

మున్నేరు నది పరివాహక ప్రాంతమంతా అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంగా పని చేస్తూ పరిస్థితిని అదుపులో ఉంచేందుకు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, కూటమి నేతలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# బాధితులకు భోజన సౌకర్యాలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 30** : తుఫాను ప్రభావం కారణంగా నీటి మునకకు గురి అయిన బాధితులకు భోజన సౌకర్యాలను కల్పించి మానవతా ద ృక్పథాన్ని చాటుకుంటున్నారు. బండిఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం చిన్నదేలాపురం గ్రామాలు తుఫాను ప్రభావం కారణంగా నీటి మునక కు గురై గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. చిన్నదేవలాపురం గ్రామ సర్పంచ్ ఆలేపాటి మధు గుండు గారి లింగేశ్వర రావు కంచర్ల చిన్న పుల్లయ్య తదితరులు బాధితులకు స్థానిక చర్చిలో భోజనాలను ఏర్పాటు చేశారు. కొత్తపేట మేదరి కాలనీ ఎస్సీ కాలనీ చెందిన ప్రజలకు ఆహార సదుపాయాలను సమకూర్చారు. గ్రామ సర్పంచ్ ఆలపాటి మధు ఆధ్వర్యంలో గ్రామంలో శానిటేషన్ పనులు చేపట్టారు.

## బస్సు ప్రమాద దుర్ఘటనలో మరణించిన , గాయపడిన వారికి రూ. 40 లక్షలు ఆర్థిక సాయం అందించిన వేమూరి కావేరి ట్రావెల్స్ యాజమాన్యం



**కర్నూలు, నంది పత్రిక.....** ఈ నెల 24వ తేదీన చిన్నటేకూరు సమీపంలో జరిగిన బస్సు ప్రమాద దురెటన బాధితులకు కావేరి ట్రావెల్స్ యాజమాన్యం రూ.40 లక్షలు ఆర్థిక సాయం అందజేశారు. గురువారం ఉదయం కలెక్టర్ ఛాంబర్ లో కావేరి ట్రావెల్స్ ప్రతినిధులు మంత్రి టి.జి భరత్ , జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి , ఎస్పీ విక్రాంత్ పాటిల్ ,జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సమక్షంలో బస్సు దురెటనలో మరణించిన మరియు గాయపడిన వారికి చెక్కు రూపంలో మంత్రికి అందజేశారు. చిన్నటేకూరు సమీపంలో ఈ నెల 24 న జరిగిన కావేరీ బస్సు దురెటన లో మరణించిన వారికి రెండు లక్షల రూపాయల చొప్పున 17 మంది పెద్దవారు , ఇద్దరు చిన్న పిల్లలు మొత్తం 19 మందికి రూ.38 లక్షలు , తీవ్రంగా గాయపడిన నలుగురు కి రూ.50 వేల చొప్పున మొత్తం 2 రెండు లక్షలు మొత్తం రూ.40 లక్షల చెక్కును అందచేశారు.

# నగర పౌరుల అరచేతిలో నగరపాలక సేవలు

## ప్రతి ఒక్కరూ పురమిత్ర యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి
## నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



**కర్నూలు నంది పత్రిక.....** నగర పౌరులు అరచేతిలో నగరపాలక సేవలు పొందవచ్చని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నగరాలు, పట్టణాల ప్రజల సౌకర్యార్థం, స్థానిక సమస్యలకు సులువుగా పరిష్కారం పొందేందుకు వీలుగా 'పురమిత్ర' యాప్‌ను రూపొందించిందని తెలిపారు. నగరపాలకకు సంబంధించిన సమస్త సేవలను కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, సులువుగా 'పురమిత్ర'లోనే సకల సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, ఇళ్లలో చెత్త సేకరణ, ఇంటి పన్ను చెల్లింపు, ప్రజారోగ్యం, దోమలు, కుక్కల బెడద, రహదారులపై గుంతలు వంటి మొత్తం 119 రకాల సేవలు పురమిత్ర యాప్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దీనిని ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని, అని టైప్ చేస్తే యాప్ లభిస్తుందని తెలిపారు. ఫిర్యాదులను టైప్ రూపంలోనూ లేదా వాయిస్ రూపంలోనూ పంపేందుకు అవకాశం ఉందని, సమస్య ఫోటో తీసి జతచేస్తే అది ఆటోమేటిక్‌గా ఏఐ సాంకేతికత ద్వారా సంబంధిత ప్రాంతానికి చెందిన అధికారికి చేరుతుందని వివరించారు. ఈ యాప్‌ను పౌరులందరు వెంటనే డౌన్లోడ్ చేసుకుని నగరపాలక సేవలు సులువుగా పొందాలని కమిషనర్ పిలుపునిచ్చారు. పరిశుభ్రత, తాగునీరు, లైటింగ్, డ్రైనేజీ సమస్యలు, రోడ్లపై గుంతలు వంటి అంశాలను ఈ యాప్ ద్వారా తెలియజేస్తే మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు.

# జిల్లాలో శానిటేషన్, పంట నష్టాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



### రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలి
### అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి
### జిల్లా తుఫాన్ ప్రత్యేక అధికారి కాంతీలాల్ దండే, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి తో కలిసి అధికారులతో టెలీకాన్ఫెరెన్స్ ద్వారా సమీక్షించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్

**ఏలూరుచీఫ్ బ్యూరో , అక్టోబర్, 30 నంది పత్రిక:** శానిటేషన్, పంట నష్టాల సేకరణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో తుఫాన్ అనంతరం సహాయక చర్యలపై రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపాల్ కార్యదర్శి మరియు తుఫాన్ సహాయక కార్యక్రమాల పర్యవేక్షణ జిల్లా ప్రత్యేక అధికారి కాంతిలాల్ దండే, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, తో కలిసి అధికారులతో మంత్రి టెలి కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తుఫాన్ అనంతరం భారీ వర్షాల కారణంగా వరద నీరు ఎక్కడా నిల్వ లేకుండా చూడాలన్నారు. జిల్లాలో ముఖ్యంగా గిరిజన, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో డ్రైన్లలో మురుగు నీరు లేకుండా పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీరు ఎక్కడా కలుషితం కాకుండా చూడాలని, ఎక్కడా అపరిశుభ్ర వాతావరణం లేకుండా బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలని, దోమలు పెరగకుండా ఫాగింగ్ చేయించాలన్నారు. అంటువ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా జిల్లాలోని రైతాంగం తీవ్రంగా నష్టపోయారని, పంట నష్టపోయిన ప్రతీ రైతు వివరాలు సేకరించాలన్నారు. వ్యవసాయం, ఉద్యానవనాలు, ఆక్వా సాగు రైతులు నష్టపోయారని, పంట నష్టాలను రైతువారీగా తీసుకుని నివేదిక సమర్పించాలన్నారు. తుఫాన్ కారణంగా దెబ్బతిన్న రోడ్లకు సంబంధించి స్వల్ప, దీరకాలిక మరమ్మతులపై వెంటనే నివేదిక సమర్పించాలని, స్వల్పకాలంలో చేయవలసిన రోడ్డు మరమ్మత్తు పనులను తుఫాన్ నిధుల నుండి వెంటనే చేపట్టాలన్నారు. ప్రజల రవాణా సౌకర్యాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రోడ్డు మరమ్మత్తు పనులను చేపట్టాలన్నారు. పెద్దస్థాయిలో చేయవలసిన రోడ్డు పనులపై ప్రభుత్వానికి వెంటనే ప్రతిపాదనలు పంపాలన్నారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓ లు అచ్యుత్ అంబరీష్, రమణ, వ్యవసాయ, ఉద్యానవనాలు, పశుసంవర్ధక, మత్స్య శాఖ, రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్, ట్రాన్స్కో, వైద్య ఆరోగ్య, తదితర శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, ప్రభృతులు పాల్గొన్నారు.



# మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జెసి

## పంట నష్టం అంచనా కార్యక్రమాన్ని రేపటిలోగా పూర్తి చేయాలి
## జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్



**చాగలమర్రి/ఆళ్లగడ్డ/నంద్యాల బ్యూరో , అక్టోబర్ 30, నంది పత్రిక:** జిల్లాలో మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు సంబంధించి గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ చాగలమర్రి, ఆళ్లగడ్డ మండలాలలో పంట నష్టం అంచనా ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ....జిల్లాలో మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రతి పంటలకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. నంద్యాల జిల్లాలోని ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనాను రేపటిలోగా పూర్తిచేసి నివేదిక జిల్లా ఉన్నతాధికారులకు పంపాలన్నారు. పంట నష్టం అంచనాకు సంబంధించి ఒక్క రైతు కూడా మిస్ కాకుండా జాగ్రత్తగా పకడ్బందీగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నష్టం అంచనా ఈజీగా నమోదు చేయవచ్చునని వ్యవసాయ అధికారులు ప్రతి రైతును సంప్రదించి ఆధార్ కార్డులు పరిశీలించి పంట నష్టం అంచనా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. మెంథా తుఫాన్ ప్రభావంతో పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని ఇందులో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ చాగలమర్రి మండలంలోని పుట్లూరు, నేలంపాడు, మరియు ఆళ్లగడ్డ మండలంలోని మిట్టపల్లి గ్రామంలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి సంబంధిత అధికారులకు పంట నష్టం అంచనా వేయడంలో తగు సూచనలు సలహాలు ఇస్తూ దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




# రైతుల సమస్యనుప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిబంధనల మేరకు న్యాయం జరిగేలా చేస్తాం



### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**తాడేపల్లిగూడెం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 30, నంది పత్రిక** పంట నష్టం అంచనాలను ప్రభుత్వానికి సమర్పించి, నిబంధనల మేరకు రైతులకు సహాయం అందించేలా క ృషి చేస్తానని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు

గురువారం తాడేపల్లిగూడెం మండలంలోని క ృష?య పాలెం, పెంటపాడు మండలంలోని రావిపాడు, గణపవరం మండలంలోని చిలకంపాడు గ్రామాలలో నేలకొరిగిన పంట పొలాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందరరేలో రైతులు తమ ఆవేదన తెలియజేసుకున్నారు. వేలాది ఎకరాల్లో పంట నష్ట పోయామని, ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉందని, పంట తయారైన తర్వాత యంత్రం ద్వారా కొయ్యడం సాధ్యం కాదని, మనుషుల ద్వారా కోయిస్తే చాలా ఖర్చు అవుతుందని వాపోయారు. సుమారు 40 శాతం దిగుబడిని కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సందరరేలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పందిస్తూ రైతులకు ధైర్యం చెప్పారు. మీ సమస్యను ప్రభుత్వం ద ృష్టి తీసుకెళ్లి నిబంధనల మేరకు న్యాయం జరిగేలా చూస్తామని తెలిపారు. ఎవరు అధైర్యపడవద్దని ప్రభుత్వం దీనిపై ఆలోచన చేసి సముచిత పరిష్కారం చేస్తుందన్నారు. రైతులు చాలా కష్టపడి పండించిన వరి నేలకొరగడంతో చాలా ఇబ్బంది పడుతున్నారని, కొంత పాలు పోసుకునే స్థితిలో ఉన్న వరి కంకులు అన్నీ కూడా భూమి మీద పడిపోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం పంట నష్టం వివరాలను వెంటనే సమర్పించాలని ఆదేశించడం జరిగిందని, ఈరోజు కూడా అగ్రికల్చర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ జిల్లా కలెక్టర్ లతో రివ్యూ చేయడం జరిగిందన్నారు. ఏదైతే ఎన్యూమరేషన్ చేయాల్సి ఉందో ఐదు రోజుల్లోగా పూర్తి చేసి సమర్పించాలని ఆదేశించడం జరిగిందన్నారు. ప్రతి వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది అందరూ కూడా ఇదే పనిలో నిమగ్నమై ఎన్యువరేషన్ చేస్తున్నారనీ, కచ్చితంగా మీ అందరికీ అవసరమైన మేర సహాయాన్ని అందించడానికి మన ముఖ్యమంత్రి, ప్రభుత్వం ముందు ఉంటుందని తెలియజేశారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ వాస్తవంగా తడిసిన ప్రతి గింజను కొనడానికి



ప్రభుత్వం సిద్ధంగా ఉందని, నేను ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడటం జరిగిందని తెలిపారు. కొనుగోలు సంబంధించిన ఏర్పాట్లు కూడా చేయమని వారు చెప్పారన్నారు. రైతులెవరు అధైర్య పడవద్దని, ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుంది అన్నారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు ప్రత్యేక స్థానం ఉందని, వారికి ఇబ్బంది కలిగినప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి తప్పకుండా తగు న్యాయం చేస్తారని రైతులకు భరోసా ఇచ్చారు ఈ సందరరేలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా సహకార శాఖ అధికారి మురళీక ృష?, తాడేపల్లిగూడెం స్పెషల్ ఆఫీసర్ జీవీకే మల్లికార్జునరావు, సివిల్ సప్లైస్ ఎండి ఎండి ఇబ్రహీం, తహసిల్దార్లు ఏం.సునీల్ కుమార్, రాజ రాజేశ్వరి, వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ చైర్ పర్సన్ ములగల శివ కేశవ, స్థానిక నాయకులు వలవల బాబ్జి, ఆకాశపు స్వామి, డాక్టర్ పద్మనాభుని మురళీమోహన్, రైతులు తదితరులు పాల్గొన్నారు. .





# ఎక్మోపై భువనేశ్వర్ నుంచి విశాఖ కిమ్స్ ఐకాన్ 500 కి.మీ. రోడ్డు ప్రయాణం

**భువనేశ్వర్ నుంచి విశాఖ కిమ్స్ ఐకాన్ ఆస్పత్రికి యువకుడు**
**అప్పటికే పలు అవయవాల వైఫల్యం**
**చికిత్స అనంతరం చూస్తే అడ్రినల్ గ్రంధిలో క్యాన్సర్ కణితి**
**దానివల్ల నియంత్రణ లేకుండా వస్తున్న అడ్రినలిన్**
**లాప్రోస్కోపిక్ పద్ధతిలో కణితి తొలగించిన వైద్యులు**
**అత్యాధునిక చికిత్సలతో 25 ఏళ్ల యువకుడికి ప్రాణదానం**




**విశాఖపట్నం నంది పత్రిక** ...ఎక్కడో ఒరిస్సాలోని భువనేశ్వర్‌లో ఉన్న యువకుడికి ఉన్నట్టుండి పలు అవయవాల వైఫల్యం సమస్య వచ్చింది. అక్కడి వైద్యులు ఏమీ చేయలేని పరిస్థితుల్లో కిమ్స్ ఐకాన్ ఆస్పత్రికి విషయం తెలిపారు. దాంతో డాక్టర్ ఎం. రవిక ృష? నేత ృత్వంలోని క్రిటికల్ కేర్ బ ృందం అక్కడకు వెళ్లి, ఆ 25 ఏళ్ల యువకుడికి ఎక్మో పెట్టి, రోడ్డు మార్గంలో అక్కడి నుంచి 500 కిలోమీటర్ల దూరంలో ఉన్న విశాఖకు తీసుకొచ్చారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను క్రిటికల్ కేర్, ఎక్మో విభాగం అధిపతి డాక్టర్ రవిక ృష? ఇలా తెలిపారు. 'ఈ రోగి ఒక ఇంజినీర్. అతడికి ఉన్నట్టుండి మెదడు, ఊపిరితిత్తులు, గుండె, మూత్రపిండాలు, కాలేయం.. ఇలా అన్ని అవయవాలూ విఫలం అయ్యాయి. భువనేశ్వర్‌లోని ఓ ఆస్పత్రి నుంచి కిమ్స్ ఐకాన్ ఆస్పత్రికి కబురు రావడంతో వెంటనే ఇక్కడినుంచి ప్రత్యేక ఎక్మో రిట్రీవల్ బ ృందం అక్కడకు బయల్దేరింది. వెళ్లగానే ఆ ఆస్పత్రిలోనే ఆ యువకుడికి ఎక్మో పెట్టాం. పోర్టబుల్ ఎక్మో కావడంతో అక్కడినుంచి ఆ మిషన్ ఉంచే 500 కిలోమీటర్లు రోడ్డు మార్గంలో తీసుకొచ్చాం. మధ్యలో ఒక్కసారి మాత్రం రక్తపరీక్షల కోసం తప్ప, మరెక్కడా ఆగలేదు. ఇక్కడకు రాగానే పరీక్షిస్తే.. ఆ యువకుడికి ఊపిరితిత్తులు గాయపడ్డాయని, కార్డియోజెనిక్ షాక్ వచ్చిందని, మెదడులో రక్తస్రావం అయ్యిందని, కాలేయం..మూత్రపిండాలు విఫలమయ్యాయని తెలిసింది. ఇంత దూరం పాటు తీసుకొచ్చి రోగిని కాపాడడం చాలా పెద్ద సమస్య. ముందుగానే ఎక్మో పెట్టి తీసుకురావడం అతడి ప్రాణాలను కాపాడడంలో మొదటి ముందడుగు అయ్యింది. దానివల్ల అతడికి అవయవాలు ఇంకా విఫలం కాకుండా ఆగాయి. ఇక్కడకు వచ్చిన తర్వాతే అసలు చికిత్స మొదలైంది. ముందుగా అతడికి నైట్రిక్ ఆక్సైడ్ ఇచ్చాం. అది మెదడులోకి వెళ్లకుండానే పనిచేస్తుంది. దీంతోపాటు అతడికి మెదడులో రక్తస్రావం కాకుండా ఉండేందుకు తగిన చికిత్స చేశాం. ఫలితంగా రోగి వెంటనే కోలుకోవడం మొదలైంది. ఐదు రోజులకల్లా రోగికి ఎక్మో సహా అన్నిరకాల పరికరాలూ తీసేశాం. ప్రాణాపాయం నుంచి అతడు బయటపడ్డాడు. ప్రధాన సమస్యలన్నీ తీరిన తర్వాత అప్పుడు పూర్తిస్థాయి పరీక్షలు చేస్తే.. రెండేళ్ల నుంచి అతడికి తీవ్రమైన ఆందోళన, చెమటలు పట్టడం లాంటి లక్షణాలున్నట్లు తెలిసింది. దాంతో.. అతడు ఫియోక్రోమోసైటోమా (పీఎంసీ) అనే అత్యంత అరుదైన, ప్రాణాంతకమైన సమస్య ఉన్నట్లు తెలిసింది. దానికి కారణం.. అడ్రినల్ గ్రంధిమీద ఏర్పడిన క్యాన్సర్ కణితి. ఈ కణితి వల్ల అతడికి చాలా ఎక్కువగా, నియంత్రణ లేకుండా అడ్రినలిన్ స్రవించడం మొదలైంది. అదికూడా అప్పుడప్పుడు మాత్రమే స్రవించడంతో ముందుగా దీనికి పరీక్షలు చేసినా నెగెటివ్ వచ్చింది. లక్షణాలు మాత్రం ఉన్నట్టుండి చాలా తీవ్రంగా వచ్చాయి. ముందుగా 9 రోజుల చికిత్స తర్వాత డిశ్చార్జి చేశాం. అతడిని సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీనారాయణ, ఎండోక్రినాలజిస్ట్ డాక్టర్ శ్రావణి తన్నా పరీక్షించారు. నాలుగు వారాల తర్వాత అతడికి లాప్రోస్కోపిక్ పద్ధతిలో కణితిని తొలగించారు. సీనియర్ ఎనస్థెటిస్టులు డాక్టర్ సోమరాజు, డాక్టర్ అప్పలరాజుల పర్యవేక్షణలో ఈ శస్త్రచికిత్స జరిగింది. అనంతరం పరీక్ష చేసినప్పుడు అది మొదటి దశ క్యాన్సర్ అని తేలింది. దాంతో ఇతర భాగాలకు అది విస్తరించలేదు.

ఎలాంటి కారణం లేకుండానే ఇలా బహుళ అవయవాల వైఫల్యం వస్తే ఎలాంటి అరుదైన సమస్యలు కారణం అవుతాయనడానికి ఈ కేసు నిదర్శనం. ఇలాంటి పరిస్థితుల్లో ఎక్మో పెట్టి చికిత్స చేయడానికి చాలా నైపుణ్యం కావాలి. ఒక రకంగా ఇందులో మెడికల్ డిటెక్టివ్ పని చేయాలి. ఎక్మో పెట్టిన తర్వాత రోగి వేగంగా కోలుకోవడం, కొన్ని మందులు అస్సలు పడకపోవడం లాంటివి ఇందులో కీలకంగా మారాయి. అందువల్ల అతడికి సాధారణ సెప్సిస్ కాకుండా అరుదైన ఎండోక్రైన్ అత్యవసర పరిస్థితి అయ్యి ఉంటుందని ఆలోచించాం. అప్పుడు అందించిన చికిత్సతో అతడు బాగా కోలుకున్నాడు" అని డాక్టర్ రవిక ృష? వివరించారు.

# పంటల నమోదులో నిక్కచ్చిగా వ్యవహరించండి - కలెక్టర్ ఆదేశం



**బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 30:** మొంత తుఫాను ప్రభావం కారణంగా నేలబారిపోయిన పంటల నమోదు కార్యక్రమాన్ని రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ అధికారులను ఆదేశించారు. గురువారం ఆత్మకూరు ప్రాంతంలో వరద ప్రభావ ప్రాంతాలను సందర్శించిన అనంతరం బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న సంత జూటూరు ఏ కోడూరు గ్రామాలలోని పంట పొలాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ముందుగా సంత జుట్టుకు చేరుకున్న కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. పంటల నమోదును ఆన్లైన్లో నమోదు చేయాలని ఈ అంశాన్ని రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని అక్కడ ఉన్న వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు. ఆన్లైన్ నమో ఆన్లైన్ నమోదు విషయంలో నిక్కచ్చిగా వ్యవహరించాలని కూడా ఆదేశించారు. పంట పొలాలకు వెళ్లి పరిశీలించి ఆన్లైన్లో నమోదు చేయాలంటే కష్ట సాధ్యంగా ఉంటుందని, నీటి మునక కారణంగా నష్టపోయిన రైతులందరికీ సమైక్యపరిచి పంట నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించినట్లుగా సమాచారం. రెండు రోజుల్లోగా పంట నమోదు చేయాలంటే కష్టసాధ్యంగా ఉంటుందని దీనికి మరింత గడువు పెంచాలని సంత జూటూరుకు చెందిన మహేశ్వర్ రెడ్డి అనే రైతు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం నుండి ఆదేశాలు వస్తే పంట నమోదుకు గడువు పెంచే అవకాశం ఉంటుందని కలెక్టర్ రైతుకు తెలిపారు. తర్వాత కలెక్టర్ రోడ్డు మార్గం గుండా ఏ కోడూరు గ్రామానికి చేరుకొని అక్కడ నీటిమనుకకు గురైన పంటలను పరిశీలించారు. నీటి మునకకు గురై అపారంగా నష్టపోయిన రైతుల పంటలు మాత్రమే ఆన్లైన్లో నమోదు చేయాలని పడిపోయిన పంటలకు మాత్రం నమోదు చేయవద్దని కలెక్టర్ అక్కడి అధికారులకు సూచించారు. సంత జుట్టు పికప్ ఆనకట్ట

వద్ద 150 సంవత్సరాల కిందట నిర్మించిన షట్టర్లు పూర్తిగా చెడిపోయాయని, వరదల సమయంలో మొ రాయిస్తున్నాయని, వాటిని బాగు చేయించాలని రైతులు విజ్ఞప్తి చేశారు. పార్నపల్లె సమీపంలో ఉన్న మద్దిలేరు వాగు కూడా ఆక్రమణల కారణంగా కుచించుకొని పోయిందని రైతులు కలెక్టర్ ద ృష్టికి తెచ్చారు. గతంలో 50 మీటర్ల వెడల్పు ఉన్న మద్దిలేరు కాలువ ప్రస్తుతం 10 మీటర్లు కూడా లేదని చిన్నపాటి వర్షాల కారణంగా నీళ్లు పొలాల గుండా ప్రవహించి రైతులు ఆర్థికంగా చితికి పోతున్నారని కూడా రైతులు కలెక్టర్ ద ృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ రైతులతో పేర్కొన్నారు.

# రైతులుపండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని లక్ష్యంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాము



జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**తాడేపల్లిగూడెం:చీఫ్ బ్యూరో అక్టోబర్ 30, నంది పత్రిక** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరకు ధాన్యాన్ని అమ్మడం ద్వారా లాభం పొందాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.ఠి గురువారం పెంటపాడు మండలం రావిపాడు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లో ఏర్పాటు చేసిన ఖరీఫ్ తొలి ధాన్యం కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించగా, ధాన్యములోడు లారీని రైస్ మిల్లుకు తరలించేందుకు స్థానిక శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని లక్ష్యంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోళ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులు ఎవరి వద్ద నష్టపోకుండా ప్రభుత్వం కల్పించిన గిట్టుబాటు ధరకే వారి ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. ఏ రైతు కూడా నాణ్యతా ప్రమాణాల ప్రకారము ఉన్న తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేదన్నారు. దళారులు లేక మధ్యవర్తులు మరియు మిల్లర్ల చేతిలో రైతులు నష్టపోకూడదన్నారు. ఈ-పంట నమోదు చేసుకొని, ఈకేవైసీ పూర్తి చేసుకున్న రైతుల వద్ద మాత్రమే ధాన్యము కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ధాన్యం విక్రయములో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ఫిర్యాదు చేయుటకు ప్రతి జిల్లా కేంద్రంలో, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, టోల్ ఫ్రీ నెంబర్ 1967 ను సంప్రదించవచ్చు అన్నారు. అలాగే జిల్లా స్థాయిలో జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్లు.. 8121676653, 18004251291 నందు సంప్రదించాలని తెలిపారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులకు ధాన్యం అమ్ముకోవడానికి పడే కష్టాలు తీరాయి అన్నారు. గతంలో ప్రభుత్వం సూచించిన, సుదూర ప్రాంతంలో ఉన్న మిల్లులకే ధాన్యాన్ని తోలవలసి వచ్చేదని నేడు ఆ పరిస్థితి లేదన్నారు. రైతులకే పూర్తి స్వేచ్ఛ మా ప్రభుత్వం మా కల్పించిందన్నారు. దాన్ని కొనుగోలు చాలా పారదర్శకంగా కూటమి ప్రభుత్వం చేపట్టిందని, రైతులు ఆర్ఎస్కేల ద్వారా ధాన్యాన్ని అమ్మి లాభ పడాలని కోరారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో తొలి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, త్వరలో పంట కోతకు వచ్చిన అన్ని ప్రదేశాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు. రైతు, తాము అమ్మ దలచిన ధాన్యమును వాట్స్ యాప్ ద్వారా కూడ షెడ్యూల్ చేసుకోవచ్చన్నారు. ఎందుకు రైతు తమ వాట్స్ యాప్ ద్వారా నెం: 7337359375 కు హాయ్ అని పంపి ఏ తేదీన అమ్ముతారు షెడ్యూల్ చేసుకోవచ్చన్నారు. అంతే కాకుండా దీనిలో తమ అభిప్రాయమును కూడా తెలియజేయవచ్చు అన్నారు. ఆర్ ఎస్ కే నందు గల టెక్నికల్ సిబ్బంది ధాన్యం నాణ్యతను పరిశీలించుటకు రైతు కల్లం వద్దకే వచ్చి నాణ్యతను పరిశీలించి, వారు ఏ రోజు వస్తారో కూపన్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని, రైతులు ఆర్ఎస్ కే కి వచ్చిన సందర్భంలో కల్పించగా కూపన్ ను తీసుకురావాలని తెలిపారు. భారత ప్రభుత్వము నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలను అనుసరించి రైతు సేవా కేంద్రం వద్ద గల ధాన్యం కొనుగోలు సిబ్బంది ఐదు నాణ్యతా ప్రమాణ పరీక్షలను అంటే వ్యర్థ పదార్థాలు, రంగు మారిన, కుచించుకుపోయిన, తక్కువశ్రేణి గింజలు లేదా కేళీలు, తేమ పరీక్ష నిర్వహించి నాణ్యతా ప్రమాణాలకు లోబడి ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అలా లేని పక్షంలో రైతులు తమ ధాన్యాన్ని నాణ్యతా ప్రమాణాలకు లోబడే విధంగా మెరుగుపరచి సిద్ధం చేసుకొని తీసుకురావాలన్నారు.చివరిగా ఆర్ఎస్కేలు వద్ద ధాన్యం కొనుగోలులో రైతులకు అవసరమైన సమాచారం ఉన్న కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా సహకార శాఖ అధికారి మురళీక ృష?, తాడేపల్లిగూడెం స్పెషల్ ఆఫీసర్ జీవీకే మల్లికార్జునరావు, సివిల్ సప్లైస్ ఎం.డి ఎండి ఇబ్రహీం, తహసిల్దార్లు రాజరాజేశ్వరి, వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ ఛైర్పర్సన్ ముళ్లగల శివ కేశవ, స్థానిక నాయకులు వలవల బాబ్జీ, ఆకాశపు స్వామి, డాక్టర్ వుప్పునాథుని మురళీమోహన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.





# సాఫీగా సాగిన సాదారణ కౌన్సిల్ సమావేశం.



**బేతంచెర్ల అక్టోబర్ 30 ( నంది పత్రిక ).** బేతంచెర్ల నగర పంచాయితి కార్యాలయం నందు గురువారం నగర పంచాయితి చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి అధ్యక్షతన సాదారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది.నగర పంచాయితి కమీషనర్ డి. హరిప్రసాద్ ఈ సమావేశంలో బేతంచెర్ల పట్టణ అభివ ృద్ధి కొరకు,పలు అంశాలను కౌన్సిల్ ముందు ప్రవేశ పెట్టడం జరిగింది.హాజరైన కౌన్సిలర్లు పలు సమస్యలపై నగర పంచాయితి సంబంధిత అధికారులను రోడ్లు, డ్రైనేజీలపై వివరణలతో పాటు, గతంలో తీర్మానించిన పనులు పూర్తి చేయడం లేదని, పట్టణ శివారులో గల సిద్ధప్ప గుడి దగ్గర నుండి బల పాల పల్లె రోడ్, డ్రైవర్స్ కాలనీ, అల్లా బకాష్ దర్గా తదితర ఏరియాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని,వీధులలో ఏర్పాటు చేసిన వీధిలైట్లు వెలుగుట లేదని, వర్షాలతో మట్టితో నిండిన కాలువలను వెంటనే శుభ్ర పరచాలని అధికారులకు తెలిపారు. అలాగే ఉర్దూ స్కూల్ వెనుక భాగాన, కొలుముల పల్లె రోడ్ సమీపంలో ఉన్న మార్కెట్ యార్డులో, మౌలిక వసతులు కల్పించి, ప్రాహరీ గోడ నిర్మించాలని, రైల్వే గేట్ (బేతంచెర్ల టూ బనగానపల్లె రోడ్) ప్రక్కన ఉన్న, స్మశాన వాటిక దుర్గంధ వాసన వేద జల్లుతుందని, కంపచెట్లతో నిండిపోయిందని సభ ద ృష్టికి కౌన్సిలర్లు తీసుకు వచ్చారు.నగర పంచాయితి కార్మికులకు పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలన్నారు.భవన నిర్మాణ కార్మికులకు ఇసుకను అందుబాటులోకి తీసుకు రావాలన్నారు.వీటిపై కమిషనర్ హరిప్రసాద్ మాట్లాడుతూ కౌన్సిలర్ల సూచనలను వెంటనే ఆచరణ లోకి తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో ప్రవేశపెట్టిన నగర పంచాయితీ అభివ ృద్ధి పనుల కొరకు, కౌన్సిల్ ఆమోదము కోరగా, కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. ఈ సర్వ సభ్య సమావేశంలో పోలూరు ఆది లక్ష్మి, నంద్యాల కుమారి, విజయలక్ష్మి,ఫర్వీన్, ఎంగమ్మ,సుశీలమ్మ, శకుంతల,నాగజ్యోతి,మహేశ్వరి,హుసేనమ్మ,ముబీనా,చింతనాగిరెడ్డి,ఇబ్రహీం,మధు, రామాంజనేయులు,రామ్‌గోపాల్,రామాంజి,కోఅప్షన్‌సభ్యుడుఎల్లయ్య,నగరపంచాయితిసిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 30, నంది పత్రిక :-** నేడు(శుక్రవారం) ఉదయం 11 గంటలకు మున్సిపల్ ఆఫీస్ నందు గల కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ సాధారణ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింతుందని మున్సిపల్ కమిషర్ శేసన్న గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిలర్ లు, మున్సిపల్ కార్యాలయం లోని అన్ని శాఖల అధికారులు పాల్గొంటరన్నారు.

# ఏప్రిల్ నాటికి మున్సిపల్ భవనం పూర్తి చేయాలి

## నూతన కార్యాలయ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి టీజీ భరత్



**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నూతన కార్యాలయ నిర్మాణ పనులను కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత మున్సిపల్ కార్యాలయం చిన్నదిగా, ఇరుకుగా ఉన్నందువల్ల పరిపాలనా సౌకర్యాన్ని మెరుగుపరచడంతో, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కొత్త భవనం తక్షణం పూర్తి చేయాల్సిన అవసరముందని మంత్రి చెప్పారు. రూ.28 కోట్లతో ఈ భవనాన్ని చేపడుతున్నామని, సుమారు 50% పనులు పూర్తయ్యాయని పేర్కొన్నారు. భవనం 3 అంతస్తులుగా ఉండగా, పూర్తి విస్తీర్ణం సుమారు 3.12 ఎకరాలు ఉందన్నారు. ఇటీవలే తొలి బిల్లులు మంజూరు చేయించానని, ఇక పనులలో ఆలస్యం జరగకుండా వీలైనంత వేగంగా పనులను పూర్తి చేస్తామన్నారు.కమిషనర్ పి.విశ్వనాథ్ మాట్లాడుతూ .. పెరిగిన జనాభాకు అనుగుణంగా పాత కార్యాలయం లేనందువల్ల నూతన కార్యాలయాన్ని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజాసౌకర్య ద ృష్టిలో పెట్టుకొని నిర్మాణ పనులను నాణ్యతతో వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామన్నారు. అలాగే పాత మున్సిపల్ కార్యాలయాన్ని త్వరలో వెంకటరమణ కాలనీ వద్ద ఉన్న ఫ్రైడే ఫ్లాట్స్‌కు తరలించి పాత భవనాన్ని కూల్చడం జరుగుతుందని వెల్లడించారు.కార్యక్రమంలో మేనేజర్ ఎన్.చిన్నరాముడు, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ గిరిరాజ్, టిపిఈ ఖాసిం వలి, కార్పొరేటర్ కురువ పరమేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ మద్దులేటి స్వామి ముడుపులు కానుకల హుండీ లెక్కింపు.





**బేతంచెర్ల అక్టోబర్ 30 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ పొలిమేరలలో వెలసిన శ్రీ మద్దులేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు శ్రీ స్వామి అమ్మ వారికి,భక్తులు సమర్పించిన ముడుపులు కానుకల హుండీ లెక్కింపు గురువారం నిర్వహించడం జరిగినది. ఉప కమీషనర్ %ఉ% దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం.రామాంజనేయులు, నంద్యాల జిల్లా దేవాదయ శాఖ అధికారి ఎస్. మోహన్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమము నిర్వహించారు. 12/8/2025 నుండి 29/10/2025 వరకు అంటే 79 రోజులకు గాను 44 లక్షల 87 వేల 441 రూపాయలు నగదు రూపేణా, 8 గ్రాముల 50 మిల్లి గ్రాముల బంగారం, 1 కేజీ 50 గ్రాముల వెండి వచ్చినది. అలాగే నిత్య అన్న దాన సత్రం హుండీ లెక్కింపు ద్వారా 44 వేల 506 రూపాయలు నగదు రూపేణా సమకూరినది.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో బేతంచెర్ల పట్టణానికి చెందిన బాలాజీ సేవా సమితి సభ్యులు, మరియు డోన్ పట్టణానికి చెందిన శ్రీ మద్దులేటి స్వామి సేవా సమితి సభ్యులు, వాసవి సేవా సమితి సభ్యులు, %ఉ% అమ్మ వారి శాల సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



# పంటలు నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలి...

## ఏపీ రైతు సంఘం నేతలు.. రైతుల పొలాల్లో పర్యటించిన రైతు సంఘం ప్రతినిధి బృందం..

నంద్యాల బ్యూరో, అక్టోబర్ 30, నంది పత్రిక:- అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రతినిధి బ ృందం పర్యటించి నష్టపోయిన పంటల వివరాలు నాయకులు రైతులను అడిగి తెలుసుకున్నారు.గురువారం వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ని ప్రతినిధి బ ృందం విస్త ృత పర్యటన చేపట్టారు.నంద్యాల, పాణ్యం, గోస్పాడు మండలాల్లో కానాల, తొగర్చేడు, పుసలూరు, మిట్నాల, తేలపురి, పసులపాడు, గోస్పాడు గ్రామాల్లో పర్యటించిన నాయకులతో రైతులు తమ బాధలను చెప్పుకున్నారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన పంట పండిస్తే తీరా పంట చేతికి వచ్చే దశలో అకాల తుఫాన్ లు వచ్చి అపార నష్టాన్ని మిగిలించిందని, పెట్టుబడి కోసం చేసిన అప్పులు ఎలా చెల్లించాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నామని రైతులు తమ ఆవేదనను నాయకుల ముందు వెళ్లగక్కారు. పాలకులు తమను ఆదుకుంటారని గంపెడు ఆశలతో ఎదురుచూస్తున్నామని నాయకులతో అన్నారు. ఒక ఎకరాకు 35 వేల నుండి 40 వేల వరకు పెట్టుబడి పెట్టామని, 18 బస్తాల వరి ధాన్యం కౌలుకు తీసుకున్నామని, తీరా పంట చేతికి వచ్చే దశలో అధిక వర్షం వల్ల పంట అంతా నేలపాలై మోకాళ్ళ లోతు పొలాల్లోనీళ్లు పారుతున్నాయని కానాల గ్రామానికి చెందిన కౌలు రైతులు మాలి భాష, జి నారాయణస్వామి లు తమ ఆవేదనను వెళ్లగక్కారు. పొలాల్లో మొక్కజొన్న పంట నేల పాలు కావడమే కాకుండా పోసిన తర్వాత కల్లాలలో కూడా తడిసిపోయి, రంగు మారి, మొలకెత్తి మొక్కజొన్న పంట నష్టపోయామని, మిరప పంటలో నీళ్లు అధికమై చనిపోతున్నాయని, ఈ మధ్యనే విత్తనంవేసిన పప్పు శనగ, జొన్న పంటలు మొలక దశలోనే నీళ్లు నిలబడి చనిపోవడం వల్ల తీవ్రంగా నష్టపోయామని నాయకుల ముందు వాపోయారు.



### అకాల వర్షాలతో దెబ్బతిన్నరైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి...

ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి.రామ చంద్రుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం .నరసింహ నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసరెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సిపిఎం నాయకులు చెన్నయ్య, కరిముల్లా లు మాట్లాడుతూ జిల్లాలో వరుసగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఖరీఫ్ సీజన్లో వేసిన మొక్కజొన్న ,వరి, మిరప, పత్తి పంటలు పూర్తిగా చేతికి వచ్చే దశలో నష్టపోవడం వల్ల రైతులందరికీ తీవ్రమైన నష్టం వాటిల్లిందన్నారు. అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అన్ని గ్రామాల్లో పంటలు వేసి నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు నలభై వేల రూపాయలు నష్టపరిహారంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. పంటల బీమా వర్తింపు చేయాలని,కౌలు రైతులందరికీ కూడా నష్టపరిహారం, బీమా వర్తింపజేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. వర్షానికి తడిసి, మొలకెత్తి నష్టపోయిన మొక్కజొన్నలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అంతంత మాత్రం ఉన్న పంటల ఉత్పత్తులను తక్షణమే కొనుగోలు చేయడానికి అన్ని మండల కేంద్రాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వాలు ప్రకటించిన మద్దతు ధరలు అమలు చేసి, రైతుల వద్ద ఉన్న మొత్తం పంటలను అన్నింటిని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతాంగానికి న్యాయం చేయాలని వారు కోరారు. అలాగే తెల్లపురి వద్ద గత మూడు రోజుల నుండి కుందూ నది బ్రిడ్జి పైన నీళ్లు పారుతుండడంతో రాకపోకలు ఆగిపోయి ప్రజలు ఇబ్బంది పడుతున్నారనీ, కుందూ నది కి ఇరువైపులా ఉన్న గ్రామాల్లో పంట పొలాలన్నీ తీవ్రంగా నష్టపోయారని, రాబోయే రోజుల్లో నైనా కుందూ పరివాహ ప్రాంతా రైతులకు శాశ్వత పరిష్కారం చేసేందుకు కృషి చేయాలని, తెల్లపురి వద్ద కొత్త బ్రిడ్జి నిర్మించాలని కోరారు.

## ఉచిత వైద్య శిబిరం



బండి ఆత్మకూరు నంది పత్రిక అక్టోబర్ 30: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారాయణపురం చిన్నదేవలాపురం గ్రామాలలో గురువారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యాధికారులు దినేష్ కుమార్ హేమంతా సమీరా ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మంతా తుఫాను ప్రభావం కారణంగా నారాయణపురం చిన్నదేవలాపురం గ్రామాలు నీటి మునక కు గురై ఇప్పుడిప్పుడే తే రుకుంటున్నాయి. ఇలాంటి పరిస్థితులలో గ్రామాలలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందరరేగా ప్రజలకు ఆరోగ్య పరీక్షలను చేపట్టారు. ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని వైద్యాధికారులు సూచించారు. తాగునీటిని కాచి వడబోసి తాగాలని సూచిస్తూ శానిటేషన్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ స్వర?, హెల్త్ అసిస్టెంట్లు మోహన్ నాయక్ అరుణ జ్యోతి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## స్మారక సభను జయప్రదం చేయండి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



కర్నూలు నంది పత్రిక.... నవంబర్ 6వ తేదీన కర్నూల్ నగరంలో జరుగు నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50 ఏళ్ల అమరత్వ స్మారక సభను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నంద్యాల జిల్లా కార్యదర్శి నరసింహులు, నగర కార్యదర్శి వెంకటస్వామి పిలుపునిచ్చారు. కర్నూల్ నగరంలో కలెక్టర్ కార్యాలయం నందు మీడియా రూమ్ దగ్గర అమరవీరుల స్మారక సభ గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది. ఈ సందరరేగా వై. నరసింహులు,వెంకటస్వామి, పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కె. భాస్కర్ మాట్లాడుతూ 1975 నవంబర్ 5వ తేదీన ఎమర్జెన్సీ కాలంలో మాజీ ఎమ్మెల్సీ నీలం రామచంద్రయ్య, పీ డీ ఎస్ యూ నిర్మాత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ ను విజయవాడ రైల్వే స్టేషన్లో పట్టుకొని ఖమ్మం జిల్లా చీకటి గండ్ల అడవులలో కాల్చి చంపారు. వారి అమ ృత్వానికి నేటికీ 50 ఏళ్ల అవుతున్న సందరరేగా కర్నూల్ నగరంలో ప్రభుత్వ డైవర్ అసోసియేషన్ హాల్ నందు స్మారక సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. కామ్రేడ్ నీలం రామచంద్రయ్య స్వగ్రామం బొల్లవరం గ్రామం, కర్నూలు జిల్లా వాసి టీచర్ ఎమ్మెల్సీగా ఉన్నాడని అన్నారు. ఈ నేపథ్యంలో దేశంలో తీవ్ర మితవాద శక్తులు ఫాసిస్ట్ శక్తులు బలపడుతున్న నేపథ్యంలో వామపక్ష ప్రజాతంత్ర ఉద్యమాలు బలపడవలసిన అవసరం ఉందని అన్నారు. దేశంలో మోడీ ఫాసిస్ట్ పాలన అడుగుజాడల్లో ఏపీ రాష్ట్ర ప్రభుత్వం పాలన ఉందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటానికి సిద్ధం కావాలని ఈ సందరరేగా పిలుపునిచ్చారు. ఈ స్మారక సభకు ప్రజలు ప్రజాసామికవాదులు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకులీ సంఘం నాయకులు నీలం జగన్, రాజు, ఐ ఎఫ్ టి యూ జిల్లా నాయకులు తిరుపాల్, నారాయణ, తిమ్మప్ప, పీ డీ ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, ఆది మొదలైన వారు పాల్గొన్నారు.

## బెల్లగోడు కాలువ పూడిక తీయకాపోవడం వలనే పంట కాలువలు తెగిపోవడం- పట్టించుకోని ఇరిగేషన్ అధికారులు సిపిఐ

### ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం రంగసముద్రం చెరువుకు నీళ్లు శూన్యం సిపిఐ ఆగ్రహం



పోరుమామిళ్ల అక్టోబర్30 (నంది పత్రిక): పోరుమామిళ్ల శివారులో మలకత్తువ దగ్గర బెల్లగోడి కాలువ, ద్వారా రంగసముద్రం, చెరువుకు నీరు వెళ్లకుండా పూడిక తీయకపోవడం, తూములకు అడ్డుకట్ట మట్టి వేయడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్,మండల కార్యదర్శి రవికుమార్, సహాయ కార్యదర్శి కేశవ లు అధికారులపై ఆగ్రహం చెందారు. ఈ సందరరేగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ మొంథ తుఫాను కారణంగా పోరుమామిళ్ల చెరువు నుండి వరద నీరు మల్లకతువ చేరి కిందికి ప్రవహించే క్రమంలో అధికారులకు నిర్లక్ష్యానికి నిదర్శనం మారింది.పంటకాలువకు అడ్డు కట్టను వేయడం వలన పంట కాలువ తెగి పొలాల పైకి రాళ్లు మట్టి వెళ్లడం జరిగింది కనుక బెల్లగోడి కాలువ పూడిక తీసి ఉంటే ఈరోజు రాష్ట్రంలో ఉన్న చెరువులన్నీ నిండిన. రంగసముద్రం చెరువులోకి బెల్లగోడి కాలు ద్వారా నీరు వెళ్లకుండాపోయిన పరిస్థితి ఏర్పడినది. రంగసముద్రం చెరువు కేవలం కంపచెట్లకు, చెరువు ఆక్రమణలకు తప్ప ఎలాంటి ఉపయోగం లేని పరిస్థితి కనుక వెంటనే ఇరిగేషన్ అధికారులు స్పందించి బెల్లగోడి కాలువను పూర్తిగా మల్లకత్తవనుండి రంగసముద్రం చెరువు వరకు పంట కాలువపూడిక ,ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించి కాలువ ఆక్రమణలను, అరికట్టి ప్రజలకు రైతులకు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరుమామిళ్ల మండల సమితిగా తెలియజేస్తున్నాం లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధ ృతం చేసి కంప చెట్లు, పూడిక తొలగించే వరకు రిలే దీక్షలు చేపడతామని సిపిఐ నాయకులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పేరయ్య, నాయబ్, ప్రసాద్, హసన్ పాల్గొన్నారు

## మొంథా తుఫాన్ విజయగాథలు..

### ప్రత్యేక అభినందనలు అందుకున్న రెవెన్యూ, పోలీస్, ఎన్ డి ఆర్ ఎఫ్, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 30, నంది పత్రిక మొంథా తుఫాన్ నేపథ్యంలో ఒక్క ప్రాణ నష్టం కూడా జరగకూడదు అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు తూచా తప్పకుండా పాటించడంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి క ృషి ఫలించింది... జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పశ్చిమగోదావరి జిల్లాలోని 18 కిలోమీటర్ల మేర వున్న తీర ప్రాంతంలో తుఫాను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు చేపట్టిన విస్త ృత ఏర్పాట్లు మధ్య రెవిన్యూ, పోలీస్, ఎన్ డి ఆర్ ఎఫ్, వైద్య శాఖలు జిల్లాకు మంచి తుఫాన్ విజయాన్ని అందజేశాయి అనడంలో సందేహంలేదు .. మొంథా తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ సతాలీతాలనిచ్చింది.. తీవ్ర తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అప్రమత్తత చర్యల్లో తలములకైన ఆర్డిఓ దాసిరాజుకు జిల్లా కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ నుండి ఒక పోన్ కాల్ రావడం వెంటనే వారు స్పందించడం పెద్ద ప్రమాదమే తప్పింది అనడంలో సందేహం లేదు. 28వ తేదీ అర్ధరాత్రి సుమారు 2.30 గంటల సమయంలో నరసాపురం మండలం చిన్నమైన వానిలంక నల్లిక్రిక్ వద్ద రహదారికి గండిపడి ఉధ ృతంగా ప్రవహిస్తున్నదని, నల్లిక్రిక్ ను అనుకుని పెద్ద ఎత్తున సాగు చేస్తున్న ఆక్వా చెరువుల వద్ద పనిచేస్తున్న 6 మంది పనివారు ప్రమాద స్థాయిలో వరద మధ్యలో చిక్కుకున్నారు కాపాడండి అనేది ఫోన్ కాల్ సారాంశం.. వెంటనే స్పందించిన నరసాపురం ఆర్డీవో ఎన్డీఆర్ఎఫ్ బ ృందాన్ని తీసుకొని నల్లిక్రిక్ ప్రాంతానికి చేరుకుని చిమ్మ చీకటి, ఎటు చూసినా భారీ నీటి ప్రవాహం వెంటనే సహాయక చర్యలు ప్రారంభించి ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది సుమారు ఒక గంట శ్రమించి 6 మంది ప్రాణాలను కాపాడడం చాలా అభినందనీయం అన్నారు జిల్లా కలెక్టర్. ఈ సందరరేలో నరసాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కూడా నల్లిక్రిక్ వద్ద ఉన్నారు.

తుఫాన్ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో 24 గంటలు పనిచేసిన ప్రభుత్వ ఆసుపత్రులు, పీహెచ్సీలు, సిహెచ్సిలలో చికిత్స అందించి పాముకాట్లకు గురైన 9 మంది ప్రాణాలను కాపాడారు. తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు సర్పాలు వేరు వేరు ప్రాంతాల్లో తొమ్మిది మందిని కాటు వేయడం వారికి సకాలంలో విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది పాము కాటుకు విరుగుడు ఇంజక్షన్ అందజేసి వైద్యం అందించడంతో వారి ప్రాణాలను రక్షించగలిగారు. పంపన జయరాజు (13), ఇ.భరణి కుమారి (31) లకు భీమవరం ఏరియా హాస్పిటల్ లో, కే.చిట్టిబాబు (22) కు కాళ్ల పీహెచ్సీలో, యు.నాగ భాస్కరరావు (48)కు తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో, పి.ప్రవీణ్ కుమార్ (26) కు ఏరియా హాస్పిటల్ పాలకొల్లులో, అందే భాను కుమార్ (16)కు ఏరియా హాస్పిటల్ నరసాపురంలో, జి.అశోక్ (28)కు పెనుగొండ సిహెచ్సిలో, పి.దుర్గయ్య (21), యు. కోటేశ్వరరావు (45)లకు ఆచంట సిహెచ్సీలలో వైద్యం అందించి ప్రాణాలను కాపాడడం జరిగింది తుఫాన్ లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేయడం కారణంగా పశ్చిమగోదావరి జిల్లాలో 15 మంది ప్రాణాలను కాపాడుకోగలిగామని ఆయా శాఖలకు, ఎన్ డి ఆర్ ఎఫ్ బ ృందానికి ప్రత్యేక క ృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

## మండలతహసీల్దార్ అఫీస్ కు మౌలిక వసతులు కల్పించాలి.



బేతంచెర్ల అక్టోబర్ 30 ( నందిపత్రిక ). బేతంచెర్ల మండల తహసీల్దార్ కార్యాలయంలో మౌళిక వసతులు కల్పించాలని తహసీల్దార్ నాగమణికి విద్యార్థి సంఘల అద్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. అనంతరం రాయలసీమ విద్యార్థి ఫెడరేషన్ (అర్విఎఫ్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాయలసీమ రవీంద్రనాథ్, ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ ఫెడరేషన్(ఎపి ఎస్ ఎఫ్) జిల్లా అధ్యక్షులు నాగ సురేంద్ర యాదవ్, ప్రగతిశీల విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయ్యన్న లు మాట్లాడుతూ, బేతంచేర్ల మండలంలోని తహసీల్దార్ కార్యాలయ కు మౌలిక వసతులు కల్పించాలని,అలాగే త్రాగు నీరు,టాయిలెట్స్, ప్రహరీ గోడ, కూర్చోవడానికి చైర్స్ కల్పించాలని, అంతేకాకుండా ప్రభుత్వ మండల తహసీల్దార్ కార్యాలయం నకు రోజుకు అనేక మంది ప్రజలు వ్యవసాయ పత్రాలు, కుల ధ్రువీ కరణ, ఆధాయపత్రాల కోసం, తదితర పనులమీద వస్తున్న నేపథ్యంలో,రైతులు తహసీల్దార్ కార్యాలయం నకు రోజుకు సుమారుగా పదుల సంఖ్యలోను, ప్రజలు, మహిళలు, వ్ర ృద్ధులు వస్తూ ఉంటారు.అయితే తహసీల్దార్ కార్యాలయం లో ఎలాంటి మౌలిక సదుపాయాలు గాని వసతులు గాని లేవు అని అన్నారు. పై విషయాలపై స్పందించిన తహసీల్దార్ నాగమణి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా చుసుకంటాం అని, వేంటనే ప్రజలకు త్రాగునీరు వసతి ఏర్పాటు చేశారు. అలాగే త్వరలో ప్రజలకు కుర్చీలు, టాయిలెట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, శివరామ్, శివక ృష?, యుగంధర్,తదితరులు పాల్గొన్నారు.

## మొంథా దాటికి దెబ్బతిన్న రోడ్డు పంటలు

### -పంటపొలాల్లో నిలిచిన నీరు

### -నీటిమునిగిన పంటలు





కొత్తపల్లి - నంది పత్రిక : అల్పపీడన ప్రభావంతో మోందా తుఫాన్ దాటికి సోమవారం రాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు అధిక వర్షాలు కురిసాయి. ఈ తుఫాన్ దాటికి రోడ్లు, రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. రోడ్లు ఎక్కడ చూసిన గుంతలుపడి అందులో నీళ్ళు నిలిచి ఆటోలు, మోటారు బైకులు వెళ్లేందులకు తీవ్ర ఇబ్బందులం - పడుతున్నారు. దుద్యాల సమీపంలో రోడ్డుపైకి విద్యుత్ స్థంబం వాలిపోయింది. ఇంకా రోడ్లపై నీరు ప్రవహిస్తున్నాయి. మండలంలో ఖరీఫ్ సీజన్ కు ఎక్కువగా 6500 ఎకరాల్లో మొక్కజొన్న పంటలను సాగుచేసుకున్నారు. ఇంకా సగంకు పై పంటలు పొరాల్లోనే ఉండి వర్షానికి దెబ్బతింటున్నాయి. పత్తి పొలాల్లో నీరునిలిచి చనిపోతున్నాయి. వరి పంటలుకూడా నీటమునిగి కంకిమొత్తం దెబ్బతింటుందని రైతన్నలు వాపోతున్నారు. పొలాలపై వర్షపునీరు పారి కంకులు నల్లగా మారుతున్నాయని అన్నదాతాలు ఆందోళన పడుతున్నారు. ఇంకా వాగులు వంకలు పారుతుండడంతో పంటపొలాల్లో నీరు ఇంకా పోవడంలేదు. దెబ్బతిన్న పంటలను సర్వే చేయించి ప్రభుత్వం నష్టపయోరం అందించాలని రైతులు కోరుతున్నారు.

## అధిక వర్షాలకు గొర్రెలు మృతి

### -35గొర్రెలు మృతిచెందినట్లు వెల్లడించిన వైద్యుడు అశోక్ కుమార్



కొత్తపల్లి - నంది పత్రిక : రెండు రోజులు ఎడతెరిపిలేకుండా కురిసిన అధిక వర్షాలకు మండలంలోని కొత్తమాడుగుల సమీపంలో అటవీప్లాంటేషన్ ప్రాంతంలో జడ్డువారిపల్లె ఎదురుపాడు గ్రామాలకు చెందిన రైతుల గొర్రెలు మ ృతిచెందిన విషయం అలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ గ్రామాలకు చెందిన గొర్రెల కాపరులు కొత్తమాడుగుల సమీపంలో ఆటవీ మొక్కలు పెంచే ప్రాంతంలో అక్కడే ఉంటూ మేపుకుంటున్నారు. అయితే మోంథా తుఫాన్ ప్రభావంతో వర్షాలు పడుతుండడంతో అక్కడే ఉన్నారు. అయితే వర్షాలు అధికం కావడంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు రావడంతో గొర్రెలు బుధవారం తెల్లవారుజామున మ ృతి చెందాయి. ఈ విషయంపై దుద్యాల పశు వైద్యాధికారి అశోక్ కుమార్ను వివరణ కోరగా గొర్రెలు వాతారణమార్పు. అధికవర్షాలకు తట్టుకోలేక మ ృతిచెందాయని గురువారం తెలిపారు. ఎదురుపాడుకు చెందిన బెండెపు వెంకటేశ్వర్లు 2, ఎన్.ప్రసాద్బాబు 1. జడ్డువారిపల్లె గ్రామానికి చెందిన జి.మధుకిషోర్కి 4. బి. లింగస్వామి 10, జి. బలదాముడు 8. జి. పరశురాముడు 4. కె. రంగస్వామి 4, కె.శేషన్న 1. జి.స్వామికి చెందిన 1 గొర్రెలు మ ృతిచెందినట్లు చెప్పారు. మొత్తం 35 గొర్రెలు మ ృతి చెందినట్లు చెప్పారు. అధిక వర్షాల పట్ల గొర్రెల కాపరులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.

# తుపాన్ లోను వైద్యం అందించిన వైద్యులు

### -వైద్యాధికారులు విజయేంద్ర, జబ్బీరు

కొత్తపల్లి - నంది పత్రిక : మొంథా తుఫాన్ కారణంగా కొత్తపల్లి మండలం చుట్టూ వాగులు వంకలు ఉద ృతంగా ప్రవహించి రాకపోకలకు అంతరాయం కలిగించింది. అయితే బుధవారం రాత్రి 10 గంటలు దాటిన తర్వాత పాములపాడు మండలం చెలిమిల గ్రామానికి చెందిన సహాయం అనే వ్యక్తికి శ్వాస తీసుకోవడం ఇబ్బందికరంగా మారింది. దీంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో కొత్తపల్లిలో ఉన్న అంబులెన్స్ సంఘటనా స్థలానికి చేరుకొని శ్వాస తీసుకోవడంలో, అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న వ్యక్తిని అంబులెన్స్ లో ఎక్కించుకొని వాగులు వంకలు ఉండడంతో ఉన్నత వైద్య కోసం ఎక్కడికి వెళ్లలేక కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావడం జరిగింది. అక్కడే ఉన్న గోకవరం వైద్యాధికారి విజయేంద్ర ఎర్రమఠం వైద్యాధికారి జబ్బీర్ స్పందించి అతనికి కావలసిన ఆక్సిజన్ ను పెడుతూ వైద్య సేవలు చేయడం జరిగింది. వైద్యశాలలోనే రాత్రంతా వైద్య సేవలు చేస్తూ గురువారం ఉదయం అతని ఆరోగ్యం బాగా ఉండడంతో అతన్ని ఇంటికి పంపించారు. గత మూడు రోజుల నుంచి కురిసిన భారీ వర్షాల కారణంగా కొత్తపల్లి మండలం నుంచి రవాణా మొత్తం బంద్ కావడం జరిగింది. స్థానికంగానే ఉంటూ వైద్య సేవలు అందించిన వైద్యాధికారులను పలువురు ప్రశంసలు కురిపించారు. కొత్తపల్లి మండల వైద్యులు 24 గంటలు అందుబాటులో ఉంటూ పేదలకు వైద్యం చేయడమే లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నారు.





# జిల్లాలో భారీగా పంట నష్టం..

**ప్రాథమిక అంచనా వేసిన జిల్లా అధికార యంత్రాంగం..**

**98,325 ఎకరాల్లో పంట నష్టం..**

**ప్రధానంగా మొక్కజొన్న, వరి పంట కు దెబ్బ...**

**ప్రభుత్వానికి నివేదికలు పంపామన్న జిల్లా కలెక్టర్...**

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 30, నంది పత్రిక:-** మొంథా తుపాన్ ఎఫెక్ట్ తో నంద్యాల జిల్లాలో భారీగా భారీగా కురిసిన వర్షాలు వలన జన జీవనం స్థంభించి పోయింది. అలాగే ఈ తుపాన్ తో నంద్యాల, బండి ఆత్మకూర్, గడివేముల, పాణ్యం, మహానంది, బనగానపల్లె, నందికొట్కూరు, జూపాడు బంగ్లా, ఆళ్లగడ్డ, చాగలమర్రి, సిరివేళ్ల, రుద్రవరం, గోస్పాడు, ఆత్మకూర్, పాములపాడు, వెలుగోడు, ఔక్, కోయిలకుంట్ల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, సంజామల వంటి మండలల్లో పంట నష్టం జరిగినట్లు జిల్లా అధికార యంత్రాంగం ప్రాథమికంగా అంచనా వేసింది. మొంథా తుపాన్ తో ఈ నెల 28 వ తేదీ నుండి 29 వ తేదీ మధ్యాహ్నం వరకు కురిసిన వర్షం వలన జిల్లాలో 21 మండలాల్లో 47067 మంది రైతుల పంట పొలాలు బాగా దెబ్బతిన్నాయి. తుపాన్ తగ్గినప్పటికి కుందూ నంది కి 25 వేల క్యూసెక్కుల నీటి ఉధ ృతి పెరగడంతో కుందూ నది పరివాహక ప్రాంతలలో పంటలకు బాగా ఎఫెక్ట్ పడింది. అందులో ప్రధానంగా మొక్క జొన్న, వరి పంటలు బాగా దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న పంటల వివరాలు ఇలా ఉన్నాయి. మొక్కజొన్న 46,515 ఎకరాల్లో దెబ్బతినగా, వరి 44,868.75 ఎకరాల్లోను దెబ్బతిన్నట్లు వ్యవసాయ అధికారులు ప్రాథమికంగా అంచనా వేసినట్లు సమాచారం. అలాగే కంది 2,615 ఎకరాల్లోను, మినుము 1923.77 ఎకరాల్లో, పచ్చ పెసర 13 ఏకాల్లో, పత్తి 1,365 ఎకరాల్లో,పొగాకు725 ఎకరాల్లో, సోయభిన్ 300 ఎకరాల్లోను మొత్తం 98,325 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు అంచనా వేశారు. జిల్లాలో ఎక్కువగా మొక్క జొన్నను కోసి అరబెట్టుకున్న రైతుకు మొంథా తుపాన్ శాపంగా మారింది. మొక్కజొన్న రైతు ఆశలను అడియశాలకు గురి చేసింది.



**1866 ఎకరాల్లో ఉద్యాన పంటలు దెబ్బ..** ఉద్యాన పంటలు 1866 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు ఉద్యాన శాఖ అధికారులు ప్రాథమిక అంచనా వేశారు. అందులో అనియన్ 1122.5 ఎకరాల్లోను, పప్పాయి 165 ఎకరాల్లోను, టమోటా 25 ఎకరాల్లోను, పూలు 82.5 ఎకరాల్లో, మిరప 462.5ఎకరాల్లో దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. దెబ్బ తిన్న పంటలను ప్రాథమికంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు.

## డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలి

### డిడిసి కమిటీ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 30, నంది పత్రిక:** డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా ఇవ్వాలనిజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ జిల్లాలో ఉన్న అన్ని నెట్వర్క్ ఆసుపత్రులకు సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చాంబర్ నందు డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ స్కీం గురించి వైద్యాధికారులతో డిడిసి(జిల్లా డిసిప్లెనరీ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం వైద్య అభివ ృద్ధికి అధిక నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగులకు అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలన్నారు. ఇకనుంచి ఎన్టీఆర్ వైద్య సేవ కింద రోగుల నుంచి ఎలాంటి డబ్బులు వసూలు చేయరాదని అన్ని వైద్య సేవలు ఉచితంగా చేయాలన్నారు. అలా చేయని యెడల పదింతల వరకు అపరాధ రుసు విధించడం తోపాటు ఆసుపత్రి లైసెన్సు రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఏ ఆసుపత్రులు అయితే గ్రీవెన్స్ ఉన్నాయో ఆ ఆసుపత్రులకు అపరాధ రుసుం విధించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా కన్సల్టేషన్ చార్జీలు, ఇన్వెస్టిగేషన్ కు, ఎమర్జెన్సీ సేవలు పూర్తి ఉచితంగా అందించాలన్నారు. ఈ సందరరేగా ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ వైద్య సేవ కింద పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించేటట్లు చూడాలని డిఎంహెచ్వోను కోరారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ ఓ.లలిత, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ వై.రూపేంద్ర నాథ్ రెడ్డి, జిల్లా మేనేజర్ ఆర్ శ్రీధర్ గ్రీవెన్స్ ఉన్న నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాల కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యం, కందిపప్పు, పంచదార, బంగాళదుంపలు, ఉల్లిపాయలు ఒక్కొక్క కేజీ చొప్పున, పామ్ ఆయిల్ ఒక లీటర్ చొప్పున మొత్తం కిట్ ల పంపిణీ నేటి నుండి ప్రారంభం

**తుఫాను బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టిందని, ప్రజలు, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టం చేశారు.**

**తాడేపల్లిగూడెం చీఫ్ బ్యూరో అక్టోబర్ 30 నంది పత్రిక** గురువారం పెంటపాడు మండలం రావిపాడులో వరద బాధితులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ చేతుల మీదుగా బియ్యం, నిత్యవసర వస్తువుల కిట్లను అందజేయడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మొంథా తుఫాన్ నేపథ్యంలో గత ఐదు రోజులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి చివరి స్థాయి అధికారి వరకు తుఫాన్ పనులలో పూర్తిగా నిమగ్నమయ్యారని, ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తత చేయడంతో పాటు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు శాయశక్తుల క ృషి చేస్తారన్నారు. ప్రాణా నష్టం లేకపోయినా కొంతమేర ఆస్తి నష్టం, పెద్ద మొత్తంలో వరి పంట నష్టం జరిగిందన్నారు. రైతులు శ్రమించి పండించిన వరి పొట్ట దశలోనే నేలకు ఒరిగిపోవడం చాలా నష్టాన్ని మిగిల్చిందన్నారు. ప్రజలు జిల్లా యంత్రాంగం సూచనలు పాటిస్తూ సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తుఫాను బాధితులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవడానికి ముందు ఉందని, నేలకొరిగిన పంట పొలాల ఎన్యూమరేషన్ కూడా యుద్ధ ప్రాతిపదికన చేపట్టడం జరిగిందన్నారు. తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మన రాష్ట్ర ముఖ్యమంత్రి, మన ఉప ముఖ్యమంత్రి తుఫాన్ ముందస్తు హెచ్చరికలతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకొని ప్రజలను సురక్షితంగా తుఫాను గండం నుండి గట్టెక్కించినందుకు అందరి తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. రైతులు ఏ విధమైన ఆందోళన చెందవద్దని, తడిసిన ప్రతి గింజను కొనుగోలుకు ప్రభుత్వం మద్దతు ఇస్తుందని తెలిపారు. పంట నష్టం ఎన్యూమరేషన్ పూర్తిగా గానే ప్రభుత్వానికి ప్రతిపాదించిన తర్వాత రైతులకు మేలు చేసేలా ఒక నిర?యం ఉంటుందన్నారు. ఇది రైతుల పక్షపాత ప్రభుత్వమని రైతులకు ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు లేకుండా తగిన న్యాయం చేస్తామన్నారు. ఈ సందరరేలో తుఫాను ప్రభావిత ప్రాంతాల 11 కుటుంబాలకు ఒక్కో



కుటుంబానికి 25 కేజీల చొప్పున బియ్యం, కందిపప్పు, పంచదార, బంగాళదుంపలు, ఉల్లిపాయలు ఒక్కొక్క కేజీ చొప్పున, పామ్ ఆయిల్ ఒక లీటర్ చొప్పున మొత్తం కిట్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తాడేపల్లిగూడెం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా సహకార శాఖ అధికారి మురళీకృష?, తాడేపల్లిగూడెం స్పెషల్ ఆఫీసర్ జీవీకే మల్లికార్జునరావు, సివిల్ సప్లైస్ ఎం.డి ఎండి ఇబ్రహీం, తహసిల్దార్లు రాజరాజేశ్వరి, వ్యవసాయ శాఖ అధికారులు, సొసైటీ చైర్ పర్సన్ ములగల శివ కేశవ, స్థానిక నాయకులు వలవల బాబ్జి, ఆకాశపు స్వామి, డాక్టర్ పద్మనాభుని మురళీమోహన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మోప్మా రీ సోర్స్ పర్సన్స్ తో సమావేశం.

### -హాజరైన మోప్మా ప్రాజెక్ట్ డైరక్టర్ వెంకట దాసు.



**బేతంచెర్ల అక్టోబర్ 30 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణంలోని నగర పంచాయతి కార్యాలయం నందు కమీషనర్ హరిప్రసాద్ అధ్యక్షత న బేతంచెర్ల యుఎల్ బి పరిధిలోని మెప్మా రిసోర్స్ పర్సన్స్(ఆర్ పఎస్ ) తో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట దాసు ప్రధాన అతిథిగా హాజరై,పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమాల అమలు, స్వయం సహాయక సంఘాల పురోగతి, పీఎం స్వానిది డిఐజిఐ లక్ష్మీ పీఎం సూర్యఘర్, స్ట్రీట్ వెండార్స్, హెూమ్ స్టే మరియు తృప్తి కాంటీన్ మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల పై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వెంకట దాసు మాట్లాడుతూ,పట్టణ స్థాయిలో మెప్మా ద్వారా పేద కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపరచడం, మహిళల సాధికారతను బలోపేతం చేయడం ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి ఆర్ పి తన పరిధిలోని ఎసహెచ్ జి లతో నిరంతరం ఫీల్డ్ విజిట్స్ నిర్వహించి, బ్యాంక్ లింకేజ్, రుణ చెల్లింపులు, మరియు కొత్త వ్యాపారావకాశాల ప్రోత్సాహంపై ద ృష్టి పెట్టాలని సూచించారు. అలాగే, పీఎం స్వానిది 2.0, పథకాలలో పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పూర్తి చేయాలని, అన్ని బ ృందాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరి ప్రసాద్, నగర పంచాయితీ సిబ్బంది మేనేజర్ సువర? లక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్ మధు కుమార్,టౌన్ మిషన్ కోఆర్డినేటర్ శ్రీ ఎన్.సూర్యనారాయణ, సీవో ఇద్రుస్,డఓ సువర?, ఆర్పీలు, తదితరులు పాల్గొన్నారు.

## కాలువ మరమ్మతులు సంతోషకరం కానీ చెత్త రోడ్డు పైకి ప్రజల ఆగ్రహం






**పోరుమామిళ్ల, కడప జిల్లా ( నంది పత్రిక):** పోరుమామిళ్ల మండలంలోని మేజర్ పంచాయతీ పరిధిలోని సచివాలయం%--%3 ముందు ఉన్న రహదారి ప్రస్తుతం ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. మూల వీధి నుండి చెక్పోస్ట్ వరకు (మెయిన్ రోడ్డు దాకా) వెళ్లే ఈ రహదారి పక్కన ఉన్న పంటకాలు వలను ఇటీవల మరమ్మ తులు చేయడం సంతోషకరమని స్థానికులు తెలిపారు. అయితే కాలువల నుండి తీసిన మట్టి, చెత్త రోడ్డుపైనే వదిలేయడంతో వాహనాలు ప్రయాణించడానికి తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయి. రహదారి పూర్తిగా బురదతో నిండిపోయి ఉండటంతో పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు, ఉద్యోగులు, వ ృద్ధులు రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడినపుడు ఈ రహదారి బురదమయమై జారిపడే ప్రమాదం ఎక్కువగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పోరుమామిళ్ల మండల జనసేన నాయకుడు శ్రీరామ్ శెట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ ౧"ప్రజలు ప్రతిరోజూ ఉపయోగించే ఈ రహదారి శుభ్రంగా ఉంచడం అధికారుల ప్రాధాన్యత కావాలి. వెంటనే చర్యలు తీసుకుని రోడ్డుపైన ఉన్న చెత్త, మట్టి తొలగించాలి. వాహన రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలి" అని డిమాండ్ చేశారు. అతను ప్రజల తరపున అధికారులను విజ్ఞప్తి చేస్తూ, "రహదారి సుందరీకరణ, నీరు నిల్వ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామస్థాయిలో శుభ్రత కార్యక్రమాలు కూడా చేపట్టాలి" అని సూచించారు.

## పాలకుల నిర్లక్ష్యమే ప్రజల కష్టాలకు కారణం సిపిఎం విమర్శ



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 30. (నంది పత్రిక ):** నంద్యాల పట్టణంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు వరదలు వచ్చిన ప్రతిసారి భయాందోళనకు గురికావడం జరుగుతుందని గతంలో సిపిఎం పార్టీగా 72 గంటల దీక్ష చేసిన అనంతరం అప్పటి ప్రజాప్రతినిధులు ప్రభుత్వం ద్వారా 100 కోట్లు విడుదల చేసిన నేటి వరకు చామకాలువ,కుందూ నది, మద్దిలేరు వాగుల వెంట రక్షణ గోడను నిర్మించకపోవడం వలన ప్రభుత్వం నిధులను వెనక్కి తీసుకోవడం జరిగిందని అప్పటి పాలకుల నిర్లక్ష్యం, నేటి పాలకుల నిర్లక్ష్యం వలన ప్రజలకు వరదలు వచ్చిన ప్రతిసారి కష్టాలు తప్పడం లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి టి రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ నాగరాజు సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహులు,కే మహమ్మద్ గౌస్,సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు అన్నారు. నంద్యాల పట్టణంలో మొంతా తుఫాను ప్రభావం వలన లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయని వాటిని పరిశీలించేందుకు సిపిఎం బ ృందం గా వెళ్లడం జరిగిందని,బయటి పేట, వైఎస్ఆర్ నగర్,శ్యామ్ నగర్, హరిజన పేట, విశ్వ నగర్, ఎన్జీవోస్ కాలనీ,సిపిఎం ఆఫీస్ ఏరియా, మంగలి పేట, చామకాలువ చుట్టూ ఉన్న ప్రాంతాలను పర్యటించడం జరిగింది. మొంతా తుఫాను ప్రభావం భారీగా ఉందని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేసిన నంద్యాల పట్టణ మున్సిపల్ అధికారులు మాత్రం ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంలో నిర్లక్ష్యం వహించడం వలన లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బందులకు గురవడం జరిగిందని,లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయకపోవడం ప్రభుత్వ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వహించడం జరిగిందని, ఇళ్లలోకి నీరు చేరిన తర్వాత పర్యవేక్షణ చేయడం తప్ప ఏమి చేయలేకపోయారని అన్నారు. ప్రజల కష్టాలకు కారణం అధికారులు ప్రజాప్రతినిధులే అని అన్నారు. ఇప్పటికే ఇళ్లలోకి నీరు చేరి నష్టపోయిన ప్రతి కుటుంబానికి నిత్యవసర వస్తువులు,సరుకులతో పాటు పదివేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి



వచ్చేందుకు ఎన్నికల మేనిఫెస్టోలో చామకాలువ, కుందు నది, మద్దిలేరు వాగు ల వెంట రక్షణ గోడను నిర్మిస్తామని హామీనిచ్చి గెలిచి నంద్యాల అభివ ృద్ధి కోసం ఏమాత్రం కృషి చేయకుండా కేవలం షాప్ ల ఓపెనింగ్ లకు, ఏ కార్యక్రమమైనా ముఖ్య అతిథిగా వెళ్లడం తప్ప నంద్యాల పట్టణంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఏమిటి వాటిని ఏ విధంగా పరిష్కారం చేయాలనే ఆలోచన మంత్రి ఫరూక్ గారు చేయడం లేదని మున్సిపల్ అధికారులతో ఇప్పటికైనా చర్చించి లోతట్టు ప్రాంతాల ప్రజలను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా రాబోయే కాలంలో వరద ముప్పు నుంచి నంద్యాలను కాపాడేందుకు రక్షణ గోడను నిర్మించాలని, చామకాలువ పూడికను తీయాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీగా ప్రజలను కదిలించి పోరాటాలను ఉద ృతం చేస్తామని హెచ్చరించారు.

## మొంథా తుఫాన్ ప్రభావం పంట నష్టపోయిన రైతులకు తక్షణ నష్టపరిహారం ఇవ్వాలని సిపిఐ డిమాండ్

**కలసపాడు, అక్టోబర్ 30 ( నంది పత్రిక):** మొంథా తుఫాన్ ప్రభావంతో కలసపాడు మండలంలో విస్తారంగా పంటలు దెబ్బతిన్నాయి. ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరి, మొక్కజొన్న, టమోటా, మిర్చి పంటలు నీటమునిగిపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కలసపాడు సిపిఐ మండల కార్యదర్శి గుడిమే సునీల్ కుమార్ మాట్లాడుతూ ౧ "ప్రతి ఎకరాకు సరైన నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి" అని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా పిడుగుపల్లె గ్రామానికి చెందిన రైతులు టమోటా పంటలో భారీ నష్టాన్ని చవిచూశారు. ఒక్కో ఎకరాకు సుమారు లక్ష రూపాయల వ్యయంతో సాగు చేసిన ఎనిమిది ఎకరాల టమోటా పంట మొత్తం నీటిపాలైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రామాపురం, తంబళ్లపల్లె, సింగరాయపల్లె, తెల్లపాడు, బ్రాహ్మణపల్లె, రాజుపాలెం, పుల్లారెడ్డిపల్లె, ముదిరెడ్డిపల్లె, లింగారెడ్డిపల్లెలలో కూడా వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కొన్నిచోట్ల మొక్కజొన్న మొలకలు తడిసి పాడవుతున్నాయి. రైతుల ఈ దుస్థితి పట్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి తగిన నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ నాయకులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.






## తుఫాన్ వలన పడిపోయిన బిల్డింగులు మాకు నిర్మించండి మహాప్రభు.

**శ్రీ అవధూత కాశినాయన,అక్టోబర్ 30(నంది పత్రిక):** కాశినాయన మండలంలో పలుచోట్ల పూరి గుడిసెలు మరియు పాత బిల్డింగులు కూలిపోవడం జరిగింది. రెవిన్యూ సిబ్బంది వచ్చి ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వారికి తెలియజేయడం జరిగింది. వరి కుంట్ల దిగువఎస్సీ కాలనీకి చెందిన కొన్ని కుటుంబాలు పాత బిల్డింగ్ లో నివాసం చేయుచుండగా ప్రస్తుతం కురిసిన తుఫాను ప్రభావం వలన వరికుంట్ల మరియమ్మ .భర్త పేరు. పెద్ద గురయ్యా మరియు వరికుంట్ల చిన్నప్ప. తండ్రి . సంటయ్య. వరి కుంట్ల పోలమ్మ. భర్త . సభ స్టీన్. వరికుంట్ల బాలమ్మ. భర్త. చిన్నయ్య. వరికుంట్ల జయన్న. తండ్రి. సెంటయ్య.మరి కొంతమంది పాత ఇల్లు పడిపోయే స్థితిలో ఉండగా వెంటనే రెవిన్యూ సిబ్బందికి తెలియజేయగా వారి సిబ్బంది వీఆర్వో జాస్మిన్ వచ్చి పరామర్శించి ప్రభుత్వం తరఫున వచ్చే ప్రతి పథకం మీకు వర్దింప చేస్తానని ఆమె తెలియజేశారు. వారిని వేరే స్థలమునకు పంపించడం జరిగింది. మరియు నష్టపోయిన మాకు త్వరలో ప్రభుత్వం తరఫున నూతన గ ృహములను ఏర్పాటు చేసి మాకు తగు న్యాయం చేస్తారని బాధితులు వాపోతున్నారు. ప్రతి దినం కూలి పని చేసుకుని జీవించే వారము ఇప్పుడు ఈ తుపాను వల్ల మా ఇంటిని పోగొట్టుకున్నాము అని వారు మరియు ఆ గ్రామ ప్రజలు లబోది బోమంటున్నారు .దయ ఉంచి పై అధికారులు మాకుత్వరలోతగు న్యాయం చేస్తారని కోరుచున్నాము.



## తుఫాను వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించి నివేదిక ఇవ్వండి -ఆర్డిఓ



**పాములపాడు అక్టోబర్ 30 (నంది పత్రిక)-:** తుఫాను వల్ల దెబ్బతిన్న పంటలను పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు పంపించాలని ఆత్మకు ఆర్డిఓ నాగజ్యోతి అన్నారు గురువారం పాములపాడు మండలం చెలిమెల్ల గ్రామం నందు మెంథా వరద వలన దెబ్బతిన్న వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ నందు అన్నీ మండలములలో కలెక్టర్, నంద్యాల వారి ఆదేశాలమేరకు దెబ్బతిన్న పంటల వివరములను ప్రతి గ్రామం నందు సంబంధిత అగ్రికల్చర్ అసిస్టెంట్, వి. ఆర్. ఓ లు దెబ్బతిన్న పంటల వివరములను నమోదు చేసి తహశీల్దార్ ద్వారా ఆర్. డి. ఓ కు నివేదిక పంపవలేనని అగ్రికల్చర్ అధికారికి, తహశీల్దార్, అగ్రికల్చర్ అసిస్టెంట్, వి. ఆర్. ఓ లును ఆదేశించారు. ఈ కార్యక్రమం నందు అగ్రికల్చర్ అధికారి, పాములపాడు, వి. ఆర్. ఓ, చెలిమెల్ల మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ చెలిమెల్ల పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## బనగానపల్లెలో వైసిపి రచ్చబండ కోటి సంతకాల సేకరణ



**బనగానపల్లె అక్టోబర్ 30 నంది పత్రిక** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్ పార్టీ చేపడుతున్న కోటి సంతకాల సేకరణ రచ్చబండకార్యక్రమము గురువారము వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణం సహస్ర ట్రేడర్స్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వము మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలనే నిర?యం వల్ల పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరమవుతున్నారని ఈ చర్యను మనమంతా వ్యతిరేకిస్తున్నాం అని మీరంతా మద్దతు తెలపాలని ప్రజలతో అన్నారు. అనంతరం సంతకాలు సేకరించారు ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండలం వైయస్సార్ పార్టీ అధ్యక్షుడు సన్నల జనార్ధన్ రెడ్డి, సిద్ధంరెడ్డి రామ్మోహన్ రెడ్డి,అంబటి రవికుమార్ రెడ్డి, అత్తర్ జాహిద్ హుస్సేన్,అబ్దుల్ ఫైజ్,తోట బుచ్చిరెడ్డి, జిల్లెళ్ళ శంకర్ రెడ్డి,అనిల్,పాపిరెడ్డి సుదర్శన్ రెడ్డి,పాపిరెడ్డి రామసుబ్బారెడ్డి,దేవుడు,చక్రవర్తి సాదక్ ,గౌండా నాగరాజు,శ్రీనివాస నాయక్,నీలి శ్రీనివాసులు, ఎర్రగుడి రామసుబ్బారెడ్డి,బండి బ్రహ్మానందరెడ్డి, జి .టి వెంకటరామిరెడ్డి, క్రిషా?,సూరిబాబు,ఆకుల జస్వంత్ రెడ్డి, అలిసేన్,జగదీశ్వర్ రెడ్డి,ఈసారి శ్రీను,కటికవానికుంట మోహన్ రెడ్డి,మెట్టుపల్లె రమణ, మద్దయ్య,దస్తగిరి, గౌస్ పీర్,యూనిస్, అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ.



**రుద్రవరం ప్రతినిధి అక్టోబరు 30 (నంది పత్రిక):** మండలంలోని నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిపిఎమ్ఓ, ఎన్ హెచ్ ఎం అండ్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ కార్యక్రమాల ప్రగతిని రివ్యూ చేశారు. ఎన్సిడిసిడి 4.0 మరియు ఆర్ బి ఎస్ కే స్కూల్ అండ్ అంగనవాడి పిల్లల స్క్రీనింగ్ మెరుగుపరచవలననిమరియు సైక్లోనూ వల్ల వర్షములు విపరీతంగా వచ్చినందువలన ప్రజలకు కలుషిత నీటి వల్ల వచ్చు వ్యాధులను గురించి దోమ కాటు వల్ల వచ్చు వ్యాధులనివారణ చర్యల గురించి ప్రజలకు అవగాహన కల్పించవలెనని సూచించారు. పీహెచ్సీ ఐ ఎల్ ఆర్ లేబర్ రూము పరిశీలించారు. ఈ హెచ్ ఆర్ ప్రగతిని రివ్యూ చేశారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి బాబు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రూ 2400 మొక్కజొన్న పంట కొనుగోలు చేయాలి......

### బిజెపి ఎంపీటీసీ భగవాన్



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 30 (నంది పత్రిక):** కేంద్ర ప్రభుత్వము ప్రకటించిన రూ 2400 లతో మొక్కజొన్న పంటను ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రుద్రవరం మండలం లోని కోటకొండ బిజెపిఎంపీటీసీ భగవాన్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మండలంలోని కోటకొండ గ్రామ సమీపంలో రైతులు రోడ్లపై ఆరబెట్టిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో మొక్క జొన్న రైతులు అధికంగా నంద్యాల జిల్లాలో పండిస్తారు. వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.మొక్క జొన్న ఇతనల్ హైడ్రోజన్ కు మద్యం తయారీకి చేపలకు కోళ్ల ఫోరమ్ కి ఎక్కువగా వాడతారన్నారు. అందువల్ల మొక్కజొన్న పంటకు మంచి గిరాకీ ఉంటుందన్నారు.ఇక్కడ దళారులు వర్షాలకు మొక్కజొన్న కు ఫంగస్ మరియు మొలకెత్తినై అని మరి తక్కువకు అడుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ 2400 తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పటు చేసి పంటను కొనుగోలు చేయాలన్నారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం -ఎమ్మెల్యే



**పాములపాడు అక్టోబర్ 30 (నంది పత్రిక)**-నందికొట్కూరు శాసన సభ్యులుగిత్త జయసూర్య అన్నారు గురువారం సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారుఎర్రగూడూరు గ్రామం జగిలి లక్ష్మి 175000/- రూపాయలు రుద్రవరం గ్రామానికి చెందిన నారాయణ గౌడ్ సంబంధించిన 49 838/- చేక్కును ఆంధ్రప్రదేశ్ ముఖ్య పాములపాడు కన్వినర్ రవీంద్ర రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి చెల్లె హరినాథ్ రెడ్డి సమక్షంలో అందజేశారు ఈ కార్యక్రమం లో మండల నాయకులు మరియు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు

## తన పిల్లలు చిత్రసీమలోకి వస్తారనుకోలేదు తుక్కమ్ ప్రారంభోత్సవంలో మోహన్ లాల్

తన పిల్లలు సినిమాల్లోకి వస్తారని తానెప్పుడూ అనుకోలేదని ప్రముఖ నటుడు,దాదాసాహెబ్ ఫాల్కె అవార్డు గ్రహీత మోహన్‌లాల్ అన్నారు. కెరీర్ విషయంలో వారికి స్వేచ్ఛ ఇచ్చానని తెలిపారు. 'తుడక్కమ్' ప్రారంభోత్సవ వేడుకలో మాట్లాడారు. తానూ ఊహించని రీతిలోనే ఇండస్ట్రీలోకి వచ్చానంటూ నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. తన కూతురు విస్మయ నటిస్తున్న తొలి సినిమానే 'తుడక్కమ్'. '2018' మూవీ ఫేమ్ జూడ్ ఆంథోనీ జోసెఫ్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది. వేడుకనుద్దేశించి మోహన్‌లాల్ మాట్లాడుతూ.. 'సినిమాల్లో నటించాలని నేను కోరుకోలేదు. నేను నటుడిని కావడం విధి. గత 48 ఏళ్లుగా ప్రేక్షకులు నన్ను ఆదరిస్తున్నారు. వారి వల్లే నేనీ స్థాయిలో ఉన్నా. నా పిల్లల విషయానికొస్తే వారికంటూ కొన్ని లక్ష్యాలున్నాయి. వారి అభిప్రాయాలను గౌరవించేవాడిని. సినిమాల్లో నటించడం అనుకున్నంత సులువు కాదు. కానీ, విస్మయ నటిని కావాలని నిశ్చయించుకోవడంతో ఆమెకు కావాల్సిన సపోర్ట్ ఇచ్చాం.

## నేడు జపమాలమాత మహోత్సవం..

### ప్రధానార్చకులుగా హాజరవుతున్న కర్నూలు డయాసిస్ బిషప్ గోరంట్ల జ్వాన్నేస్

### అందరికీ అహ్వానం పలికిన చర్చిఫాదర్ కె.ప్రతాపరెడ్డి



**కర్నూలు నంది పత్రిక.....** నేడు(శుక్రవారం) కర్నూలు నగరంలో నిర్వహించే జపమాల మాత పండుగలో అందరూ పాల్గొనాలని, జపమాలమాత దీవెనలు పొందాలని లూర్ధుమాత కథిడ్రల్ చర్చి ఫాదర్ కె.ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చెక్ పోస్ట్ నందుగల లూర్ధుమాత కథిడ్రల్ ఆవరణలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మరియమాతను జపమాలమాత అనికూడా అంటారన్నారు. అక్టోబర్ మాసమంతా మరియమాత స్వరూపంతో ప్రతి ఇల్లు గ ృహ సందర్శన నిర్వహించామన్నారు. చివరి రోజైన శుక్రవారం సాయంత్రం స్థానిక సి.క్యాంప్ సెంటర్ నుండి చెక్ పోస్ట్ మీదుగా లూర్ధుమాత కథిడ్రల్ వరకు మరియమాత పల్లకీ ఊరేగింపు ఉంటుందన్నారు. అనంతరం చర్చిలో నిర్వహించే ప్రత్యేక ప్రార్ధనలకు కర్నూలు డయాసిస్ బిషప్ గోరంట్ల జ్వాన్నేస్ ప్రధానార్చ కులుగా హాజరవుతారన్నారు. ఈ సందర్భంగా ఆయన జపమాలమాత గొప్పతనాన్ని, త్యాగని రతిని వివరిస్తారన్నారు. అనంతరం వచ్చిన భక్తులందరికీ విందు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట అసిస్టెంట్ ఫాదర్ రాజశేఖర్, సిస్టర్లు పాల్గొన్నారు.

## ఎఐఎస్ఎఫ్ బస్సు జాతాను జయప్రదం చేయండి.

### ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆపాలి

### నంద్యాల జిల్లాలో అగ్రికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

### రాయలసీమ యూనివర్సిటీ అనుబంధంగా సంస్థ నంద్యాల జిల్లా లో ఏర్పాటు చేయాలి



**బేతంచెర్ల అక్టోబర్ 30 ( బేతంచెర్ల అక్టోబర్ 30 ( నందిపత్రిక ).** రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొం టున్న విద్యారంగ సమస్యలను పరిష్కరిం చాలని రాష్ట్రవ్యాప్తంగా ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈనెల 22న ఇచ్ఛాపురంలో ప్రారంభమైన బస్సు జాతా, నవంబర్ నెల 7,8, 9 తేదీల్లో బస్సు జాత, నంద్యాల జిల్లాలో ప్రవేశించడం జరుగుతుంది కావున విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని బస్సు యాత్రను జయప్రదం చేయాలని, బేతంచెర్ల పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి యన్న.ఉదయ్ కుమార్ అధ్యక్షతన,ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు భార్గవ్ ఎన్న పాల్గొన్నారు అనంతరం వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించాలని, కూటమి ప్రభుత్వం తీసుకొని వచ్చిన పీపీపీ ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణను ఆపాలని ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈనెల 22న ఇచ్ఛాపురంలో ప్రారంభమై, నవంబర్ 12న అనంతపురంలో ముగింపు సభ. కావున నంద్యాల జిల్లాకు నవంబర్ 7,8,9 తేదీల్లో నంద్యాల జిల్లా ప్రవేశించడం జరుగుతుంది అని వారన్నారు. కావున ఎఐఎస్ఎఫ్ బస్సు జాతాను జయప్రదం చేయాలని, పెద్ద ఎత్తున విద్యార్థులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. పెండింగ్ లో ఉన్న 6వేల 4వందల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలన్నారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలను ' పి పి పి.' విధానంలో ప్రైవేటీకరణ చేసే విధానాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యను కాపాడాలని, మూసి వేయబడ్డ పాఠశాలలను పునః ప్రారంభించాలని,ప్రవేట్ కార్పోరేట్ విద్యాసంస్థల ఫీజులతోపిడిని అరికట్టాలని, పేద విద్యార్థులకు ఉన్నత పి.జి. విద్యను దూరం చేసే జి. ఓ.నెం.77 ను రద్దు చేయాలని,కామన్ పీ.జీ సెట్ విధానాన్ని రద్దు చేయాలని,రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని,ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ మౌలిక వసతులు కల్పించి,విద్యార్థ మరణాన్ని అరికట్టి, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు3వేలకు పెంచాలని,ప్రతి మండలంలో జూనియర్ కళాశాల, డిగ్రీ, పాలిటెక్ని, ఐటిఐ కళాశాలలను నిర్మించాలని, యూనివర్సిటీ కేంద్రాలలో విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించాలని,నంద్యాల జిల్లాలో అగ్రికల్చర్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని, నంద్యాల జిల్లా కేంద్రంలో విద్యాశాఖ కు సంబంధించిన జిల్లా కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ప్రదీప్, నాయకులు మధు,లియాజ్,లక్ష్మణ్,రాము,జస్వంత్,సాయి,కిషోర్,శ్రీమన్నారాయణ,సూరజ్,ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## యాగంటి లో పంచరత్నములు అనే ఉచిత నాటక ప్రదర్శనలు

### వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన బీసీ రాజారెడ్డి



**బనగానపల్లె అక్టోబర్ 30 నంది పత్రిక** కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రముఖ శైవ క్షేత్రమైన యాగంటి లో ఉచిత నాటక ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ యాగంటి క్షేత్రంలో నవంబర్ 5వ తేదీన పంచరత్నములు అనే ఉచిత నాటక ప్రదర్శనను నిర్వహిస్తున్నట్టు ఆలయ నిర్వహకులు తెలిపారు గురువారం నాటకాల ప్రదర్శనకు సంబంధించిన వాల్ పోస్టర్లను బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి ఆవిష్కరించారు. కార్తీక పౌర?మి సందర్భంగా టీజీవి కళాక్షేత్రం కర్నూలు, బనగానపల్లె అరుణ భారతి సాహితి సంస్థ ఆధ్వర్యంలో పంచరత్నములు అనే ఉచిత నాటక ప్రదర్శనల కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. 5వ తేదీ బుధవారం రాత్రి 8 గంటల నుండి నాటక ప్రదర్శనలు ప్రారంభమవుతాయి. ఈ సందర్భంగా ప్రముఖ కళాకారులచే పడక సీను, శ్రీక ృష? తులాభారం, గయోపాఖ్యానం యుద్ధ సీను, భవాని సీను, సత్య హరిచంద్ర నాటక ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌళీశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు అమర్నాథ్ రెడ్డి, భూషన్న తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ నష్టంపై ఏపీ ప్రభుత్వం ప్రాథమిక అంచనా..



మొంథా తుఫాన్ కారణంగా రూ.5,265 కోట్ల నష్టం. వ్యవసాయ రంగంలో రూ.829 కోట్ల నష్టం. హార్టికల్చర్ రంగంలో రూ.39 కోట్ల నష్టం. సెరికల్చర్ రంగంలో రూ.65 కోట్లు నష్టం. పశుసంవర్ధక శాఖలో రూ.71లక్షలు, 20 పశువులు చనిపోయాయి. ఆక్వా రంగం నష్టం రూ.1,270 కోట్లు. మున్సిపల్ శాఖ నష్టం రూ.109కోట్లు-సీఎం చంద్రబాబుది

## ఆరోగ్య రక్షణే లక్ష్యం పి. శరత్ చంద్ర, ఇండ్ల సుబ్బరాయుడు నేత ృత్వంలో అవగాహన కార్యక్రమం




**బద్వేలు, అక్టోబర్ 30 (నంది పత్రిక):** కడప జిల్లా బద్వేలు నియోజకవర్గం గాంధీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలోగల మహేశ్వర్ రెడ్డి ప్రాథమికోన్నత పాఠశాలలో డాక్టర్ పి. శరత్ చంద్ర, సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థి, విద్యార్థినులకు కీటకజనిత వ్యాధులు, పరిసర పరిశుభ్రత, చేతుల శుభ్రత గురించి వివరించడం జరిగింది. వాతావరణ మార్పుల వల్ల మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, డయేరియా, టైఫాయిడ్, కామెర్లు లాంటి వ్యాధులు కలిగే అవకాశాలు ఉన్నాయని, అందువల్ల పాఠశాల మరియు ఇంటి చుట్టుపక్కల నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు. నీటి నిలువల్లో దోమలు గుడ్లు పెట్టి లార్వా, ప్యూప, అడల్ట్ దశల్లో అభివ ృద్ధి చెంది మనుషులను కుడితే ఇలాంటి జ్వరాలు వస్తాయని వివరించారు.ఇంటిపరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం, కాచిన నీటిని త్రాగడం, ఆహారానికి ముందు మరియు కాలక ృత్యాల తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం, వేడి ఆహారం తీసుకోవడం, రాత్రిపూట దోమతెరలు వాడడం, తలుపులు కిటికీలకు దోమల వలలు అమర్చడం, వేపాకు పొగ వంటివి వాడడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కె. వెంకటసుబ్బయ్య, ఏఎన్ఎం ఎస్. కరీమున్, ప్రిన్సిపల్ వెంకటసుబ్బయ్య, సుజాత, ఆశ రాములు, ఉమాదేవి, ఉపాధ్యాయ బ ృందం పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విద్యార్థుల చేత మానవహారం చేయించడం జరిగింది.



## గ్రామాలలో వైద్య శిభిరాలు నిర్వహించాలి జాతీయ ఆరోగ్యమిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి



**ఆళ్లగడ్డ ప్రతినిధిఅక్టోబర్ 30,నంది పత్రిక** అధిక వర్షాల వలన గ్రామాలలో పారిశుద్ధ్య లోపం, అపరిశుభ్రత పరిసరాల వలన, త్రాగు నీరు కలుషితం కావడం, ప్రజలు అనారోగ్యలకు గురవుతారని, అంటు వ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంటుందని తక్షణమే గ్రామాలలో ప్రజలకు వైద్యం అందించడానికి ఉచిత వైద్య శిభిరాలు నిర్వ హించాలని జాతీయ ఆరోగ్యమిషన్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ అంకిరెడ్డి తెలిపారు. గురువారం అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆయన సందర్శించారు. అహోబిలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారులు డాక్టర్ స్వాతి, డాక్టర్ లిఖిత్ రెడ్డి, సూపర్ వైజర్స్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయామాట్లదుతూ గ్రామాలలో వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాలుగా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయం శానిటేషన్ సిబ్బందితో కలిసి సమన్వయముగా పారిశుద్ధ్య పనులు, త్రాగు నీటి ట్యాంకుల శుభ్రత, క్లోరినేషన్ చర్యలు చేపట్టేటట్టు క్షేత్ర స్థాయిలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్, సచివాలయం ఆరోగ్య సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. అలాగే యన్. సి. డి. 4.0 సర్వే లో నిర్లక్ష్యం వహించరాదని, అభా కార్డుల ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాన్పుల సంఖ్య పెంచాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సుగుణ, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటరమణ, స్టాఫ్ నర్స్ యశోద, ఫార్మసీ ఆఫీసర్ వాసవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

### -కాచిన నీటిని త్రాగండి - ఎంపీడీఓ మేరీ



**కొత్తపల్లి - నంది పత్రిక :** గ్రామాలలోని ప్రజలు పరశరాలను పరిశుభ్రంగా ఉంచుకో వాలని ఎంపీడీఓ మేరి సూచించారు. గురువారం మండల పరిధిలోని గువ్వల కుంట్ల, జి.వీరాపురం గ్రామాల్లో తిరిగారు. వర్షాల ప్రభావంగా ఎక్కడెక్కడా ఎటువంటి సమస్యలు ఉన్నాయి, పరిశుభ్రతపై ఆరా తీశారు. మురుగునీరు, వర్షపునీరు ఉన్నచోట స్వఛభారత్ కార్మికులచే బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాలు పడ్డాయి కాబట్టి ఇళ్ల ముందు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. అదేవిధంగా మురుగునీరు కూడా ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు కాచిన నీటిని తాగాలన్నారు. దీంతో అనారోగ్యాల భారిన పడకుండా ఉంటారన్నారు. ఏవైన సమస్యలు ఉంటే వెంటనే అధికారులను సంప్రదించి పరిష్కారం చేసుకోవాలన్నారు. ఆమె వెంట డీప్యూటీ ఎంపీడీఓ సుబ్బారావు. పంచాయతీ కార్యదర్శి అరుణబాయి తదితరులుఉన్నారు.

## టిడిపి కార్యకర్తలకు అండగా -టేకూరి

**పాములపాడు అక్టోబర్ 30 (నంది పత్రిక):-** మండలంలోని, వేంపెంట గ్రామంలో తెలుగుదేశం కార్యకర్తలు నులక.సుందరాజు, మరియు కాటేపోగు.జయశేఖర్ అనారోగ్యంతో మ ృతి చెందిన విషయం తెలుసుకొని మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ పూలమాలలు వేసి నివాళులు అర్పించి, అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరపున ఇరువురి కుటుంబాలకు 5000/-రూపాయల ప్రకారం ఆర్థిక సాయం అందించారు. ఇలాంటి సమయాల్లోనే ధైర్యంగా ఉండాలని, మీకు అన్ని విధాలుగా తోడుగా వుంటామని ఆయన కుటుంబానికి మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ భరోసా ఇచ్చారు. ఈ విషయం తెలుసుకొని సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్.టేకూరి.నాగేశ్వరావు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బోనపల్లె సత్యరాజు, ఎంపీటీసీ శివకుమార్, యువరాజు, ప్రసాద్, శ్రీధర్, చిన్నస్వామి ఆచారి, కుటుంబ రావు, రత్నాకర్, వార్డు మెంబర్ లక్ష్మన్న, వేమా రెడ్డి, సుబ్బారావు, గాండ్ల ప్రసాద్, బోనపల్లె వినయ్, జీవన్న, డీలర్ మధు, ప్రసన్న, జనసేన శేషు, ఆంథోనీ, విశ్వనాధం, సునీల్ ఎం.నాగరాజు, జనార్ధన్ నాయక్, ఎస్.నాగరాజు, శ్యామరాజు,సుంకన్న, ఎగ్గోని రాముడు, తాటిపాటి నాయుడు, దార కిరణ్,పక్కిరయ్య, శ్రీను, సుందరాజు, యోసేపు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



# మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఆర్ డి ఒ

నంద్యాల బ్యూరో, అక్టోబర్ 30, నంది పత్రిక:- మెంథా తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న పంటలను నంద్యాల ఆర్డిఓ చెల్లా విశ్వనాథ్, నంద్యాల రూరల్ తాహ శీల్దార్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు కలిసి పరిశీలించారు. నంద్యాల మండల పరిధిలోని కానాల గ్రామంలో మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు సంబంధించి గురువారం ఆర్డిఓ చల్లా విశ్వనాథ్, నంద్యాల రూరల్ తహసిల్దార్ శ్రీ వాణి, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, నంద్యాల మండలం వ్యవసాయ అధికారి ప్రసాదరావు పర్యటించి. పంట నష్టం అంచనా ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ చల్లా విశ్వనాథ్ మాట్లాడుతూ.... నంద్యాల మండలంలోని మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న ప్రతి పంటలకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనాను రేపటిలోగా పూర్తిచేసి నివేదిక జిల్లా ఉన్నతాధికారులకు పంపాలన్నారు. పంట నష్టం అంచనాకు సంబంధించి ఒక్క రైతు కూడా మిస్ కాకుండా జాగ్రత్తగా పకడ్బందీగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నష్టం అంచనా ఈజీగా నమోదు చేయవచ్చునని వ్యవసాయ అధికారులు ప్రతి రైతును సంప్రదించి ఆధార్ కార్డులు పరిశీలించి పంట నష్టం అంచనా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. పంట నష్టం జరిగిన ప్రతి రైతును ఆదుకోవాలి– మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు మెంథా తుఫాన్ ప్రభావంతో పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు కోరారు. కౌలు కార్డులు లేవని అధికారుల ముందు కౌలు రైతుల గోడు తుఫాను ప్రభావంతో మా వరి పంట పూర్తిగా నేల కొరిగి నీటి లో మునిగా యని కౌలు కార్డులులేని మా పరిస్థితి ఏంటి అని అధికారుల ముందు కౌలు రైతులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. నంద్యాల రూరల్ తహసిల్దార్ శ్రీవాణి కౌలు రైతుల గురించి వ్యవసాయ అధికారులతో మాట్లాడగా... మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ.. గ్రామాలలో రెండుసార్లు గ్రామసభలు ఏర్పాటు చేసి కౌలు రైతులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టామని, కౌలు రైతులు ముందుగానే భూ యజమానులతో మాట్లాడుకొని వారిద్వారా భూమికి సంబంధించిన కౌలు అగ్రిమెంట్లు తీసుకొని వ్యవసాయ అధికారులతో సంప్రదంచి కౌలు కార్డు పొందాలని తెలిపామన్నారు. అందుకు.. అల్టిమేట్ గా కౌలు రైతులకు



ఏదైనా పరిష్కారం మార్గం ఆలోచించమని వ్యవసాయ అధికారులకు తహశీల్దార్ శ్రీవాణి సూచించారు. ఇందులో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి సంబంధిత అధికారులకు పంట నష్టం అంచనా వేయడంలో తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రెవిన్యూ సిబ్బంది, టిడిపి నాయకులు హనీఫ్, మాబు సచివాలయ సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తోడుతున్న తరగని ఊట

## విద్యుత్ మోటార్ల ద్వార వరద నీరు పంపింగ్



శిరివెళ్ల :-(నంది పత్రిక) సిరివెళ్ల మండల కేంద్రంలోని పలు కాలనీలలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యి తగ్గులో ఉన్న నివాసాల సమీపంలో వరద నీరు విలిచి ఉండడం పట్ల సంబంధిత ప్రజలు సమస్య నివారణ కోసం తెలియజేయగా శిరివెళ్ల మేజర్ పంచాయతీ ఈవో అశ్విని కుమార్ వెంటనే స్పందించారు. వరద నీటిని పల్లపు తగ్గ ప్రాంతాల నుండి తరలించేందుకు విద్యుత్ మోటార్ల సహాయంతో నివారణ చర్యలు చేపట్టారు. ఖర్జూరపేట, దేగల పేట తగ్గ బజార్ ఒకటవ వార్డు తదితర కాలనీలలో వరద నీరు నిలిచి ప్రజలకు అసౌకర్యంగా తలెత్తడంతో విద్యుత్ మోటార్ ద్వారా ఉదయం 9 గంటల నుండి వరద నీటిని పంపింగ్ చేస్తున్నట్లు గ్రామపంచాయతీ అధికారులు తెలిపారు. నివాస ప్రాంతాలు పరిసరాలలో వర్షపు నీరు గాని వరద నీరు గాని నిలిచి ఉంటే సంబంధిత ప్రజలు నీరు నిలవకుండా తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. నీరు నిలిస్తే మురికి నీరుగా మారి దోమలు వ ృద్ధి చెంది దుర్వాసన వెదజల్లుతాయని ఉన్నారు. ఈ సందర్భంగా స్వఛరేదంగా పరిసరాల పరిశుభ్రతకు వ్యక్తిగత శుభ్రతకు నాంది పలుకుతూ నీటీ నిలువ ప్రాంతాలు లేకుండా జాగ్రత్త వహించాలని ఈవో అశ్విని కుమార్ పిలుపునిచ్చారు. ఉదయం తొమ్మిది నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఒక నివాసం వద్ద విద్యుత్ మోటార్ ద్వారా వరద నీటిని పంపింగ్ చేస్తుండగా ఏ మాత్రం నీరు తగ్గలేదని మధ్యాహ్నం తర్వాత తీరా పరిశీలిస్తే ఆ ఇంట్లో మరియు పరిసరాలలో నీటి ఊట ఉత్పత్తి అవుతున్నదని ఒకవైపు పంపింగ్ చేస్తుండగా మరోవైపు నీటి ఊట కొనసాగుతున్నదని ఈవో అశ్విని కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా అతి తక్కువ నేలకు సమాంతరంగా ఉన్న నివాస ప్రాంతాలలో గాని పరిసరాలలో గాని మట్టి తోలుకొని ఇతరుల నివాసాలకు సమాంతరంగా చదును చేసుకుంటే వర్షాకాలంలో నీరు నిలవకుండా ఉంటుందని సూచించారు. శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతిలో పరిసరాల పరిశుభ్రతకు దోమల నిర్మూలనకు శానిటేషన్ వర్కర్ల ద్వారా అవసరమైతే జెసిబి యంత్రాల ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఇ.ఓ. అశ్విన్ కుమార్ తెలిపారు.

# జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచాలి

**నాబార్డు ద్వారా ఆర్ ఐ డి ఎఫ్ నిధులు వినియోగించుకోవాలి**

**స్టాండ్ అప్ ఇండియా పథకంపై అవగాహన కల్పించాలి**

**మహిళలకు స్వయం ఉపాధి కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**




కర్నూలు, నంది పత్రిక.....జిల్లాలో ఉద్యాన పంటల సాగు విస్తీరా?న్ని పెంచాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత అధికారులను ఆదేశించారు..కలెక్టరేట్ కానారేన్స్ హాల్ లో 3 రోజుల పాటు 91 శాఖల అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా గురువారం వ్యవసాయం, ఉద్యాన, మార్కెటింగ్, సెరి కల్చర్, మార్కెటింగ్, పశు సంవర్ధక, డిఆర్డీఏ, మెప్మా, నాబార్డు, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఇంటరాక్టివ్ సెషన్ కార్యక్రమం నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ, మండల స్పెషల్ అధికారులు వారికి కేటాయించిన మండలాలకు వెళ్లిన సమయంలో వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాల్సి ఉంటుందని, అందువల్ల అన్ని శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, పథకాల గురించి సంపూర? అవగాహన ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతోందన్నారు.. వ్యవసాయ, ఉద్యాన శాఖ లకు సంబంధించి రైతులకు నష్టం రాకుండా పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలన్నారు... రైతులు ఒకే పంట మీద ఆధారపడకుండా 2, 3 రకాల పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కేవలం పంట మీదే ఆధారపడడం కాకుండా గొర్రెలు, మేకలు, పాడి పశువులను కూడా పెంచుకునేలా రైతులను ప్రోత్సహించేలా పశు సంవర్ధక శాఖ, ఎల్డిఎం, డిఆర్డిఏ అధికారులను ఆదేశించారు. నాణ్యమైన విత్తనాలు, నూతన సాంకేతికత, ఎరువులు, పురుగుమందుల వినియోగం తదితర అంశాల గురించి పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు వివరించాలన్నారు. బత్తాయి, నిమ్మ, దానిమ్మ తదితర ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించాలన్నారు. డ్రిప్ ఇరిగేషన్ ను పెంచాలన్నారు. ఆయిల్ పామ్ సాగు ను కూడా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల సంఖ్యను మరింత పెంచి, ద్వారా రైతులకు ఆదాయం పొందేలా విస్త ృతంగా కార్యక్రమాలను చేపట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో పాలు, గుడ్ల ఉత్పత్తి కూడా పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు..నాబార్డు ద్వారా రూరల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ నిధులను వినియోగించుకునేలా ఆయా శాఖల అధికారులు ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రధానంగా చెక్ డ్యాములు, మార్కెట్ యార్డ్ లో మౌలిక వసతులు, కోల్డ్ స్టోరేజీలు తదితర నిర్మాణాలకు ఈ నిధులు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్టాండ్ అప్ ఇండియా పథకంపై అవగాహన కల్పించి, ఎస్సీ ఎస్టీ, మహిళలకు రుణాల మంజూరు చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు... చేనేతలకు ఇచ్చే ముద్ర రుణాలను మరింత పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. సి సి ఆర్ సి కార్డు లు ఉన్న వారికి రుణాలు ఇప్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు...డీఆర్డీఏ, మెప్మా ల ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు మంజూరు చేయించి స్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిపిఓ భారతి, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీనివాస్, ఎల్ డి ఎం రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు..

# పొదుపు లోన్ - ప్రైవేట్ వడ్డీ

## అక్రమ వడ్డీ కట్టాలంటూ వేధింపులు.

## నంద్యాల జిల్లా ఎస్పీ ని ఆశ్రయించిన బాధితులు.



శిరివెళ్ల(నంది పత్రిక) :- శిరివెళ్ల మండల కేంద్రంలో నివసిస్తున్న పులుకు బషీరా అను మహిళా అనూష పొదుపు లక్ష్మి గ్రూపులో ఉంటూ. ప్రభుత్వ వెలుగు కార్యాలయం ద్వారా వెలుగు సీసీల ఆధ్వర్యంలో పొదుపు లోను దరఖాస్తు చేసుకోగా లక్ష రూపాయల లోనుకు గాను 10.000 రూపాయలు డిపాజిట్ పోను 90.000 రావలసి ఉండగా తన చేతికి 65000 మాత్రమే ఇచ్చారనీ అన్నారు. మిగిలిన పొదుపు గ్రూపు సభ్యులతో పాటు తాను నెలవారి కంతులు 8 కంతులు చెల్లించుకుంటూ వచ్చాననీ బ్యాంకులకు వడ్డీ అసలు న్యాయబద్ధంగా చెల్లించాననీ. ప్రస్తుతం తాను ఇవ్వవలసిన అసలు 35800మరియు 13300 వడ్డీ మొత్తం 49,200 బ్యాంకుకు వెలుగు ఆఫీస్ ద్వారా అప్పు ఉన్నట్లు తెలిపారు.అయితే బసీర అను పొదుపు మహిళ ప్రతి నెల చెల్లిస్తున్న పొదుపు డబ్బులు ఇంకా 15 వేల రూపాయలు బ్యాలెన్స్ అకౌంట్ లో ఉన్నాయనీ 49200 కు 15 వేల రూపాయలు జమ చేస్తే 34,200 నఅనూష పొదుపు గ్రూపుకు అప్పుగా ఉన్నట్లు జిల్లా ఎస్పీ గారికి రాసిన ఫిర్యాదులో తెలియజేశారు.పొదుపు గ్రూపు లీడర్ అయినటువంటి షేక్ కరిష్మా మరియు ఆమె భర్త అయినటువంటి షేక్ జాకీర్ మరియు కుటుంబ సభ్యులు గబ్బర్, అమీనా ఇరువురు పొదుపులో బ్యాంకు ద్వారా రుణం పొందిన తాను వడ్డీ నెలకు నూటికి 10 రూపాయల ప్రకారం చెల్లించాలని గత కొన్ని నెలలుగా తీవ్ర వేధింపులకు గురి చేస్తున్నట్లూ అర్జిలో పేర్కొన్నారు.. వ్యక్తిగతంగా జాకీర్ వద్ద గాని పొదుపు లీడర్ కరిష్మా వద్ద గాని అప్పు చేయలేదు ప్రామిసరీ నోటు రాయలేదనీ. వెలుగు సిసి ద్వారా పొదుపు లోన్ బ్యాంకులో తీసుకున్నానీ బ్యాంకుకు వడ్డీతో సహా తిరిగి చెల్లించాననీ. న్యాయబద్ధంగా పొదుపులో ఉన్న డబ్బులు జమ చేస్తే 34,200 బ్యాంకు వడ్డీతో చెల్లిస్తానని ఎంత మొరపెట్టుకున్నా వారు వినడం లేదనీ ఆవేదన వ్యక్తం చేశారు.. అదిక డబ్బులు అధిక వడ్డీ వసూలు చేయాలన్న దురుద్దేశంతో జాకీర్, గబ్బర్ కరిష్మా అమీనా తదితరులు నేను మా అమ్మ ఇంటిలో ఉండగా మీదికి వచ్చి చీర పట్టి లాగి జుట్టు పట్టుకొని కింద పడవేసి కాలితో చేతులతో బజారులో జనం చూసే విధంగా విచక్షణ రహితంగా దాడి చేశారనీ ఆ సమయంలో నా తల్లి షాబోలి తాజున్ అక్క గారు రేష్మ సల్మా ముగ్గురు, వచ్చి విడిపించారనీ అర్జిలో తెలియ జేశారు. జిల్లా ఎస్పీ గారు న్యాయ న్యాయాలు విచారించి లేని అప్పుకు పది రూపాయల వడ్డీ చెల్లించాలని వేధింపులకు దాడులకు దూషణలకు మహిళా అని చూడకుండా అవమాన పరుస్తున్న పై వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకొని నాకు తగిన న్యాయం చేయలని అర్జీ ద్వార మొరపెట్టుకున్నారు.

# మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జెసి

**పంట నష్టం అంచనా కార్యక్రమాన్ని రేపటిలోగా పూర్తి చేయాలి**

**జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్**



దొర్నిపాడు/నంద్యాల అక్టోబర్ 30, నంది పత్రిక: జిల్లాలో మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు సంబంధించి గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ దొర్నిపాడు మండలం, కోటకొండ గ్రామంలో పంట నష్టం అంచనా ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ....ప్రతి రైతు తన పంట నష్టం వివరాలను గ్రామ వ్యవసాయ అధికారి ద్వారా "ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇనార్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం యాప్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఏ రైతు కూడా ఈ ప్రక్రియలో మినహాయించబడకూడదని, పంట నష్టం అంచనాలు 100 శాతం ఖచ్చితంగా ఉండేలా అధికారులు పని చేయాలని ఆదేశించారు. నంద్యాల జిల్లాలోని ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనాను రేపటిలోగా పూర్తిచేసి నివేదిక జిల్లా ఉన్నతాధికారులకు పంపాలన్నారు. పంట నష్టం అంచనాకు సంబంధించి ఒక్క రైతు కూడా మిస్ కాకుండా జాగ్రత్తగా పకడ్బందీగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నష్టం అంచనా ఈజీగా నమోదు చేయవచ్చునని వ్యవసాయ అధికారులు ప్రతి రైతును సంప్రదించి ఆధార్ కార్డులు పరిశీలించి పంట నష్టం అంచనా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. మెంథా తుఫాన్ ప్రభావంతో పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని ఇందులో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పంట నష్టం అంచనాల సేకరణకు సంబంధించి అధికారులకు తగు సూచనలు సలహాలు ఇస్తూ దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు, వ్యవసాయ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపరిహారం అంచనా ప్రక్రియ ప్రారంభం..



వెలుగోడు, అక్టోబర్ 30 (నంది పత్రిక): మంతా తుఫాన్ కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న పంటలపై ప్రభుత్వం స్పందించింది. రైతులకు నష్టపరిహారం అందించేందుకు పంట నష్టం అంచనా ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు.గ్రామ వ్యవసాయ, హార్టికల్చర్ అసిస్టెంట్లు మరియు రెవెన్యూ అధికారులు కలిసి రైతుల పొలాలను సందర్శించి, నష్టాన్ని అంచనా వేస్తున్నారు. ఈ ప్రక్రియ అక్టోబర్ 31, 2025 వరకు కొనసాగనుంది. తుఫాన్ వల్ల పంట నష్టం ఎదుర్కొన్న రైతులు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని వెంటనే సంప్రదించాలి.సంబంధిత అధికారులు మీ పొలాలను పరిశీలించి, నష్టాన్ని నమోదు చేస్తారు.అంచనా ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రభుత్వ నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుంది. ఎమ్మార్వో శ్రీనివాస్ గౌడ్ మరియు ఎం.ఏ.ఓ స్వాతి మాట్లాడుతూ, "రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తమ నష్టాన్ని అధికారికంగా నమోదు చేయించుకోవాలి" అని

# "మొంథా తుపాను" ప్రభావాన్ని జిల్లా యంత్రాంగం ముందస్తు సన్నద్ధతో జిల్లాలో తీవ్ర నష్టాన్ని నివారించగలిగాం..

**జిల్లాలో భారీ వర్షాల కారణంగా నీట మునిగి పంట నష్టపోయిన రైతాంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహాయం అందిస్తాయి..**

**కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ..**

భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 30నంది పత్రిక భీమవరం పట్టణంలోని దుర్గాపురం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో గురువారం కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తుఫాన్ బాధితులకు బియ్యం, నిత్యవసర వస్తువుల కిట్లను పంపిణీ చేశారు. బియ్యం 25 కేజీలు, కంది పప్పు 1 కేజీ, పంచదార 1 కేజీ, వంటనూనె 1 లీటరు, బంగాళాదుంపలు 1 కేజీ ఉల్లిపాయలు 1 కేజీ మొత్తం ఆరు రకాలుతో కూడిన కిట్లను 23 మంది బాధితులకు కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతులు మీదుగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ ప్రక ృతి వైపరీత్యాలను ఎవరు నిరోధించలేము కానీ వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు ఎలా పనిచేసాయి, ఏ విధంగా రక్షణ కల్పించారో గుర్తుంచుకోవాలన్నారు. జిల్లాలో అధికార యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఒక్క ప్రాణ నష్టం జరగలేదన్నారు. జిల్లాలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్ల తుఫాను వైపరీత్యము నుండి బయటపడామన్నారు. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగా పునరావాస కేంద్రాలకు తరలించడం ద్వారా పెనుముప్పు తప్పిందన్నారు. జిల్లాలో మంత్రులు, శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షలు జరిపి సమన్వయంగా పనిచేయడం ద్వారా పెను ప్రమాదం నుండి బయటపడ్డామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్నాయన్నారు. జిల్లాలో 26 వేల ఎకరాలలో వరి పంట నీట మునిగిందని పంట నష్టానికి కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తుంది అన్నారు. గత నాలుగు రోజుల నుండి వర్షాల కారణంగా ప్రజలు పనులు లేక ఇబ్బంది పడటం వల్ల తుపాను ప్రభావిత ప్రాంతాలలోనే బాధితులకు ఆరు రకాలతో కూడిన నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ "మొంథా తుపాను" వల్ల ఎక్కడ కూడా ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా గౌ. ముఖ్యమంత్రి, గౌ.ఉప ముఖ్యమంత్రి నిరంతరం సమీక్షల నిర్వహించి జిల్లా యంత్రాంగాలను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఈ ద ృష్ట్యా జిల్లా అధికారులు ముందస్తు సన్నద్ధత ద్వారా సమర్థవంతంగా సమన్వయంతో పనిచేయడం వల్ల జిల్లాలో ఎక్కడ ప్రాణం నష్టం జరగలేదన్నారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగింది అన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలలో బాధితులకు నిత్యవసర వస్తువులు, బియ్యాన్ని అందించడం జరుగుతుం దన్నారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో విధులలో నిమగ్నమై ఉన్నారని మరో రెండు రోజుల్లో ప్రభావిత ప్రాంతాలలో యధాస్థితికి తీసుకువచ్చేందుకు క ృషి చేస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి,ఆర్డీవో కే ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి,తాసిల్దార్ రాణి రాంబాబు ఏఎస్ఓ రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.





# ప్రజల భద్రత, రక్షణే ధ్యేయంగా విజిబుల్ పోలీసింగ్

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాలతో... ముమ్మరంగా వాహనాల తనిఖీలు.

కర్నూలు నంది పత్రిక... జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం కర్నూలు పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ రోజు సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ లు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్ లో వాహన చోదకులు ట్రిపుల్ రైడింగ్, వాహనానికి సరైన నెంబర్ ప్లేట్లు లేనివారిని, వాహన సంబంధిత రికార్డులు లేనివారిని, సెల్ ఫోన్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిని గుర్తించి, రోడ్డు భద్రతా, మోటార్ వాహనాల చట్టం నియమ నిబంధనలు గురించి అవగాహన చేస్తున్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తల సూచనలు చేశారు.





# తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వ పరంగా ఆదుకుంటాము, ఏ ఒక్క రైతు ఆందోళన చెందవద్దు.



## జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...

**ఏలూరు/ నూజివీడు,చీఫ్ బ్యూరో అక్టోబరు 30:నంది పత్రిక** నూజివీడు మండలం రామన్నగూడెంలో గురువారం దెబ్బతిన్న మినుము పంటలు, సీడ్ కాటన్ సాగు, తుక్కులూరులో డ్యామేజీ అయిన రామిలేరు బ్రిడ్జిని, తుక్కులూరు కమ్యూనిటీ భవనంలో పునరావాస కేంద్రంలో 5 మంది బాధిత కుటుంబాలకు 25 కేజీలు బియ్యం, నిత్యవసర సరుకులు, నగదు పంపిణీ, మీర్జాపురంలో నేలకొరిగిన వరి పొలాలను సంబంధిత అధికారులు, రైతులు, గ్రామ ప్రజలుతో కలిసి జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సుడిగాలి పర్యటనలు చేశారు. సీడ్ కాటన్ సాగు రైతులు ఏకరానికి మూడు లక్షలు రూపాయలు పెట్టుబడి పెడతామని, మాకు ఒక లక్ష రూపాయలు ఆదాయం లభిస్తుందని అయితే తుఫాన్ ప్రభావం వలన ఏకరాకు రూ 1లక్ష 50 వేలు నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టరుకు వివరించారు, మినుము పంట ఏకరాకు రూ 20 నుండి 25 వేలు పెట్టుబడి పెట్టామని అయితే తుఫాన్ వలన పంట మొత్తం నష్టం పోయామని రైతులు వివరించారు.వరి పంటలు 1061 వరిరకం పెట్టామని, ఏకరానికి రూ 30 నుండి రూ 40 వేలు పెట్టుబడి పెట్టామని బాగా పెరిగిందని, పది రోజుల్లో కోతకు వచ్చి 50 బస్తాలు దిగుబడి వస్తుందని అనుకున్నామని అయితే తుఫాన్ వలన ఏకరాకు 10 నుండి 20 బస్తాలు దిగుబడి తగ్గిపోతుందని, ఖర్చులు రెట్టింపు అవుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తుక్కులూరులో డ్యామేజీ అయిన రామిలేరు బ్రిడ్జి వలన గతంలో ఇద్దరు వాగులో కొట్టుకుపోయి సురక్షితముగా బయటపడ్డారని, అయితే ఇటీవల ఒక మహిళ కొట్టుకుని పోయి మరణించిందని గ్రామ ప్రజలు వివరించారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి స్పందిస్తూ బ్రిడ్జికి తాత్కాలిక మరమ్మత్తులు చేయుటకు సాధ్యసాధ్యాలను పరిశీలించి, ఈలోపు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. రానున్న రోజుల్లో శాశ్వత బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు జిల్లా కలెక్టరు భరోసా ఇచ్చారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో ఏటువంటి ప్రాణ, పశునష్టం జరగలేదని, అయితే వివిధ రకాలు పంటలు నష్టం వాటిల్లిందని అన్నారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో నష్టాలను పారదర్శకంగా అంచనాలను రూపొందించి పూర్తిస్థాయిలో నివేదికలు సిద్ధం చెయ్యాలని ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. అధికారులు సిబ్బంది క్షేత్రస్థాయిలో అంచనాలు రూపొందించడంలో నిమగ్నమై ఉన్నారన్నారని అన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని, ఏ ఒక్క రైతు ఆందోళన చెందవద్దని ఈ సందరరేగా రైతులకు సూచించామని తెలిపారు. డివిజన్, మండల అధికార్లు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు తుఫాన్ సహాయక కార్యక్రమాల్లో ఎక్సలెంటుగా పని చేశారని ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించామన్నారు. పునరావాస కేంద్రాలు నుండి తిరిగి ఇంటికి వెళ్ళే కుటుంబాలకు 25 కేజీలు బియ్యం, నిత్యవసర సరుకులు, కుటుంబానికి రూ 3 వేలు నగదు పంపిణీ చేశామని తెలిపారు. జిల్లాలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు, ఇంటింటికి వైద్య పరీక్షలు, వైద్య సేవలు ముమ్మురంగా చేపట్టామని, అంటురోగాలు ప్రబలకుండా వైద్య అధికారులు, సిబ్బందికి



స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీలు త్రాగునీరును క్లోరినేషన్ చేసి, ఒకటికి రెండుసార్లు నీటిని పరీక్షలు చేసిన తర్వాతనే త్రాగునీరును విడుదల చెయ్యాలని సూచించామన్నారు. తుఫాను ప్రభావం వల్ల నీరు కలుషితమై అంటురోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలందరూ కాచి చల్లార్చిన తాగునీటిని మాత్రమే త్రాగాలని ఈ సందరరేగా ప్రజలకు తెలిపారు. తుఫాను, భారీ వర్షాలు కారణంగా జిల్లాలో వివిధ రకాలు పంట నష్టాలు, రహదారులు, బ్రిడ్జిలు, తదితర నష్టపోయిన పూర్తి అంచనాలను రూపొందించి, రైతులు ఏమి కోరుకుంటున్నారో పూర్తి స్థాయిలో నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తెలిపారు. జిల్లా కలెక్టరు వెంట సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాషా, నూజివీడు మండలం ప్రత్యేక అధికారి, ఉద్యానవన శాఖ సహాయ సంచాలకులు కె.సంతోష్, డియల్డివో పులఖ%శీ%డ. వెంకటరత్నం, ఏడిఏ వై.సుబ్బారావు, తహశీల్దారు జి.బద్రు, యంపిడివో సి.రాఘవేంద్ర నాథ్, మండల ఉద్యానవన శాఖ అధికారి ఆర్.హేమ, మండల వ్యవసాయ శాఖ అధికారి పి.చెన్నైరావు, రెవిన్యూ, వివిధ శాఖలు, సచివాలయ ఉద్యోగులు, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు..

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ : మందాల శివారెడ్డి.



**శిరివెళ్ల (నంది పత్రిక) :-** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి ఆదేశాల మేరకు శిరివెళ్ల మండలం వీరారెడ్డి పల్లి గ్రామపంచాయతీలో కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రామపంచాయతీ సర్పంచ్ మందాల రాధిక శివారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా కొనసాగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా వీరారెడ్డిపల్లి గ్రామంలోని పలువురు వైయస్ఆర్సీపీ శ్రేణులు ఇంటింటా పర్యటించి కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ చేస్తే కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించినట్లు మందాల శివారెడ్డి తెలిపారు. ఈ ఉద్యమానికి మెడికల్ మరియు ఐటీ విద్యార్థులు ఉద్యోగుల రైతులు సామాన్య ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. వీరారెడ్డి పల్లె గ్రామంలో గురువారం ఉదయం నిర్వహించిన కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొని సంతకాలు చేసిన అనంతరం కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర?యాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ సందరరేగా మందాల శివారెడ్డి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుంచి నవంబర్ 22వ తేదీ వరకూ కోటి సంతకాల సేకరణ చేపట్టాలని పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పిలుపు మేరకు విద్యార్థులు ఉద్యోగులు నిరుద్యోగుల నుండే కాకుండా ప్రజల నుంచి సైతం సంతకాలు సేకరించినట్లు మందాల తెలియజేశారు. ఈ సంతకాల సేకరణకు ప్రజలు స్వఛరేదంగా తరలివచ్చి ఈ శిబిరంలో సంతకాలు చేస్తున్నారని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విషయంలో చంద్రబాబు ప్రభుత్వం పునరాలోచన చేసి ప్రైవేటీకరణ నిర?యాన్ని వెనక్కు తీసుకోవాలని మందాల శివారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు ప్రముఖులు రైతులు నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన జెసి.

### పంట నష్టం అంచనా కార్యక్రమాన్ని రేపటిలోగా పూర్తి చేయాలి.

### జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్.



**రుద్రవరం ప్రతినిధి అక్టోబర్ 30 (నంది పత్రిక):** జిల్లాలో మెంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలకు సంబంధించి గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ రుద్రవరం మండలం, కోటకొండ గ్రామంలో పంట నష్టం అంచనా ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ మాట్లాడుతూ....ప్రతి రైతు తన పంట నష్టం వివరాలను గ్రామ వ్యవసాయ అధికారి ద్వారా "ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇనార్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం (%ూూూ%మీ%)" యాప్లో నమోదు చేయించుకోవాలని సూచించారు. ఏ రైతు కూడా ఈ ప్రక్రియలో మినహాయించబడకూడదని, పంట నష్టం అంచనాలు 100 శాతం ఖచ్చితంగా ఉండేలా అధికారులు పని చేయాలని ఆదేశించారు. నంద్యాల జిల్లాలోని ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి పంట నష్టం అంచనాను రేపటిలోగా పూర్తిచేసి నివేదిక జిల్లా ఉన్నతాధికారులకు పంపాలన్నారు. పంట నష్టం అంచనాకు సంబంధించి ఒక్క రైతు కూడా మిస్ కాకుండా జాగ్రత్తగా పక్కదుందీగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ క్రాప్ బుకింగ్ ద్వారా పంట నష్టం అంచనా ఈజీగా నమోదు చేయవచ్చునని వ్యవసాయ అధికారులు ప్రతి రైతును సంప్రదించి ఆధార్ కార్డులు పరిశీలించి పంట నష్టం అంచనా కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. మెంథా తుఫాన్ ప్రభావంతో పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వడం జరుగుతుందని ఇందులో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ పంట నష్టం అంచనాల సేకరణకు సంబంధించి అధికారులకు తగు సూచనలు సలహాలు ఇస్తూ దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ధోని ఆరోఫ్, వ్యవసాధికారి సుమతి, హార్టికల్చర్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి మళ్లీ అబద్ధాలతో ప్రజలను మోసం చేయాలనే ప్రయత్నం

**జగన్ బుద్ధిలేకుండా, కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నాడంటూ మండిపడ్డ మంత్రి అచ్చెన్నాయుడు**

**దమ్ము ధైర్యం ఉంటే జగన్ బహిరంగ చర్చకు రావాలి**

**రాష్ట్రంలో 95% ఈ క్రాప్ నమోదైంది, నవంబర్ 12 లోపు మిగిలిన 5% పూర్తిచేస్తాం**



**అమరావతి,అక్టోబర్ 30:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి మళ్లీ అబద్ధాల తుఫాను స ృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని వ్యవసాయ, సహకార, ఉద్యాన, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఘాటుగా విమర్శించారు. తుఫాను ప్రభావం, పంటల నష్టంపై మాట్లాడే ముందు జగన్ తన పాలనలో రైతులకు చేసిన అన్యాయాలను గుర్తు చేసుకోవాలని మంత్రి సూచిగా ఎద్దేవా చేశారు. రైతు సంక్షేమం పేరుతో మాట్లాడే హక్కు జగన్ రెడ్డికి లేదు. ఆయన పాలనలోనే రైతులు కష్టాల బాట పట్టారు. ఉచిత పంట బీమా పేరుతో కోట్ల రూపాయల మోసం జరిగింది. బీమా కోసం రైతులు నెలల తరబడి తిరిగినా, ఒక్కరూపాయి పరిహారం కూడా అందలేదు. ఇప్పుడు బేషరతుగా బీభత్స గణాంకాలు చెప్పి ప్రజల ద ృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు అని మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. జగన్ పేర్కొన్న ఇ-క్రాప్, ఆర్బీకే, సచివాలయ వ్యవస్థలు కేవలం రాజకీయ ప్రదర్శనలేనని, నేల మీద వాటి ఫలితం శూన్యమని మంత్రి తేల్చిచెప్పారు. మీ పాలనలో రైతులు నష్టపోయినా, పరిహారం ఇవ్వలేదు. మిర్చి, మామిడి, పొగాకు కొనుగోళ్లు చేస్తామన్నారు ◌ కానీ ఒక్క రూపాయి చెల్లించలేదు. రైతుల చెమటను చెల్లని వాగ్దానాలతో తుడిచిన పాలన జగన్‌దే అని మంత్రి విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో త్వరితగతిన అంచనా పనులు జరిపి, రైతులకు ఇన్పుట్ సబ్సిడీలు, తక్షణ సహాయ చర్యలు, బీమా పరిహారాలు అందజేస్తోందని మంత్రి తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో రైతు కష్టానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది. మాటలు కాదు చర్యలతో మేము నిరూపిస్తున్నాం అని ఆయన స్పష్టం చేశారు.

**రైతు శ్రేయస్సుకూటమి ప్రభుత్వ ధ్యేయం** రైతు కష్టసుఖాల్లో అండగా నిలవడం కూటమి ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు అమ్ముడవుతున్న పంటలకు వెంటనే మార్కెట్ జోక్యాన్ని అందించేందుకు ప్రభుత్వం 2025%--%26 సంవత్సరానికి రూ.300 కోట్లను బడ్జెట్లో మంజూరు చేసిందన్న విషయం జగన్ గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఇప్పటివరకు సుమారు రూ.800 కోట్ల వరకు పంటల మద్దతు ధరల కోసం ఖర్చు పెట్టాం అని మంత్రి వివరించారు. %ూజా% హయాంలో 2020లో మిర్చి ధర రూ.12,000 ఉన్నా, మద్దతు ధరగా రూ.7,000 మాత్రమే నిర?యించి, ఒక్క రూపాయి కూడా చెల్లించలేదని మంత్రి మండిపడ్డారు. %ు.ఐ%. ఐర్లీ పొగాకు ధరలు పడిపోయినప్పుడు ప్రభుత్వం 271 కోట్లు వెచ్చించి 20 వేల మిలియన్ కిలోల కొనుగోలు నిర?యం తీసుకుంది, అదనంగా వచ్చిన పంట కూడా మేమే కొనుగోలు చేశామన్న విషయాన్ని జగన్ గుర్తు పెట్టుకోవాలని అన్నారు. కోకో ధరలు తగ్గడంతో కిలోకు ?50 చొప్పున చెల్లించాం. తోతాపూరి మామిడి ధరలు తగ్గినప్పుడు ?260 కోట్లు వెచ్చించి ప్రతి కిలోకు అదనంగా ?4 చొప్పున చెల్లించాం. టమాటా రైతులకు ధరలు పెరిగినప్పుడు వినియోగదారులకు సరసమైన ధరలు అందించడానికి ?8 కోట్లు వెచ్చించి రైతుల వద్ద నుండి 1781 మెట్రిక్ టన్నులు సేకరించి రైతు బజార్ల ద్వారా విక్రయించాం. అలాగే ధరలు తగ్గినప్పుడు ?3.25 కోట్లతో సుమారు 2800 మెట్రిక్ టన్నుల టమాటా కొనుగోలు చేసి రైతులకు ఉపశమనం కలిగించాం. 2019%--%24 మధ్య %ూజా% ప్రభుత్వం కేవలం 3780 మెట్రిక్ టన్నుల టమాటా సేకరించగా, మా ప్రభుత్వం కేవలం 14 నెలల్లోనే 4672 మెట్రిక్ టన్నులు సేకరించిందన్న విషయం జగన్ తెలుసుకోవాలని అన్నారు. కర్నూలు జిల్లాలో ఉల్లి ధరలు తగ్గిన నేపథ్యంలో, మా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని మార్క్ఫెడ్ మరియు మార్కెటింగ్ శాఖల ద్వారా రూ.1200 క్వింటాకు కొనుగోలు చేశాం. కూటమి ప్రభుత్వం రైతు కష్టానికి అండగా ఉంది. రైతు ఉత్పత్తికి విలువ, శ్రమకు గౌరవం కల్పించడం మా బాధ్యతగా భావిస్తున్నాం. మాటలు కాదు చర్యలతో రైతు పక్షపాతం నిరూపిస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# అరటి పంటలపై సిగటోక ఆకు మచ్చ తెగులు ఉధృతి

### రైతులు జాగ్రత్తలు పాటించాలి - ఉద్యాన శాఖ అధికారి కళ్యాణి

**ప్యాపిలి , అక్టోబర్ 30.** ప్రస్తుతం అరటి పంటల్లో "సిగటోక ఆకు మచ్చ తెగులు" తీవ్రంగా కనిపిస్తున్నదని, దీని వలన దిగుబడులు మరియు పండ్ల నాణ్యత తగ్గిపోతున్నాయని రైతులు తగు జాగ్రత్త లు తీసుకోవాలని ఉద్యానశాఖ అధికారి కళ్యాణి అన్నారు.గురువారం మండలంలోని చంద్రపల్లి గ్రామంలో ఉద్యాన శాఖ అధికారి కళ్యాణి అరటి పంటలను సందర్శించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ, ఇటీవల నెలకొన్న భారీ వర్షాల నేపథ్యంలో ఉద్యాన పంటలపై చీడపీడలు, తెగుళ్ల ఎక్కువగా ఆశించే అవకాశం ఉందని రైతులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని క్రింది విధంగా సూచించారు.

**తెగుల్ల లక్షణాలు** మొదట ఆకులపై చిన్న పసుపు రంగు మచ్చలు ఏర్పడి, తరువాత అవి బూడిదరంగులోకి మారి పెద్దవవుతాయని, ఈ మచ్చలు క్రమేపీ ఆకులను ఎండబెట్టి మొక్కల్లో పచ్చదనం తగ్గిస్తుందని,దాంతో అరటి గెలలు పండకముందే రాలిపోతాయని అన్నారు.

**తెగులుకు అనుకూల వాతావరణం** జులై నుండి నవంబర్ వరకు 25శీ%జ--28శీజ% ఉష్ో?గ్రత, 92%--%100 శాతం తేమ ఉన్నప్పుడు తెగుల ఉధ ృతి ఎక్కువగా ఉంటుందని, వర్షాల వల్ల ఆకులు 6%--%8 గంటల పాటు తడిగా ఉండటం తెగుల వ్యాప్తికి ప్రధాన కారణమని ఆమె తెలిపారు.

**తట్టుకోలేని రకాలు** కావెండిష్ వర్గానికి చెందిన గ్రాండ్ నైన్, పొట్టి పచ్చ అరటి, తెల్ల చక్కెర కేళి వంటి రకాలు ఈ తెగులును తట్టుకోలేవని, కాబట్టి రైతులు వర్షాకాలంలో ముందుగానే జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

**సమగ్ర సస్యరక్షణ చర్యలు** తోటల్లో కలుపు లేకుండా శుభ్రంగా ఉంచడం, నీరు నిల్వ లేకుండా పారుదల వ్యవస్థను మెరుగుపరచడం, సిఫారసు చేసిన దూరంలో మొక్కలను నాటడం ముఖ్యమని తెలిపారు. అలాగే ఎండిపోయిన ఆకులను, తల్లి మొక్క చుట్టూ ఉన్న పిలకలను తొలగిస్తూ ఉండాలని సూచించారు.

**తెగుల్ల నివారణ పద్ధతులు** తెగులు ప్రారంభమైనప్పుడు ప్రొపికొనాజోల్ (1 మి.లీ./లీటరు నీటికి) ం మినరల్ ఆయిల్ (10 మి.లీ./లీటరు నీటికి) కలిపి పిచికారి చేయాలని, ఈ మందును 25 రోజుల వ్యత్యాసంలో మూడు సార్లు పిచికారి చేయాలని, తెగుల ఉధ ృతి ఎక్కువగా ఉంటే ఐదు నుండి ఏడు సార్లు వరకు పిచికారి చేయవచ్చని తెలిపారు.

**పిచికారీ షెడ్యూల్** 1. ప్రొపికొనాజోల్ %--% 1 మి.లీ./లీటరు నీటికి 2. కార్బెండజిమ్ ం మ్యాంకోజెబ్ %--% 1 గ్రా./లీటరు నీటికి 3. ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ ం టెబ్యుకొనాజోల్ %--% 1 గ్రా./లీటరు నీటికి 4. డైఫెన్ కొనాజోల్ %--% 1 మి.లీ./లీటరు నీటికి ప్రతి పిచికారిలో స్టిక్కర్ లేదా సబ్బు పొడి కలపడం అవసరమని, గెలలు కోయడానికి 45 రోజుల ముందు మాత్రమే చివరి పిచికారి చేయాలని కళ్యాణి సూచించారు. లేనిపక్షంలో పండ్లలో మందుల అవశేషాలు మిగిలి ఎగుమతులకు ఆటంకం కలుగుతుందని తెలిపారు. రైతులు ఉద్యాన శాఖ సూచనలను పాటించి సమయానుకూలంగా తెగుల్ల నియంత్రణ చర్యలు తీసుకుంటే అరటి దిగుబడులు మరియు నాణ్యత మెరుగుపడతాయని ఆమె స్పష్టం చేశారు.



# మొంధా తుఫాను ప్రభావంతో కుందూనది ఉగ్రరూపం

### సామర్థ్యానికి మించి కుందుకు నీరు వదిలిన సాగునీటి శాఖ ఇంజనీర్లు

### నది వెంబడి నీటమునిగిన రైతుల వ్యవసాయ మోటార్లు

### వేలాది ఎకరాల్లో నీట మునిగిన పంటలు

**బనగానపల్లె అక్టోబర్ 30నందిపత్రిక** మొంధా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి కుందూనది ప్రారంభమయ్యే ప్రాంతం లో పై నున్న రిజర్వాయర్లు నిండడంతో ఆ నీరును కుందూ నది లోకి వదిలారు. అయితే దిగువనున్న కుందూ రైతులకు ఏటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఒక్కసారిగా నీరు వదిలారు.దీంతో వ్యవసాయ విద్యుత్ మోటార్లు నీటిలో మునిగిపోయాయి.నది పరివాహక ప్రాంతములో రైతులు సాగు చేసుకున్న వరి పంట వరద నీటిలో మునిగిపోవడంతో రైతులు లబో దిబో మంటున్నారు. నంద్యాల ప్రాంతంనుండి నది పెన్నా నదిలో కలిసే వరకు సుమారు 150 కిలోమీటర్ల మేర నీరు రైతుల పొలాలను ముంచెత్తింది. కోవెలకుంట్ల, బీమునిపాడు, క్రిష్టిపాడు, హరివరం గుళ్ళదుర్తి, మాయలూరు, ఉయ్యాలవాడ, మద్దూరు, రాజోలి వరకు వరద నీరు రైతుల పంట, విద్యుత్ మోటార్లను ముంచెత్తి రైతులను దిక్కుతోచని స్థితికి చేర్చింది. ఎకరాకు 25000 పెట్టుబడి పెట్టాము, గింజకట్టే సమయంలో వరద వచ్చి నీటిపాలు చేసిందని క్రిష్టిపాడు హరివరం రైతులు వాపోయారు.వ్యవసాయ విద్యుత్ మోటార్లు నీటమునగడంతో మోటర్లు తయారు చేయించుకోడానికి మరో 10000 రూపాయలు అవసరం అవుతాయని ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



# తుఫాన్ బాధిత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఆర్థిక సాయం అందించాలి

### కెవిపిఎస్, డివైఎఫ్ఐ డిమాండ్

**బద్వేలు, అక్టోబర్ 30 (నంది పత్రిక):** తుఫాన్ ప్రభావంతో తీవ్రంగా నష్టపోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు పేద కుటుంబాలకు ప్రభుత్వం తక్షణ సహాయం అందించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని కోరారు. ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు మరియు ?5,000 నగదు సాయం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ, కెవిపిఎస్ ఆధ్వర్యంలో బద్వేలు పట్టణంలోని జాంబవంత నగర్, మండ్లెం కాలనీ, రూపాంపేట ప్రాంతాల్లో పర్యటించిన నాయకులు, తుఫాన్ కారణంగా వీధులు, రోడ్లు, డ్రైనేజీలు దెబ్బతిన్నాయని, పేదల ఇళ్లలో నీరు చేరి మిద్దెలు, స్లాబులు కూలిపోయాయని తెలిపారు. వారం రోజులుగా అనేక కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని, చాలామంది పనులు లేక భోజనం కోసం కష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. మండ్లెం కాలనీ నివాసులకు బద్వేల్ ఆర్డీఓ, ఎమ్మార్వో అధికారులు చెరువులో ఉన్నారని పేర్కొంటూ ఇళ్ల ఖాళీ చేయాలని ఇచ్చిన నోటీసులు అన్యాయమని వారు అన్నారు. గత 60 ఏళ్లుగా ఆ ప్రాంతంలో నివసిస్తున్న కుటుంబాలకు రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు, కరెంట్, నీటి బిల్లులు ఉన్నాయని, పెద్దలు ఆక్రమించిన భూములపై బిల్డింగ్లు, రైస్ మిల్లులు నిర్మించిన వారికి చర్యలు లేకపోవడం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. పేదలకు ఇచ్చిన నోటీసులను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ షరీఫ్, కార్యదర్శి ఎస్కే ఆదిల్, ఉపాధ్యక్షులు యువరాజు, సురేష్, సహాయ కార్యదర్శులు సుధాకర్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



# మొంథాతుఫాన్ జిల్లాలోని 20 మండలాలపై ప్రభావం చూపింది

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో అక్టోబర్ 30,నంది పత్రిక.** మొంథా తుఫాన్ కారణంగా పశ్చిమగోదావరి జిల్లా వ్యాప్తంగా జరిగిన ప్రాథమిక నష్టం అంచనాలను, చేపట్టిన ముందస్తు చర్యలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం వివరించారు. తుఫాను కారణంగా జిల్లాలో వివిధ శాఖలకు సంబంధించి పాక్షికంగా జరిగిన నష్టాల వివరాలు ఇలా ... మొంథా తుఫాను జిల్లాలోని 20 మండలాలపై ప్రభావం చూపిందని, దీనిలో 91 గ్రామాలు తుఫాను తాకిడికి గురి అయ్యాయని, 13 గ్రామాలు, 6 పట్టణాలు పెద్ద ఎత్తున నీటి ముంపు గురయ్యాయి అని తెలిపారు. దీని కారణంగా 23,307 మందిపై ప్రభావం పడిందన్నారు. 13,431.83 హెక్టార్లలో వ్యవసాయం, 299.87 హెక్టార్లలో ఉద్యానవన పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. 93 ఇళ్ళు దెబ్బతిన్నాయని, వీటిలో ఒక పక్క హౌస్, 8 కచ్చా హౌస్ లు మొత్తం 9 ఇళ్ళు పూర్తిగా దెబ్బతిన్నాయని, 66 ఇళ్ళు పాక్షికంగా దెబ్బతిన్నాయని, వీటిలో 44 పక్క హౌస్ లు, 52 కచ్చా హౌస్ లు ఉన్నాయన్నారు. ఇవి కాక 18 గుడిసెలు దెబ్బతనడం జరిగిందని, నష్టం అంచనా విలువ సుమారు 40 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. ఒక ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాన్ని వినియోగించడం జరిగిందన్నారు. 91 పునరావాస కేంద్రాలను నిర్వహించి 23,307 మందికి ఆశ్రయం కల్పించడం జరిగిందన్నారు. 15,600 ఆహార పొట్లాలను, 40,500 వాటర్ వాటర్ ప్యాకెట్లను తుఫాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. ఒక బోటు పాక్షికంగా దెబ్బతిన్నదని, రెండు బోట్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, 2 వేల మందికి సంబంధించిన 1,855 ఎకరాల విస్తీర?ం లోని ఆక్వా చెరువులు నీట మునిగినట్లు తెలిపారు. వీటి నష్టం విలువ సుమారు రూ.2,026.50 లక్షలు గా ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా 58 రహదారులు 278 కిలోమీటర్ల మేర ఉపరితలం దెబ్బతిన్నాయని, ఒక ఆర్ అండ్ బి రహదారికి గండి పడిందని, జిల్లా మొత్తం 688 చెట్లు నేలకూలగా, ఆర్ అండ్ బి పరిధిలో 52 చెట్లు నేలకూలినట్లు తెలిపారు. ఆరు రహదారులపై నుండి నీరు పొంగి పొర్లిందని, మూడు రహదారుల్లో ట్రాఫిక్ అంతరాయం కలిగినట్లు తెలిపారు. మొత్తం నష్టం అంచనా విలువ రూ.3,486 లక్షలుగా ఉందన్నారు. గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ కార్యక్రమాలను వివరిస్తూ 22 ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో చెత్త దంపులను తొలగించడం జరిగిందని, ఐదు ప్రాంతాలలో భారీ వర్షాల కారణంగా వరద నీరు పారడం జరిగిందని



తెలిపారు. వైద్యశాఖ ద్వారా 50 వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే విద్యుత్ శాఖ నష్టాలను వివరిస్తూ 33 కెవి ఫీడర్స్ 55, 11 కెవి ఫీడర్స్ 415, 33/11 కె.వి సబ్ స్టేషన్లు 96, 11 కెవి పోల్స్ 143, ఎల్టి పోల్స్ 39, 11 కెవి కండక్టర్స్ 3 కిలోమీటర్స్, డిటిఆర్స్ 3, వీటి నష్టం అంచనా విలువ సుమారు రూ.84.18 లక్షలు గా ఉందని కలెక్టర్ తెలిపారు.

# కోటి సంతకాలతో కూటమి కుట్రలను ఎండగడుదాం మాజీ ఎమ్మెల్యే గంగుల

**శిరివెళ్ల అక్టోబర్ 30:- (నంది పత్రిక)** ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేయాలన్న కూటమి ప్రభుత్వ కుట్రలను ప్రజలకు వివరించి వైఫల్యాలను ఎండగడదామని ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బీజేంద్రరెడ్డి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపుమేరకు శిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని



మాజీ ఎమ్మెల్యే గంగుల బిజెంద్రరెడ్డి నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ కూటమి వైఫల్యాలను వివరించడంలో భాగంగా మహదేవపురం గ్రామంలోని వైసీపీ యువనేత కే రాజేష్ గౌడ్ నివాసంలో మాజీ ఎమ్మెల్యే గంగుల మరియు ప్రముఖ వైసీపీ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తేనెటీ విందును స్వీకరించారు. బీజేంద్రరెడ్డి సందరరేగా మాజీ ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ దివంగత మహానేత వైయస్ఆర్ మరియు జగనన్న పాలనలో ప్రజల సంక్షేమం ప్రజల గడప గడపకు చేరిందన్నారు, కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వం పేదల కలలను దెబ్బతీసే ప్రయత్నం చేస్తోందన్నారు. ప్రజల ఆరోగ్య హక్కును ధనికుల ఆస్తిగా మార్చే కుట్ర జరుగుతోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. చంద్రబాబు పాలనను ప్రజా వ్యతిరేక విధానాలుగా అభివరి?స్తూ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.వైద్యాన్ని పేదల దరిదాపుల నుంచి దూరం చేయాలనే ప్రయత్నానికి ప్రజలే అడ్డుగోడగా నిలవాలన్నారు. జగన్ మోహన్ రెడ్డి సంకల్పించిన ప్రజావైద్య విధానాన్ని కాపాడడం ప్రతి కార్యకర్త బాధ్యత" అని పిలుపునిచ్చారు.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, అవి పేదల ఆరోగ్య భద్రతకు ప్రతీకలుగా నిలుస్తాయని మాజీ ఎమ్మెల్యే గంగుల అన్నారు. ఆ నిర్మాణాలను అడ్డగించే ప్రయత్నం చేస్తే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో కోటి సంతకాల సేకరణను బలోపేతం చేసి, ఆ తర్వాత గవర్నర్‌కు సంతకాల ప్రతులు అందజేసి ప్రజాభిప్రాయాన్ని ప్రతిబింబించాలని సూచించారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఇది ప్రజా ఉద్యమం కావాలన్నారు. పౌరసమాజం, మేధావులు, ప్రజాసంఘాలు అందరూ గమనించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెద్ది రమణయ్య మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పి నరహరి పలువురు వైసిపి ప్రముఖులు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# నవంబర్ 5వ తేదీన ఎక్స్ఛేంజ్ కార్యాలయంలో వాహనాలు వేలం



**ఎమ్మిగనూరు అక్టోబర్29(నంది పత్రిక)** ఎమ్మిగనూరు ప్రొహిబిషన్ %ఙ% ఎక్సైజ్ స్టేషన్ లో వాహనాల వేలం వేస్తున్నట్లు ఎక్స్ఛేంజ్ సిఐ రమేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ఎక్సైజ్ నేరములలో పట్టుబడి సీజ్ చేయబడిన 09 వాహనములు,(06 ద్విచక్ర వాహనాలు,రెండు ఆటోలు,ఒక కారు)05.11.2025 తేదీన బుధవారం రోజు ఉదయం 10.00 గంటలకు,కర్నూలు జిల్లా ప్రొహిబిషన్ %ఙ% ఎక్సైజ్ అధికారి సమక్షంలో, ప్రొహిబిషన్ %ఙ% ఎక్సైజ్ స్టేషన్ ఎమ్మిగనూరు కార్యాలయం ఆవరణంలో బహిరంగ వేలం నిర్వహించబడును.బహిరంగ వేలం లో పాల్గొను ఆసక్తి కల వారు స్టేషన్ కార్యాలయం వద్దకు ముందుగానే వచ్చి సంప్రదించగలరు అని తెలిపారు.

## లైసెన్స్ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదు: ఆర్టీవో




**ఎమ్మిగనూరు అక్టోబర్ 30,(నంది పత్రిక)** ఎమ్మిగనూరు శ్రీ మహాయోగి లక్ష్మమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం కళాశాల అధ్యక్షులు డాక్టర్ కే మెహబూబ్ భాష అధ్యక్షతన రోడ్డు భద్రత మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరైన కళాశాల అధ్యక్షులు మాట్లాడుతూ జీవితం చాలా విలువైనది అని విద్యార్థులకు తెలియజేస్తూ కళాశాలలో పాటించాల్సిన నియమాలను పాటిస్తూ, విద్యార్థులు ప్రయాణించడానికి రెండు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసినట్లు అందులోనే ప్రయాణించవలెనని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డాక్టర్ ఆవేశ్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు వెహికల్ లైసెన్స్ లేకుండా మరియు మరియు హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలను గాని ఇతర వాహనాలను గాని నడపకూడదని,అలా నడిపి ప్రాణాలు పోగొట్టుకొని తల్లిదండ్రులకు శోకమును కల్పించకూడదని,రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ,రోడ్డు భద్రతకు ఉపయోగించే గుర్తులను విద్యార్థులకు చూపిస్తూ అవగాహన కల్పించడం జరిగినది. అలాగే పెద్ద కడుబూరు ఎస్సై శ్రీ పి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలు గురించి, మరియు ఆంటీ ర్యాగింగ్ గురించి అవగాహన కలిగి వాటి బారిన పడకుండా పూర్వం జరిగిన సంఘటనలను గురించి విద్యార్థులకు తెలియజేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో హెడ్ కానిస్టేబుల్ మృతి. అశ్రునయనాలతో అంత్యక్రియలు..

### లక్ష్మీనారాయణ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం - జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి





**రాయచోటి, చీఫ్ బ్యూరో అక్టోబర్ 30నంది పత్రిక:** అన్నమయ్య జిల్లా పోలీసు శాఖలో విషాదం నెలకొంది. రామసముద్రం పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ బత్తల లక్ష్మీనారాయణ (%ఙ%- 2004) (1993 బ్యాచ్) గారు బుధవారం అనారోగ్య కారణాల వల్ల రాయచోటిలోని తన నివాసంలో నిద్రలోనే తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య లక్ష్మీదేవి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ దురద ృష్టకర సంఘటన పట్ల జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రామసముద్రం ఎస్ఐ రమేష్ బాబు, గాలివీడు ఎస్ఐ రామక ృష్ణ, ఆర్ఎస్ఐ మురుగన్ తో పాటు పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది ఆయన స్వగ్రామమైన గాలివీడు మండలం కలిమిరెడ్డిగారిపల్లెలో జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ మ ృతి పట్ల జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. "విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే పోలీసు సిబ్బందిని ఇలా దురద ృష్టకర రీతిలో కోల్పోవడం అత్యంత బాధాకరం. లక్ష్మీనారాయణ కుటుంబానికి అన్నమయ్య పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది," అని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించి, అంత్యక్రియల నిమిత్తం తక్షణ సహాయంగా రూ. 1 లక్ష (లక్ష రూపాయలు) నగదును ఆయన సతీమణి లక్ష్మీదేవికి అందజేశారు. రామసముద్రం ఎస్ఐ రమేష్ బాబు, గాలివీడు ఎస్ఐ రామక ృష్ణ, ఆర్ఎస్ఐ మురుగన్, సహోద్యోగులు, కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతూ ఆయన భౌతికకాయానికి అంతిమ నివాళులు అర్పించారు. ఏఆర్ పోలీసులు అధికారిక లాంఛనాలతో అంజలి ఘటించారు. లక్ష్మీనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో మనశ్శాంతిని, మనోధైర్యాన్ని ప్రసాదించాలని పోలీసు అధికారులు మరియు సిబ్బంది వేడుకున్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయ రహదారి ని పరిశీలించిన చైర్మన్ సుధాకర్ రెడ్డి.



**నందికొట్కూరు అక్టోబర్ 30( నంది పత్రిక)** పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయానికి వెళ్లే రోడ్డు మార్గం ఇటీవల కురిసిన వర్షం కారణంగా బురదమయంగాను , గుంతలూగా ఏర్పడి దెబ్బ తినడంతో అయ్యప్ప స్వామి భక్తుల సూచనల మేరకు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, కమిషనర్ ఎస్ బేబీ బుధవారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ సుధాకర్ రెడ్డి అయ్యప్ప స్వామి భక్తులు ఆలయానికి వెళ్లే రహదారి మరమ్మతుల పనులను , మరియు డ్రైనేజ్ క్లీనింగ్ మరియు తాత్కాలిక సదుపాయాలను, నీటి నిల్వలు లేకుండా చూడాలని కమిషనర్ కు వెంటనే సూచించారు. శాశ్వత పరిష్కారంగా అయ్యప్ప స్వామి దేవాలయ రహదారి పునర్నిర్మాణమునకు కొరకు ప్రతిపాదనను సిద్ధం చేసి త్వరలోనే పనులు ప్రారంభించినట్లు చైర్మన్ వెల్లడించారు. భక్తులకు, అయ్యప్ప మాలధారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దేవాలయ దర్శనానికి వెళ్లేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ మరియు సిబ్బంది అయ్యప్ప మాలదారులు పాల్గొన్నారు.

# మ్యాట్రిమోనియల్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

### కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్.



**కర్నూలు నంది పత్రిక.......** ఇటీవల కాలంలో వివాహ సంబంధిత వెబ్‌సైట్లు, మొబైల్ యాప్స్ మరియు సోషల్ మీడియా వేదికల ద్వారా పెరుగుతున్న మ్యాట్రిమోనియల్ మోసాలు కర్నూలు పోలీసుల దృష్టికి వచ్చాయని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ తెలిపారు. ప్రేమ, పెళ్లి పేరుతో వ్యక్తిగత మరియు ఆర్థిక సమాచారం పొందే నేరగాళ్లు అమాయకుల నమ్మకాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు. **మోసగాళ్ల మోసపూరిత పద్ధతులు:** నకిలీ పేర్లతో, ఆకర్షణీయమైన ఫోటోలతో మ్యాట్రిమోనియల్ ప్రొఫైళ్లు స ృష్టించడం.విదేశాల్లో ఉన్నట్లు చెప్పడం, అత్యవసర పరిస్థితుల్లో డబ్బు అవసరం అని చెప్పడం.పెళ్లికి ముందే భారీ మొత్తంలో డబ్బు డిమాండ్ చేయడం.సంబంధాన్ని నమ్మకంగా తీర్చిదిద్దిన తర్వాత వ్యక్తిగత సమాచారం/ఐడి వివరాలు సేకరించడం.ప్రజలకు జిల్లా ఎస్పీ సూచనలు: వివాహ సంబంధాల విషయంలో పూర్తి అప్రమత్త అవసరం.డబ్బు లేదా వ్యక్తిగత వివరాలు ఇచ్చేముందు ఆ వ్యక్తి విశ్వసనీయతను పూర్తిగా పరిశీలించండి.సంబంధిత వ్యక్తి వివరాలను కుటుంబ సభ్యులతో పంచుకుని చర్చించండి. ఏదైనా అనుమానాస్పద చర్యలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వండి.నకిలీ ప్రొఫైళ్లను చూసినప్పుడు వాటిని మ్యాట్రిమోనియల్ సైట్లకు రిపోర్ట్ చేయండి.ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్: 1930 ఆన్‌లైన్ ఫిర్యాదు కోసం: %ఙ%,ఎఎఎపేఙీఅఎఎ.ఙ్రశీఙ.ఱఅ%సంప్రదించాల్సిన ఆఫీస్: కర్నూలు డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్ .ఈ తరహా మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ విజ్ఞప్తి చేశారు.

# మొక్కజొన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి.

### కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర 2400 రూపాయలు చెల్లించాలి. సిపిఐ ఎమ్. ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు.



**నందికొట్కూరు అక్టోబర్ 30( నంది పత్రిక)** రైతులు పండించిన మొక్కజొన్న పంట కళాలను గురువారం సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ పార్టీ నాయకుల బృందం మిడుతూరు మండలం కేంద్రంలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు రైతులు పండించిన పంట ఆరబోసిన మొక్కజొన్న పంటను పరిశీలించి రైతులు పడుతున్న కష్టాలను పై ఆరా తీశారు. ప్రస్తుతం కురిసిన తుఫాన్ కారణంగా రైతన్న పండించిన మొక్కజొన్న పంట దెబ్బతినిందని , ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి క్వింటం 2400 మద్దతు ధరతో కొనుగోలు చేసే రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రైవేట్ వ్యాపారస్తులు ప్రస్తుత పరిస్థితులను ఆసరాగా చేసుకుని రైతులను మోసం చేస్తూ తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ భయాందోళన గురిచేయడం జరుగుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. తక్కువ ధర చెల్లించి 1500 క్వింటాల్ ధరతో కొనుగోలు చేస్తే రైతుకు ఏ మేరకు ప్రయోజనం కలుగుతుందో తెలుసుకుంటే బాగు చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భయాందోళన గురి చేస్తూ తక్కువ ధర కు కొనుగోలు చేసే దళారు వ్యాపారులపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు తీవ్రంగా నష్టపోయారని, నష్టపరిహారం చెల్లించి రుణమాఫీ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిబరేషన్ పార్టీ మండల కార్యదర్శి మేకల చంద్రశేఖర్, కాటేపోగు సోమన్న, దేవమాను నాగరాజు, నల్ల పోతుల వెంకటస్వామి, రైతులు ఎల్ల నాగన్న, నాగేశ్వర్ రెడ్డి, మౌలాలి, గోకారి తిరుపాలు పాల్గొన్నారు.

# ప్రజా వినతుల పట్ల నిర్లక్ష్యం తగదు -ఎమ్మెల్యే



**పాములపాడు అక్టోబర్ 30 (నంది పత్రిక)-:** వినతుల రూపంలో వచ్చిన ప్రజా సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య అధికారులను ఆదేశించారు గురువారం ఎంపీడీవో సమావేశ భవనంలో ఎంపీపీ సరోజినీ వర్షినియ ఆధ్వర్యంలో మండల సర్వసభ సమావేశం నిర్వహించారుఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై పలు శాఖల పనితీరు ఆయన సమీక్షించారు ముందుగా వైద్యానికి సంబంధించిన పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు అలాగే విద్యకు కూడా అధిక ప్రాధాన్యత కూటమి ప్రభుత్వం ఇస్తుందన్నారు రోడ్లకు సంబంధించి పంచాయతీ రాజ్ ఏ ఈ వివరణ కోరగా ఏ ఈ రాఘవేంద్ర ప్రసాద్ రోడ్ల గురించి వివరించారు గ్రామపంచాయతీ తీర్మానం చేసి పంపించాలని చార్జ సార్లు చెప్పానని అయినా ఎలాంటి ఫలితం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గోకులం షెడ్లు చెరువులు తావుకోవచ్చన్నారు గ్రామాలలో సి సి రోడ్లు సరిగా ఉన్నాయి లేదో చూసుకోవాలన్నారు గ్రామాలలో మౌలిక వసతులు సరిగా లేనట్లయితేవెంటనే తెలియజేయాలన్నారు కో ఆప్టెడ్ మెంబర్ సయ్యద్ ముర్తూ జావలి మాట్లాడుతూ మండల కేంద్రమైన పాములపాడు బస్టాండ్ సెంటర్లో మరుగుదొడ్లు లేక మహిళలు విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దానిని సత్వరమే పరిష్కరించాలన్నారు అలాగే వివిధ గ్రామాలలో పారిశుధ్యం నిర్వహణ చేపట్టాలని వీధిలైట్లు వెలగడం లేదని వాటిని కూడా సరిచేయాలని అక్కడే ఉన్న అధికారులకు తెలియజేశారు అనంతరం వ్యవసాయ శాఖ ఎన్ఆర్ఈజీఎస్ శాఖలపై సమీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్ వివిధ గ్రామాల సర్పంచ్ లు ప్రజా పతినిధులు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు

# వెంటనే స్పందించిన పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్

**పోరుమామిళ్ల, అక్టోబర్ 30 (నంది పత్రిక):** పోరుమామిళ్ల పట్టణంలో 14 వ వార్డులోని కొత్త కుమ్మరి వీధి లో మోటర్ కాలిపోయి వార్డులోని ప్రజలకు నీటిసమస్య ఎక్కువ ఉండడంతో వార్డులోని ప్రజలు మేజర్ పంచాయతీ సర్పంచి యనమల సుధాకర్ ద ృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి కొత్త మోటారు కొత్త పంపు తెప్పించి నీటి సరఫరా పునరుద్ధించాడువార్డులోని ప్రతి కులాయికి నీరు రావడంతోసర్పంచ్ సుధాకర్ పై వార్డులోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలోని ప్రజలు ఏ సమస్యలు ఉన్న తమ ద ృష్టికి తీసుకురావాలని వెంటనే అధికారుల ద ృష్టి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు.



## వ్యవసాయ మార్కెట్ యార్డును సందర్శించిన ఎమ్మెల్యే బీవీ

**ఎమ్మిగనూరు అక్టోబర్30,(నంది పత్రిక)** ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో అగ్ని ప్రమాదానికి గురైన గోనె సంచుల దుకాణాన్ని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సందర్శించారు. వ్యవసాయ మార్కెట్ యర్డ్ చైర్మన్ మల్లయ్య మరియు ఇతర ప్రతినిధులతో కలిసి ఘటనాస్థలిని పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను ఆరా తీశారు.ఈ సందర్భంగా బాధితులను పరామర్శించారు.ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు.



# స్వామియే శరణం అయ్యప్ప ??

శబరిమల - రోజుకు 90 వేల మంది భక్తులకు అనుమతి మండల,మకరవిళక్కు పూజ సమయంలో రోజుకు 90,000 మంది భక్తులను అనుమతించాలని శబరిమల దేవస్వం బోర్డు సమావేశం నిర?యించింది. "నవంబర్ 1 నుండి బుకింగ్‌లు ప్రారంభమవుతాయి. ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా 70,000 మంది మరియు స్పాట్ బుకింగ్ ద్వారా 20,000 మంది దర్శనం కోసం బుక్ చేసుకోవచ్చు"



# దొంగతనం కేసును సవాలుగా తీసుకొని చేదించిన ఎమ్మిగనూరు పోలీసులు

**సుమారు 8 నెలలు కష్టపడి చేదించిన కేసు**

**జాతరలో దొంగలించబడ్డ కారు,నిందితులు మహారాష్ట్ర వాసులు**

**ఉన్నత అధికారుల నుండి అభినందనలు అందుకున్న ఎమ్మిగనూరు పోలీసులు**

ఎమ్మిగనూరు అక్టోబర్ 30,(నంది పత్రిక) 2025 సంవత్సరం జనవరి నెలలో 15వ తేదీన ఎమ్మిగనూరులోనీ శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతరలో ఇన్నోవా క్రిష్టో టివిస్ 09 ఎఫ్ యు 2367 వాహనం దొంగలించబడింది. రియల్ దారుడు ఎం ఆంజనేయులు అదే రోజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ కేసును సవాలుగా తీసుకున్న ఎమ్మిగనూరు టౌన్ సిఐ శ్రీనివాసులు ఎట్టకేలకు కేసును ఈ సందరరేగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిర్యాదుదారుడు ఎం ఆంజనేయులు కుటుంబ సభ్యులతో కార్లో రథోత్సవనీ చూడడానికి ఎమ్మిగనూరు కి వచ్చాడు.ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో కారునుపార్కింగ్ చేసి రథోత్సవాన్ని తిలకించడానికి వెళ్ళాడు అని తెలిపారు.కొంతమంది గుర్తు తెలియని దుండగులు అతని వెంబడించి కారు కీ ని దొంగలించి కారును కూడా దొంగలించి తీసుకువెళ్లారు.ఈ కేసును సవాలుగా తీసుకున్న సీఐ శ్రీనివాసులు సుమారు 8 నెలలు కష్టపడి కేసును చేదించారు.ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ సహకారంతో ఆదేశాలతో డిఎస్పిఎన్ భార్గవి ఆధ్వర్యంలో ఎస్సైలు మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసులు,హెడ్ కానిస్టేబుల్ మద్దిలేటి,క్రైమ్ కానిస్టేబుల్ హుస్సేన్,భాష, రఘునాథ,సుధాకర్,గోపాల్,రవి, ప్రకాష్ రెడ్డి,రంగన్న,హరి, రామాంజనేయులు తో ప్రత్యేక బ ృందాలుగా ఏర్పడి ఎలాంటి ఆధారాలు లేకపోయినా తమ వద్ద ఉన్న ప్రాథమిక సమాచారంతో పట్టణంలో వివిధ కూడలిలో ,షాపుల దగ్గర,రోడ్డుకి ఇరువైపులా కనిపించే సీసీటీవీ కెమెరాలు ను పరీక్షించి, సాంకేతిక పరిజ్ఞానం జోడించుకుని,టవర్ టెంప్లను సమీక్షించి ఇతర రాష్ట్రాలలో ఈ విధమైన కేసుల వివరాలను సేకరించుకొని మహారాష్ట్రకు చెందిన బీరు జిల్లాకు చెందిన ఆరు మంది నిందితులను ఏ 1 విటల్ సాక్రం లస్కేరే,ఎ టు పరశురాం,మోహన్ గౌడ్ అలియాస్ పరశురాం, ఏ 3 భీమ్రావు సహదేవ్ రాజ్ గైద్వ , ఏ 4 మొహన్ సుభాన్ గైడ్,ఏ ఫైవ్ అనిల్ జావిద్ మరియు ఏ సిక్స్ జ్ఞానేశ్వర్ జాదవ్ ల ఆచూకీ కనిపెట్టి వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి దొంగలించబడిన ఇన్నోవా కారును స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. సదరు వాహనం విలువ 16 లక్షల 45 రూపాయలు అయితే ఈ కేసులోని నాలుగవ ముద్దాయి రాజు గైవాడ్ అలియాస్ మోహన్ సుభాన్ గైవాడ్ పరారీలో ఉన్నాడు అతని కోసం వెతుకుతున్నాము అని తెలిపారు.కేసు విచారణ నిమిత్తం మహారాష్ట్రకు వెళ్లిన సమయంలో పోలీసులు ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చిందని అక్కడ వాళ్ళు కు ఉన్నటువంటి బలం వలన మరియు లోకల్ గా వాళ్లకు ఉన్న రాజకీయ బలం వలన వీళ్ళందరూ ఒక గ్యాంగ్ గా ఏర్పడి గ్యాంగ్ ఆపరేషన్లు చేస్తూ ఉండటం వల్ల వీళ్లకు ఎక్కువ కేసులో ఇన్వాల్వ్ అవ్వడం ఏర్పడింది.మన పోలీసులకు అక్కడున్నటువంటి అధికారులు, నాయకుల,సహాయం లభించలేదు అని కేసు విచారణ నిమిత్తం అక్కడికి వెళ్లిన రెండు మూడు సార్లు నిందితులు తమ వాహనాలను అడ్డగించి దాడి చేయడం కూడా ప్రయత్నం చేశారని ఆ సమయంలో కూడా మన పోలీసు వాళ్ళు చాకచక్యంగా వ్యవహరించి వారిని ఎదుర్కొని తప్పించుకోవడమే కాకుండా వారిని తిరిగి అదుపులోకి తీసుకొని నిందితులను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరచడం జరిగిందని తెలిపారు.కేసు నమోదయి సుమారు 8 నెలల సమయం అయినప్పటికీ కూడా పోలీస్ వారు ఎక్కడ రాజీ పడకుండా ఎమ్మిగనూరు నుండి వాహనం వెళ్లిన రూట్ ను కనార్మే చేసుకుని సుమారు 200 నుంచి 300 సీసీ కెమెరాలు తనిఖీ చేసి నిందితులు వెళ్లిన మార్గాన్ని



నిర్ధారించుకొని సాంకేతికంగా సపోర్ట్ తీసుకుని నిందితులు దొంగలించిన వాహనాన్ని వారి స్వస్థలాలకు సుమారు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి చత్రపతి శంభోజీ నగర్ సిటీ దగ్గర గల ఫర్దాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాన్ని దాచిపెట్టడం జరిగిందని తెలిపారు.మన వాళ్లు అక్కడికి వెళ్లి అక్కడ ఉన్నటువంటి క్లిష్ట పరిస్థితులకు ఏమాత్రం భయపడకుండా సమర్థవంతంగా ఎదుర్కొని వాహనాన్ని స్వాధీన పరుచుకుని రావడమైనదని తెలిపారు.

**కేసు విచారణలో నెగ్గ తేలిన విషయాలు** మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన నిందితులు రద్దీగా ఉండే జాతర ప్రదేశాలను సోషల్ మీడియా ద్వారా తెలుసుకుని అక్కడికి చేరుకొని గ్రూపులుగా విడిపోయి బాధితులను అనుసరించి చాకచక్యంగా కార్ కీసు, కార్లను దొంగలించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇలా దొంగలించబడిన వాహనాల ద్వారా ముంబై,గోవా ల నుండి గుట్కా గంజాయి మద్యమం వంటి అక్రమ రవాణాలకు ఉపయోగిస్తారు.ఇలా అక్రమ రవాణా చేస్తున్నప్పుడు పట్టుబడితే వాహనాలను అక్కడే వదిలి పారిపోవడానికి ప్రయత్నిస్తారు అని తెలిపారు. ఈ కేసులో భాగస్వామ్యులైన ఎమ్మిగనూరు టౌన్ సిఐకి,ఎస్ఐకి,పోలీస్ సిబ్బందికి కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ నుంచి అభినందనలు అందాయని తెలిపారు. ఈ కేసు విచారణలో భాగంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అందించిన సహాయ సహకారాలకు ఎమ్మిగనూరు పోలీస్ తరఫునుంచి ప్రత్యేక క ృతజ్ఞతలు అని తెలియజేశారు.

# 31న కృష్ణమ్మ హారతి



శ్రీశైలం అక్టోబర్ 30 (నంది పత్రిక) అక్టోబరు 22 నుంచి నవంబరు 21వతేదీ వరకు కార్తీకమాసోత్సవాలు నిర్వహింపబడనున్నాయి. ఈ సందరరేగా కార్తీక రెండవ శు క్రవారం ( 31.10.2025) రోజు సాయంత్రం పాతాళగంగ వద్ద క ృష?మ్మహారతి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. .ఈ కార్యక్రమములో క ృష?వేణినదీమతల్లికి పూజాదికాలు, సారె సమర్పణ, దశహారతులను నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా కార్యక్రమములో భాగంగా పాతాళగంగ వద్ద నెలకొల్పబడిన క ృష?వేణి నదీమతల్లి విగ్రహానికి పూజాదికాలు జరిపించబడుతాయి. ఈ హారతి కార్యక్రమునకు ముందు లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమము నిర్విఘ్నంగా జరగాలని ముందుగా మహాగణపతిపూజ జరిపించబడుతుంది. తరువాత పాతాళగంగ వద్ద నెలకొల్పబడిన కృష?వేణి నదీమతల్లికి పూజాదికాలు జరిపించబడుతాయి. సంప్రదాయాన్ని అనుసరించి నదీమతల్లికి ఏకహారతి, నేత్రహారతి, బిల్వహారతి, నాగహారతి, పంచహారతి, సద్యోజాతాది పంచహారతులు, కుంభహారతి, నక్షత్రహారతి, రథహారతి, కర్పూరహారతులు ఇవ్వబడుతాయి.

దశహారతులు ఫలితాలు 1. ఏకహారతి : ఈ ఏకహారతిని దర్శించడం వలన భగవదనుగ్రహం లభిస్తుంది. అభీష్టాలు సిద్ధిస్తాయి. 2. నేత్రహారతి : ఈ నేత్రహారతి దర్శనం వలన ఆరోగ్యం చేకూరుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. 3. బిల్వహారతి : ఈ బిల్వహారతి దర్శనం వలన సకల ఐశ్వర్యాలు కలుగుతాయి. 4. నాగహారతి : ఈ నాగహారతి దర్శనం వలన సమస్త సర్పదోషాలు తొలగిపోతాయి. వివాహం, సంతానం కలుగుతాయి. 5. పంచహారతి : ఈ పంచహారతిని దర్శించడం వలన ప్రక ృతి వైపరీత్యాలు నివారించబడుతాయి. సకలశుభాలు కలుగుతాయి. 6. సద్యోజాతాది : పంచహారతులు : ఈ సద్యోజాతాది పంచహారతి దర్శనం వలన శివకటాక్షం సిద్ధిస్తుంది. సకల సంపదలు కలుగుతాయి. 7. కుంభహారతి : ఈ కుంభహారతిని దర్శించడం వలన సకల శుభాలు కలుగుతాయి. సంపదలు కలుగుతాయి. 8. నక్షత్రహారతి : ఈ నక్షత్రహారతిని దర్శించడం వలన జాతకదోషాలన్నీ తొలగిపోతాయి. చేపట్టిన పనులలో విజయం లభిస్తుంది. 9. రథహారతి : ఈ రథహారతిని దర్శించడం వలన పాపాలన్నీ పరిహరింపబడుతాయి. కోరికలన్నీ నెరవేరి సౌభాగ్యం, సౌఖ్యం చేకూరుతాయి. 10. కర్పూరహారతి : ఈ కర్పూరహారతి దర్శనం వలన మనోదోషాలు తొలగిపోతాయి. భగవంతుని కరుణాకటాక్షాలు లభిస్తాయి.

## షేక్ పూల బాషా నజీర్ తల్లి మృతి పట్ల ఇర్ఫాన్ భాష సంతాపం



ప్రొద్దుటూరు అక్టోబర్ 30 నంది పత్రిక ప్రొద్దుటూరు, అక్టోబర్ 30: ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ భాష ప్రొద్దుటూరు కాంగ్రెస్ నాయకులు షేక్ పూల నజీర్ తల్లి షేక్ పూల అభిదాబి (72) మ ృతి పట్ల సంతాపం తెలిపారు. ఆమె కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న నెల్లూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. విషయం తెలుసుకున్న ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ భాష, నజీర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు వారి మ ృతి భర్తీ కానిదని, అయినా ధైర్యంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ప్రాంతీయ నాయకులు, స్థానిక ప్రజలు కూడా కుటుంబానికి తమ సానుభూతిని తెలిపారు.

# మొంథా తుఫాన్ కారణంగా కురిసిన వర్షం వల్ల నెలకొరిగిన పొలాలు.

**నష్టపోయిన రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలి.**

**మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్.**



కేసముద్రం, అక్టోబర్ 30(నంది పత్రిక):మొంథా తుఫాను ప్రభావంతో చేతికందిన పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే అంచనా వేసి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని మానుకోట మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విత్తనాల దగ్గర నుంచి ఎరువుల వరకు అనేక విధాలుగా రైతులు ప్రస్తుత ప్రభుత్వంలో కష్టాలు ఎదుర్కొని, ఆరుగాలం కష్టపడి పండించిన పంట మరికొద్ది రోజుల్లో కోత దశకు వస్తున్న నేపథ్యంలో మొంథా తుపాను కారణంగా నియోజకవర్గంలో అనేకచోట్ల వరిచేను నేలమట్టం కావడం రైతులు, పార్టీ నాయకుల ద్వారా తన ద ృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక మండల నాయకులతో కలిసి కేసముద్రం మండలం ధన్నసరి గ్రామంలో నేలమట్టమైన వరి పంటను పరిశీలించారు. తక్షణమే సంబంధిత అధికారులు నష్టపరిహారాన్ని అంచనా వేసి బాధిత రైతులకు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, బానోతు వెంకన్న నాయక్, బిర్రు వెంకన్న, బానోత్ శ్రీను నాయక్, బండారు గోపి, వంగాల అశోక్, భానోత్ భీమన్న, గణేష్, బాధవత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 8న కల్వలలో జరుగు అమరవీరుల స్థూపం వద్ద జరుగు జెండా ఆవిష్కరణ సభను జయప్రదం చేయండి.

**సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పిలుపు శివారపు శ్రీధర్.**

కేసముద్రం, అక్టోబర్ 30(నంది పత్రిక): నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కేసముద్రం మండల కేంద్రంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం, ఇనుగుర్తి సంయుక్త మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం బొమ్మగాని వెంకన్న అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశానికి జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ హాజరై మాట్లాడుతూ నవంబర్ 8న కల్వల నిర్వహించే కామ్రేడ్ ఏదునూరి వెంకన్న, కుమార్, సుజాత, చిదిరాల రామస్వామిల సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరారు. భూమి కోసం భుక్తి కోసం, దేశ విముక్తి కోసం సాయుధ ప్రతిఘటన పోరాటమే సరైన మార్గమని నమ్మి అమరుడు కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్మించిన గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో భాగస్వాములై ఆదివాసి ఏజెన్సీ గిరిజన ప్రాంతాల్లో సామాన్య పేద మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనేక పోరాటాలను చేసి విప్లవోద్యమంలో అమరులైన వీరులను స్మరిస్తూ నవంబర్ 8న కల్వల గ్రామంలో ఏదునూరి వెంకన్న స్తూపం వద్ద నిర్వహిస్తున్న సభను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. 9వ తేదీన ధన్నసరిలో కామ్రేడ్ బొమ్మనబోయిన అనసూయ, జక్కుల కొమురయ్య, కటకం సత్యనారాయణ, ఉప్పరపల్లిలో ఆవుల మల్లయ్య, అర్పణపల్లిలో ఎలా రామన్న, ఇనుగుర్తిలో వల్లాల వెంకన్న సంస్మరణ సభల వారోత్సవాల సందరరేగా జెండా ఆవిష్కరణలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి కొట్టం అంజయ్య, సబ్ డివిజన్ నాయకులు బట్టు నాగేశ్వరరావు, అన్నారపు హనుమంతు, బొమ్మగాని వెంకన్న, పిన్నోజు చంద్రమౌళి, రామడుగు శ్యామల, మునుగంటి సుధాకర్, జల్లె సైదులు, హమాలి, యూనియన్ నాయకులు ఆంగోత్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.




# సూప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నోటిఫికేషన్ విడుదల**

న్యూఢిల్లీ,అక్టోబర్ 30 సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. నవంబర్ 24వ తేదీన జస్టిస్ సూర్యకాంత్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటి వరకు ఈ పదవిలో ఉన్న బీఆర్ గవాయ్ నవంబర్ 23వ తేదీన రిటైర్ కానున్నారు. అయితే సుప్రీంకోర్టులో జస్టిస్ సూర్యకాంత్ సీనియర్ న్యాయమూర్తిగా ఉన్నారు. ఈ నేపథ్యంలో తదుపరి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్‌ను నియమించాలంటూ కేంద్ర న్యాయశాఖకు జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ సిఫార్సు చేసిన కొన్ని గంటల్లోనే జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి రాష్ట్రపతి ఆమోద ముద్ర వేశారు. ఈ విషయాన్ని కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్‌కు కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రసాదించిన అధికారాలను వినియోగించి.. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను రాష్ట్రపతి నియమించారని తెలిపారు. 2025, నవంబర్ 24వ తేదీన భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపడతారని పేర్కొన్నారు. చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా బాధ్యతలు చేపట్టనున్న ఆయకు హృదయపూర్వక అభినందలు, శుభాకాంక్షలు తెలిపారు.

# విమానంలో గుండెపోటుతో ప్రయాణికుడు మృతి

హైదరాబాద్,అక్టోబర్ 30 :జెడ్డా నుంచి శంషాబాద్ వస్తున్న విమానంలో ప్రయాణికుడికి గుండెపోటు వచ్చింది. జెడ్డా నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వస్తున్న ఇండిగో విమానంలో నగరంలోని అంబర్‌పేటకు చెందిన మహ్మద్ ఖాసీం(79)కు ఊపిరి పీల్చుకోవడంలో ఇబ్బంది పడ్డాడు. మరికొద్ది సేపట్లో విమానం ల్యాండ్ అవుతుందనగా చాతీలో నొప్పి వస్తున్నట్లు ఎయిర్‌లైన్స్ సిబ్బందికి చెప్పారు. వారు అతనికి సీపీఆర్ చేశారు. ఉదయం 9.27 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్టులో విమానం ల్యాండ్ అయిన వెంటనే ఎయిర్‌పోర్టులోని అపోలో ఆస్పత్రికి తరలించారు. ఖాసీంను పరిశీలించిన డాక్టర్లు అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని ప్రైవేటు అంబులెన్స్‌లో అంబర్‌పేటలోని స్వగ్రహానికి తరలించారు.

## టీజీ సెట్ - 2025 దరఖాస్తు గడువును పొడగింపు

హైదరాబాద్,అక్టోబర్ 30:తెలంగాణ రాష్ట్రంలో అసిస్టెంట్ ప్రొఫెసర్, డిగ్రీ లెక్చరర్‌షిప్‌కు అర్హత సాధించేందుకు నిర్వహించే టీజీ సెట్ - 2025 దరఖాస్తు స్వీకరణ గడువును పొడగించినట్లు సెట్ మెంబర్ సెక్రెటరీ ప్రొఫెసర్ బి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా వచ్చే నెల 6వ తేదీలోగా ఫీజు చెల్లించి, దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. రూ.1500 అపరాధ రుసుముతో 14వ తేదీ వరకు, రూ.2000 అపరాధ రుసుముతో 19వ తేదీ వరకు, రూ.3000 అపరాధ రుసుముతో 21వ తేదీ వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. వచ్చే నెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు దరఖాస్తులు ఎడిట్ చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు వివరించారు. డిసెంబర్ 3వ తేదీ నుంచి అభ్యర్థులు తమ హాల్‌టికెట్లను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని సూచించారు. డిసెంబర్ నెల రెండో వారంలో పరీక్షలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇతర వివరాలకు 0040-27097733, 8331040950 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘన

**బగ్రెస్ అభ్యర్థి యాదవ్‌పై ఇసికి ఫిర్యాదు**

హైదరాబాద్,అక్టోబర్ 30 ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి బీఆర్ఎస్ ప్రతినిధి బృందం ఫిర్యాదు చేసింది. వారం రోజుల్లో బీఆర్ఎస్ కేడర్‌ను లేకుండా చేస్తానన్న నవీన్ యాదవ్ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి ఈసీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ప్రధాన అధికారికి ఫిర్యాదు చేసిన వారిలో బీఆర్ఎస్ నేతలు ప్లలె రవికుమార్, కె.కిషోర్ గౌడ్, రామచంద్రు నాయక్, ఉపేంద్ర చారి ఉన్నారు. ఇటీవల బీఆర్ఎస్ క్యాడర్‌ను ఉద్దేశించి 'గల్లీ దాటరు.. ఇంటిని చూడరు' అంటూ బెదిరించిన ఆయన తాజాగా గులాబీ క్యాడర్‌నే లేకుండా చేస్తానని బెదిరించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. తాజాగా ఓ యూట్యూబర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో సదరు యాంకర్ 'బీఆర్ఎస్ క్యాడర్‌ను లేకుండా చేస్తా అంటున్నారు.. నిజంగా లేకుండా చేస్తారా?' అని ప్రశ్నించగా 'ఏసేస్తా'? వారం రోజుల్లో బీఆర్ఎస్ క్యాడర్ లేకుండా చేస్తా' అంటూ మరోసారి ధమ్కీ ఇచ్చారు. దీనిపైనా సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్రస్థాయిలో స్పందించారు. రౌడీబిడ్డకు టికెట్ ఇస్తే ఇలాంటి బెదిరింపులకే పాల్పడతారు, జూబ్లీహిల్స్ ఓటర్లూ బహుపరాక్ అని పలువురు సూచించారు.

## జమ్మికుంటలో ఎన్ హెచ్ ఆర్ సి ముఖ్య నాయకుల సమావేశం

**హాజరైన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య**

**జమ్మికుంట మండల అధ్యక్షులుగా ఆకారం పాపయ్య,**

**ఉపాధ్యక్షులుగా మల్లాడి మల్లారెడ్డి**

**జమ్మికుంట పట్టణ అధ్యక్షులుగా వాసం వెంకటేష్**

**వీణవంక మండల అధ్యక్షులుగా మండల రాజు కుమార్**



జమ్మికుంట న్యూస్ టుడే : అక్టోబర్ 30( నంది పత్రిక) జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి ఇటికాల స్వరూప అధ్యక్షతన జమ్మికుంట పట్టణంలో ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ముఖ్యఅతిథిగా హాజరై పలు సూచనలు అందించారు. సంస్థ విధి విధానాల తెలుపుతూ అవినీతి అక్రమాలకు తావులేని సమాజం కోసం ప్రతి ఒక్కరు క ృషి చేయాలని విద్యావంతులు, మేధావులకు పిలుపునిచ్చారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల రాజేశం, పులి అరవింద్ రెడ్డిలతో కలిసి పలు నియామకాలను అందించారు. జమ్మికుంట మండల అధ్యక్షులుగా ఆకారం పాపయ్య, ఉపాధ్యక్షులుగా మల్లాడి మల్లారెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులుగా వాసం వెంకటేష్, వీణవంక మండల అధ్యక్షులుగా మండల రాజకుమార్ తదితరులకు నియామకాలు అందించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మండల అధ్యక్షురాలు తాళ్లపల్లి దేవేంద్ర, ఉపాధ్యక్షురాలు జంపాల సువర?, పట్టణ అధ్యక్షురాలు మల్లెల సరిత, జమ్మికుంట మండల నాయకులు గూడెపు లలిత, హేమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా కొత్తగా నియమితులైన సభ్యులు మాట్లాడుతూ సంస్థ విధివిధానాలకు అనుగుణంగా నీతి నిజాయితీగా పనిచేస్తామని వారు స్పష్టం చేశారు.

# ప్రయాణీకులకు ఆపన్న హస్తం.





కేసముద్రం, అక్టోబర్ 30(నంది పత్రిక): మొంథా తుఫాన్ వల్ల బుధవారం కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు భారీ జలాశయాలను తలపిస్తూ అలుగు పోస్తున్నాయి. ఈ వరద ఉధ ృతికి రోడ్లపై నుండి రాకపోకలు నిలిచిపోయాయి. అప్పటికే కేసముద్రం(వి) దర్గా దగ్గరి చెరువు వద్ద వస్తున్న వరద తాకిడికి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో వరద తాకిడికి నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులో ఉన్న సుమారు 30 మందికి ఆర్టీసీ బస్సు కండక్టర్ గా పని చేస్తున్న తొనుపునూరి జ్యోతిరాణి తన భర్త తొనుపునూరి జగదీష్ కు సమాచారమివ్వగా, 30 మంది ప్రయాణీకులకు భోజన సదుపాయం కల్పించి స్వయంగా వడ్డించారు. ఆపద సమయంలో ఆపన్న హస్తం అందించిన జగదీష్ దంపతులకు ప్రయాణీకులు క ృతజ్ఞతలు తెలిపారు. అలాగే కేసముద్రం సెకండ్ ఎస్ఐ నరేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com